బూర ఒక స్పష్టముకాని ధ్వనిని ఇచ్చుట

సహోదరుడా డీమస్, నీకు చాలా ధన్యవాదములు. దిగువున ఈ మంచు ప్రదేశములో, ఈ రాత్రి ఇక్కడ ఈ క్రైస్తవ సమావేశంలో ఉండటం ఒక గొప్ప భాగ్యమైయున్నది. మరియు నేను కొద్దిసేపటి క్రితం, ఇంటికి ఫోన్ చేశాను, మరియు దిగువున ఇక్కడ ఉన్నదానికంటే, పైన అక్కడ ఉత్తరాన, దాదాపు ఇరవై డిగ్రీల అధిక ఉష్ణోగ్రత ఉన్నది. నేను దానిని నాతోపాటు తీసుకురావాల్సింది. నేను త్వరగా వెళ్ళి మరియు వెంటనే దానితో తిరిగి వస్తాను. మొక్కలన్నీ గడ్డకట్టిపోతున్నాయి. క్రీఛీ, దాని గురించి నీవు ఏమనుకుంటున్నావు? అది...[ఆ సహోదరుడు "చల్లగా ఉంది" అని చెప్తున్నాడు.—సంపా.] నిశ్చయంగా చల్లగా ఉన్నది.

2 మరియు ఈ రాత్రి, ఈ చక్కని సంఘకాపరిని కలవడానికి, మరియు మిమ్మల్ని చూడటానికి ఎంతగానో ఆనందిస్తున్నాను. నేను లోపలికి వచ్చి, కొన్ని క్షణములే అవుతుంది. నేను టుసాన్ నుండి వచ్చాను, ఈ రోజు నేను అక్కడికి వెళ్ళాల్సివచ్చినది. నిన్న రాత్రి కారులో బయలుదేరి, ఈ ఉదయం సుమారు రెండున్నర గంటలకు, టూసాన్ కి చేరుకున్నాను. ఆ తర్వాత అక్కడ, రోజంతా మేల్కొనే ఉన్నాను. మరియు అక్కడి నుండి బయలుదేరి కొద్దిసేపటి క్రితమే... మరి, నేను ఇక్కడికి వచ్చి, దాదాపు గంట-న్నర అయ్యుంటుందని, అంతే ఎంతో అయ్యుంటుందని, నేను అనుకుంటున్నాను. మరియు కాబట్టి నాకు అంతగా నిద్ర లేదు. అయితే నేను ఇక్కడ నిద్రపోకుండా ఉండటానికి ప్రయత్నిస్తాను. అయినప్పటికీ ఇక్కడ ఉండటానికి మనము—మనము సంతోషిస్తున్నాము.

3 ఈ చిన్న అబ్బాయి, ఈ మైకుల దగ్గర ఆడుతూ ఉన్నాడు. నేను వెనుక అక్కడ, ఆ...ఆ చిన్న పిల్లల సీట్లలో ఒకదానిపై కూర్చున్నాను. ఆ చిన్న అబ్బాయి వచ్చి, నన్ను చాలా వింతగా చూశాడు. నేను, "పిల్లలమైన మనమందరమూ కలిసి కూర్చోవచ్చు, అవును కదా?" అని అన్నాను. ఇప్పుడు, అయితే, ఆ చిన్న పిల్లలంటే నాకు నిజంగా చాలా ఇష్టం.

4 మరియు, ఓ, ఈ రాత్రి ఇక్కడ ఉండటం, అలాగే చుట్టూ నిలబడియున్న ఈ మంచి జనసమూహమును కలిగియుండటం నిజంగా చాలా బాగున్నది. మరియు ఇప్పుడు సహోదరుడు విలియమ్స్, అలాగే ఇక్కడున్న సహోదరుడు రోజ్, రాబోయే సమావేశం గురించి అంతా మీకు చెప్పారని నేను నమ్ముతున్నాను. దాని గురించి మీకు బాగా తెలిసే ఉంటుందని నేను అనుకుంటున్నాను. రమాడా వద్ద, వెంటనే, బిజినెస్‌మెన్ వారి సమావేశం జరుగనైయున్నది. మరియు మేము అక్కడ ఒక గొప్ప సమయమును కలిగియుంటామని ఎదురుచూస్తున్నాము. సహోదరుడు వెల్మర్ గార్డనర్, ఒక అద్భుతమైన, శక్తివంతమైన ప్రసంగీకుడు; మరియు ఇతర సేవకులు, ఓరల్ రాబర్ట్స్ మరియు ఇంకా అనేకులు,

అక్కడ ఉంటారు. మరియు మేము ప్రభువులో ఒక గొప్ప సమయమును కలిగియుంటామని ఆశిస్తున్నాము.

5 ఈ సమయాల్లో ఏదో ఒకసారి, ఆ ప్రాంతములో మనము ఒక స్వస్థతా కూటమును నిర్వహించాలని, నేను ఆశిస్తున్నాను. అహ్-హహ్. నేను సహోదరుడు ఓరల్ ను ఆహ్వానించి, మరియు మేమిద్దరము కలిసి దానిని చేయాలని ఆశపడుతున్నాను. అవును, అయ్యా. అది ఎంతో మంచిగా ఉండదా? అది దానికి ఒక—ఒక నిజమైన ప్రారంభోత్సవముగా ఉంటుంది, అవును కదా? రమాడాలో, ఒక స్వస్థతా కూటము నిర్వహించడం, అది ఎంతో మంచిగా ఉంటుంది. మనం...కాబట్టి మీకు తెలుసా, మనం దానిని చేయవచ్చును. ప్రభువు మన కొరకు దానిని ఏర్పాటుచేయవచ్చును, మనమొక స్వస్థతా కూడికను కలిగియుండవచ్చును. కాబట్టి మేము...ఇప్పుడు ఒక సంఘం నుండి మరొక సంఘానికి వెళ్తూ, సువార్తను వ్యాపింపజేయడానికి, ఒకరితో ఒకరం పరిచయం కలిగియుండడానికి, మరియు వివిధ సంఘాలన్నిటిలో సహవాసం కలిగియుండటానికి ప్రయత్నిస్తున్నాము. దానినే మనము నమ్ముతున్నాము, క్రీస్తులో, మనమందరము ఒక్కటి అని నమ్ముతున్నాము.

6 ఈ మధ్యనే ఒక రోజు నేను ఒక వైద్యునితో మాట్లాడుతున్నాను. నేను విదేశాలకు వెళ్ళడానికి సిద్ధమవుతున్నాను, మరియు దాని కొరకు మనం ఒక ఆరోగ్యపరీక్ష చేపించుకోవాల్సియుంటుంది. కాబట్టి నేను పరీక్ష చేపించుకోడానికి వెళ్ళాను. మరియు అతడు నన్ను ఆ తరంగ సంబంధమైనవాటిలో ఒకదానిపై ఉంచాడు...నేను...అది ఏమిటని నన్ను అడగకండి. మరియు అతడు ఒక విచిత్రమైన విషయాన్ని కనుగొన్నాడు. అతడు తిరిగి వచ్చాడు మరియు అతడు దానిని గ్రహించలేకపోయాడు, అతడు డాక్టర్ల బృందాన్ని పిలిపించి సంప్రదించాడు, మరియు అది అతనికి అస్సలు అర్థం కాలేదు. "నేను ఇటువంటిదానిని ఇంతకముందెన్నడూ చూడలేదు," అని అతడన్నాడు. మరియు కాబట్టి అతడు దాని చిత్రాన్ని నాకు చూపించాడు, సాధారణంగా మీకు చేతన మనస్సు, మరియు అవచేతన మనస్సు ఉంటాయి, మరియు అవి ఒకదానికొకటి చాలా దూరంగా ఉంటాయి. కానీ నా మెదడులో అవి రెండూ సరిగ్గా కలిసి ఉండటాన్ని అతడు గమనించాడు. అప్పుడతడు, "నీవు చాలా వింత వ్యక్తివి" అని అన్నాడు.

అందుకు నేను, "అది నాకు ఎప్పటినుంచో తెలుసు. అందరికీ తెలుసు" అని అన్నాను.

7 "మేము ఇటువంటిదానిని ఇంతకుముందెన్నడూ చూడలేదు," అని అతడన్నాడు. కాబట్టి అతడు నాకు దాని గురించి చెప్పడం మొదలుపెట్టాడు.

8 నేను ఇట్లన్నాను, "సరి," నేను ఇట్లన్నాను, "నీకు తెలుసా, ఆ మంచి ప్రభువు, ఆయన మనల్ని తయారుచేసేటప్పుడు, ఆయన మనల్ని కొంచెం భిన్నంగా తయారుచేస్తాడని నేను అనుకుంటున్నాను. మనం చూడటానికి ఒకరిలా మరొకరం ఉండము, అలాగే కొన్నిసార్లు మనము ఒకరిలా మరొకరము ప్రవర్తించము కూడా. కానీ—కానీ ఆయన దానిని తనకు...తన స్వంత విధానంలో తయారుచేస్తాడు. మనం ఆ పెద్ద మలిచే యంత్రంలోకి వెళ్తాము,

మరియు మనము కేవలం మౌనముగా ఉంటాము, మనం ఎలా ఉండాలని ఆయన కోరుతున్నాడో ఆ విధానంలోకి ఆయన మనల్ని మలచుతాడు."

9 మరియు మీరు ఏమైయున్నారో అలా కాకుండా వేరే ఏ విధంగానైనా ఉండాలని ఎవరూ కోరుకోరని నాకు—నాకు తెలుసు. మనమందరం కోరుకోగలిగే ఒకే ఒక్క విషయమేమిటంటే...మనం రక్షించబడి దేవుని పిల్లలుగా మారిన తర్వాత, మనం కోరుకునే ఒకే ఒక్కటి ఏమిటంటే ప్రతీ రోజు ఆయనకు మరింత దగ్గరగా నడవడమే. దాని కొరకే, ఆ గొప్ప సహవాసము కొరకే మనం పరితపిస్తున్నాము. అది ఎంత అద్భుతంగా ఉంది కదా! అదే గనుక మనకు లేకపోతే మనం అసలు ఏమి చేసేవాళ్ళమో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఏమిటి—ఏమిటి...ఆ గొప్ప నిరీక్షణే గనుక మనలో లేకపోతే, మనం ఏమి చేసేవాళ్ళము?

10 ఒక సంఘములో, నేను ఇలా చెప్తూ ఉన్నాను, మరి నేను...మొదట, ఒక చోట, తర్వాత మరొక చోట, మరియు దేశమంతటా నేను ఒక విషయాన్ని చెప్తాను, కొన్నిసార్లు అదే విషయాన్ని అదే సంఘంలో నేను మళ్ళీ మళ్ళీ చెప్తుండవచ్చని నేను అనుకుంటున్నాను. అయితే నేను దేనినుండైతే బయటకు వస్తున్నానో ఆ భవనములో నేను, ఈ రోజుల్లో ప్రజలు చేస్తున్న ఈ కొత్త నాట్యం గురించి నేను గట్టిగానే మాట్లాడాను, వారు దానిని 'ట్విస్ట్' అంటారు, లేదా మరేదో అంటారు. మరియు "ప్రజలు తమ కాళ్ళను విరగగొట్టుకోగోరుతూ మరియు—మరియు అలా ఎందుకు ప్రవర్తించాలనుకుంటున్నారో, నాకు అస్సలు తెలియదు," అని నేను అన్నాను.

11 కాబట్టి, దాదాపు ఇరవై-ఆరు, ఇరవై-ఏడు సంవత్సరాల వయస్సుగల ఒక వ్యక్తి, ఆ వెనుక నన్ను కలిశాడు, ఇట్లన్నాడు, "మిస్టర్ బ్రెన్హామ్, ఒక్క క్షణం."

నేను, "చెప్పండి, అయ్యా?" అని అన్నాను.

అతడు ఇట్లన్నాడు, "మీకు తెలుసా, మీకు అసలు అర్థం కావడంలేదు."

అందుకు నేను ఇట్లన్నాను, "నాకు ఎప్పటికీ అర్థమవ్వకుండానే ఉండాలని నేను ఆశిస్తున్నాను."

12 కాబట్టి అతడిట్లన్నాడు, "మీరు చూడండి," అతడు ఇట్లన్నాడు, "మీరు చెప్పేది నాకు అర్థమవుతుంది." ఇట్లన్నాడు, "మీరు యాభై సంవత్సరాల వయస్సుగల వ్యక్తియైయున్నారు. కానీ మీరు నా వయస్సులో ఉంటే, పరిస్థితి వేరే విధంగా ఉండేది."

13 నేను ఇట్లన్నాను, "ఒక్క నిమిషం ఆగండి." నేనింకా ఇట్లన్నాను, "మీ కంటే పది సంవత్సరాలు చిన్నవాడిగా ఉన్నప్పుడే నేను సువార్తను ప్రకటిస్తూ ఉన్నాను. నేనింకనూ అదే సువార్తను నమ్ముతున్నాను. అపవాది ఎక్కడైనా తయారుచేయగల సమస్త విషయాలకంటే, ఎక్కువైన ఆనందాన్ని మరియు వాటి స్థానమును తీసుకునే ఒక విషయాన్ని ప్రభువును సేవించడంలో నేను కనుగొన్నాను." అది...అది ఒక సంతృప్తిని ఇస్తుంది.

14 మీకు తెలుసా, దావీదు, ఒకసారి ఇట్లన్నాడు, "దుప్పి నీటివాగుల కొరకు దాహముగొనునట్లు, ఓ దేవా, నీ కొరకు నా ప్రాణము దాహముగొనుచున్నది."

15 మరియు మీరు గనుక ఎప్పుడైనా ఆ చిన్న దుప్పులలో ఒకదానిని చూసి ఉంటే, అది గాయపడినప్పుడు, బహుశా వేటకుక్కలు దానిని పట్టుకుని, దాని ప్రక్క భాగం నుంచి పెద్ద మాంసపు ముక్కను చీల్చివేసి ఉండవచ్చును, లేదా అటువంటిదేదైనా చేసియుండవచ్చును. దాని రక్తం ప్రవిస్తూ ఉంటుంది. మరియు, అది, అనగా ఆ కుక్క దాని జాడను అనుసరిస్తూ వెతుక్కోగలదు. అది ఒక మనిషి లాగ కాదు. మరియు ఆ దుప్పికి రక్తస్రావం అవుతున్నా, కాకపోయినా, అది దానిని వేటాడగలదు. మరియు ఒకేఒక్క మార్గమేమిటంటే...ఆ దుప్పికి రక్తం కారుతుందంటే, ఇక అది బ్రతుకగలిగే ఒకేఒక్క మార్గం ఏమిటంటే నీరు ఉన్న చోటుకు రావడమే. మరియు అది గనుక నీరు ఉన్న చోటుకు ఎన్నడైనా రాగలిగితే, అది ఆ నీటిని త్రాగుతుంది. దానివలన ఆ రక్తస్రావము ఆగిపోతుంది, మరియు——మరియు అది తప్పించుకొని వెళ్ళిపోగలుగుతుంది. అది చాలా తెలివైన జంతువైయున్నది.

16 అయితే ఇప్పుడు, ఆ చిన్నవాటిలో ఒకటి గాయపడి రక్తస్రావం అవుతూ ఉండటాన్ని మీరు ఊహించగలరు, మరియు అసలు అది ఏ విధంగా దాని చిన్న తలను పైకెత్తి, మరియు దాని ముక్కుతో, నీళ్ళు ఎక్కడున్నాయో పసిగట్టడానికి దానికున్న శక్తియంతటినీ అది ఎలా ఉపయోగిస్తుంది కదా. ఒకే ఒక్కటి ఏమిటంటే, అది తప్పక నీటిని కనుగొనాలి, లేదా నశించిపోవాలి. మరియు ఇప్పుడు అది దానికి, జీవ మరణముల మధ్య విషయమైయున్నది. అది, దానికి ఉన్న వాసన పసిగట్టే శక్తిలో ప్రతి——ప్రతి——ప్రతి అణువుతో, ప్రయత్నిస్తూ, పరితపిస్తూ ఉంటుంది. అది తప్పక దానిని కనుగొనాలి.

17 ఇప్పుడు, మనం దేవుని కోసం ఆ విధంగానే దాహముగొనవలసియున్నాము. చూశారా? "దుప్పి నీటివాగుల కొరకు దాహముగొనునట్లు, ఓ దేవా, నా ప్రాణము నీ కొరకు దాహముగొనుచున్నది." ఆయనతో కలిసి ఎక్కడో ఒక చోట దాగి ఉండటమే, నా హృదయ వాంఛయైయున్నది. మరియు ఈ రాత్రి ఇక్కడున్న ప్రతి ఒక్కరి కోరిక కూడా అదేనని నేను నమ్ముతున్నాను.

18 ఇప్పుడు, రాత్రి వెంబడి రాత్రి, మరి నేను దీనిని చూడడానికి ఇష్టపడుతున్నాను. ఒకచోట మీరు చూసే ముఖాలనే, మరొకచోట కూడా చూస్తున్నారు. నేను——నేను దానిని ఇష్టపడుతున్నాను. మీరు మీ సహవాసాన్ని చూపిస్తున్నారు, మరియు మనం దేని కొరకు ఇక్కడున్నామో వ్యక్తపరుస్తున్నారు.

19 మరియు, ఓ, ఫీనిక్సులో ఒక పాత-కాలపు ఉజ్జీవమును చూడటానికి నేను నిశ్చయంగా ఇష్టపడతాను. ఓ, మై! ఫీనిక్స్ అనే ఆ పదము నేను దానిని, దాని గురించి మొదటిసారి చదివినప్పటి నుండి అది నన్ను ఎంతగానో ఉత్సాహపరిచింది: ఫీనిక్స్, ఆరిజోనా. మై, నేను చిన్నవాడిగా ఉన్నప్పుడు, "నేను ఎన్నడైనా ఆ ప్రదేశానికి వెళ్ళగలిగితే చాలు! నేను ఎన్నడైనా అక్కడికి, ఆ ఫీనిక్స్‌కు వెళ్ళగలిగితే చాలు!" అని అనుకున్నాను. మరి ఇప్పుడు దానిని చూస్తున్నాను, మరియు మనం ఇక్కడ ఉండగా మిగతా ప్రదేశములన్నిటి వలెనే, అది కూడా పాపపు లోతులో మునిగిపోయి చీకటిగా అయిపోయియుండటాన్ని మనం కనుగొంటున్నాము, పర్యాటకులు వెల్లువలా వస్తున్నారు; మరియు త్రాగడం, విచ్చలవిడిగా తిరగడం, అనైతికత, అటువంటి సమస్తమూ ఉన్నది.

20 కానీ అయినను, వాటన్నిటి మధ్యన, ఇక్కడున్న ఈ ఎడారి నుండి దేవుడు కుదిపి బయటకు తీసిన కొన్ని నిజమైన రత్నములను మీరు కనుగొంటున్నారు అవి దేవునియొక్క మహిమగల ప్రజలనే ఆ కిరీటంలో ప్రకాశిస్తున్నాయి. మరియు దాని కొరకే, అనగా ఈ గొప్ప గందరగోళములో, ఇతరులు కూడా కనుగొనబడునట్లు, వారికి ప్రభువైన యేసుయొక్క వెలుగును ప్రకాశింపజేయడానికి ప్రయత్నించుటకు సహోదరులైన మీతో మరియు సహోదరీలైన మీతో నన్ను నేను కలుపుకొనుటకే, ఈ రాత్రి నేను ఇక్కడ ఉన్నాను. మరియు ఇంకా వారు చాలామంది బయట అక్కడ ఉన్నారు, అందును బట్టి నాకు సంతృప్తిగా ఉంది, లోపలికి రావలసినవారు ఇంకా అనేకమంది ఉన్నారు, మరియు వారిని అక్కడికి తీసుకురావడానికి మనం చేయగలిగినదంతా మనం చేయవలసియున్నాము, మరియు క్రీస్తును ప్రతిబింబించే జీవితాన్ని జీవించవలసియున్నాము.

21 ఇప్పుడు, మనం కొంచెం లేఖన భాగాన్ని చదవడానికి ముందు---నేను చాలా ఆలస్యంగా వచ్చాను, దాదాపు ఐదు నిమిషాల్లో నేను కొంత నోట్సును రాసుకున్నాను. మరియు ఫెడరల్ ఆదాయపు పన్ను శాఖవారు నాకు కొన్ని ఆదాయపు పన్ను పత్రాలను పంపించారు, నేను వాటిని వెంటనే పూర్తిచేసి పంపాల్సివచ్చింది, మరియు వాటిపై పోస్టాఫీసు తేదీ ముద్ర పడవలసియున్నది, మరి బహుశా అది, ఈ రోజుదే అయ్యుండాలని, నేను అనుకుంటున్నాను. మరియు అందుకే నేను పోస్టాఫీసుకు వెళ్ళాల్సివచ్చింది. మరియు నేను లోపలికి రాగానే, "నీవు త్వరపడటం మంచిది," అని బిల్లీ అన్నాడు. మరియు కాబట్టి ఇక్కడ---

22 నేను ఆ అధికారులతో అటు, ఇటు, వెళ్తూ, వారితో చాలా సేపు వ్యవహరించాల్సి వచ్చింది. మై, ఓ, మై! న్యాయస్థానపు గుమ్మములలో వారు న్యాయం గురించి మాట్లాడుతుంటారు. అది అసలు ఎక్కడుందో అని నేను ఆశ్చర్యపోతున్నాను. అవును. అటువంటిదానిని నేను ఎన్నడూ చూడలేదు. మరియు గత యాభై సంవత్సరాలుగా నాకు ఇవ్వబడిన ప్రతీ చెక్కు పైన నేను ఆదాయపు పన్ను చెల్లించాలని వారు కోరారు, నా సువార్త ప్రచార కూడికలకు సంబంధించిన అప్పులను, వాటిపై ఉన్న బకాయిలతో సహా నేను చెల్లించాలని అన్నారు, చూడండి, మొత్తం మూడు-వందల యాభై-ఐదు వేల డాలర్లు.

23 "నన్ను అసలు తుపాకీతో కాల్చివేయండి," అని నేను చెప్పాను. నేను దానిని అసలు ఎలా చెల్లిస్తాను? నేను ఇట్లన్నాను, "నా దగ్గర యాభై-ఐదు సెంట్ల కంటే కొంచెమైనా ఎక్కువ డబ్బు లేదు." నేను ఇట్లన్నాను, "నేను దానిని అసలు ఎలా చేయగలుగుతాను?" మరియు ఐదు సంవత్సరాలుగా వారు నన్ను తీవ్రంగా ఇబ్బంది పెట్టారు.

24 అయితే, అవి ప్రజలు ఇచ్చేవైయున్నవి. ఎలాగంటే, మేము ఒక సభలను నిర్వహిస్తున్నట్లైతే, మరియు——మరియు ప్రజలు, మరి నా పేరు విలియమ్ బ్రెన్హామ్ అని వారికి తెలుసు, ఆ ఖర్చుల కోసం వారు నా పేరుతో ఒక చెక్కు రాస్తారు. ఆ వ్యవహారాలను సేవకులే చూసుకుంటారు. నా జీవితంలో నేను ఎన్నడూ ఒక కానుకను తీసుకోలేదు. మరియు కాబట్టి వారు---నా సంఘం నుండి నాకు జీతం వస్తుంది, వారానికి వంద డాలర్లు ఇస్తారు.

25 మరియు ఈ కానుక...అయితే ప్రతియొక్కరు, చూడండి, వారు వాటిని ఇస్తారు...మరి మరుసటి ఉదయము, ఆ——ఆ——ఆ——ఆ ఆర్థిక కమిటీకి అధ్యక్షుడుగా ఉన్న వ్యక్తి, అతడు నా దగ్గరకు వచ్చి, "సహోదరుడా బ్రెన్హామ్, మీరు ఈ చెక్కులపై సంతకం చేయాలి" అని చెప్పేవాడు. మరియు, ఇంకేంటి, నేను వాటిపై సంతకం చేసేవాణ్ణి. అతడు వాటిని డబ్బుగా మార్చేవాడు. మరియు పిదప వారు ఆ లావాదేవీలన్నిటినీ పరిశీలించారు, మరి నా కోసం ఒక్క పైసా కూడా ఎన్నడూ ఖర్చు చేయబడలేదు. కానీ నేను ఆ చెక్కుపై సంతకం చేసినప్పుడు, వారు అది నాదే అని అన్నారు. ప్రజలు దానిని నాకు ఇచ్చారు, ఆ తర్వాత నేను దానిని సంఘానికి ఇచ్చాను అని అన్నారు. ఓ, మై!

26 మొదట్లో, నేను చాలా బాధపడ్డాను, ఆ తర్వాత నేను ఇట్లు కనుగొన్నాను, బైబిలులో, దేవుని కొరకు ఆత్మసంబంధమైన పరిచర్యలో పనిచేసిన ప్రతీ వ్యక్తి, ఏదో ఒక విధంగా ప్రభుత్వాలతో ముడిపడి ఉన్నాడని నేను నమ్ముతున్నాను. దానిని పరిశీలించి కనుగొనండి. అది నిజము. మోషే, దానియేలు, బాప్తిస్మమిచ్చు యోహాను. యేసుక్రీస్తు కూడా మరణశిక్ష విధించబడి, ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మరణించాడు. పేతురు, యాకోబు, యోహాను, ప్రకటనకర్తయైన యోహాను, అందరూ, ప్రతి ఒక్కరూ...అందరూ హింసను అనుభవించారు.

27 ఎందుకు? అది సాతానుడి సింహాసనమైయున్నది. మీకు అది తెలుసా? సాతానుడు యేసును ఎత్తైన ప్రదేశానికి తీసుకెళ్ళి, ఒక్క క్షణంలో, ఈ లోకములోని రాజ్యములన్నిటినీ ఆయనకు చూపించాడని, మీకు తెలుసా? మరియు వాడు ఇట్లన్నాడు, "అవి నావే. వాటితో నాకు నచ్చినట్లు నేను చేస్తాను. చూశారా? మరియు నీవు సాష్టాంగపడి నన్ను ఆరాధిస్తే నేను వాటిని నీకు ఇస్తాను." కాబట్టి అవి ఎవరికి చెందినవో మీరు చూస్తున్నారా? మన స్వంతవాటి గురించి అలా ఆలోచించడానికి మనం ఇష్టపడము, కానీ అది వాస్తవము.

28 కాబట్టి ఆయన ఇట్లన్నాడు, "సాతానా, ఇక్కడి నుండి పొమ్ము" అని యేసు అన్నాడు. వెయ్యేండ్ల పాలనలో, ఆయనే వాటికి వారసుడవుతాడని ఆయనకు తెలుసు. అవి ఆయనకు చెందుతాయని ఆయనకు తెలుసు ఎప్పుడైతే...మరి, ఈ దేశాలు దేవునిచేత పరిపాలించబడితే, వెయ్యేండ్లపాలన మొదలవుతుంది. అయితే ఒక సమయము ఉంటుంది.

29 శాంతిని తీసుకురావడానికి ప్రయత్నించుటకు, వారు ఐక్యరాజ్యసమితిని, లీగ్ ఆఫ్ నేషన్స్‌ను, ఇంకా అన్నిటినీ కలిగియున్నారు. కానీ దాని మీద సాతానుడు, మరియు రాజకీయాలు ఉన్నంతకాలం, ఏమి జరగబోతున్నది? ఈ ప్రపంచం ఉన్న విషయం ఎంత వాస్తవమో అంతే ఖచ్చితంగా వారు పోరాడుతూనే ఉంటారు.

30 అయితే ఒక సమయం వస్తుంది అప్పుడు ఆయుధాలన్నీ ప్రక్కన పెట్టబడతాయి. మరియు అంతిమ రాగం మ్రోగుతుంది, ఉదయము నిత్యమైనదిగా, ప్రకాశవంతముగా మరియు నిర్మలముగా ఉదయిస్తుంది. మన రాజు తన సింహాసనాన్ని అధిష్ఠిస్తాడు. ఓ! అప్పుడు పాటలు పాడటం జరుగుతుంది; అప్పుడు జయధ్వనులు చేయడం జరుగుతుంది. మరియు ఒక్క జెండా ఉంటుంది, ఒక ప్రజలు ఉంటారు, ఒక్క దేశము ఉంటుంది, ఒక్క భాషను మాట్లాడుతారు, అది పరలోకపు భాషయైయున్నది. ఆమేన్. నేను ఆ సమయం కోసం పరితపిస్తున్నాను. మరియు ఏదో ఒక రోజు అది ముగిసినప్పుడు, నేను...

ఆయన, "పైకి ఎక్కి రమ్ము," అని నాతో చెప్పడాన్ని నేను వినగలుగుతానని, దేవుని నమ్ముతూ, నేను ఆ గురియొద్దకే పరిగెత్తుతున్నాను.

31 ఈ రాత్రి ప్రభువు నామములో నేను ఇక్కడ ఫీనిక్స్‌లో ఉన్నాను. ఏమి జరిగిందో వివరించడానికి నేను ప్రయత్నించను. టేపులు తీసుకునే మీలో అనేకమంది, *అయ్యా, ఎంత వేళయైనది?* అనే టేపును తప్పకుండా తీసుకోండి. నేను ఇంటినుండి రావడానికిముందు ఈమధ్యే దానిని బోధించాను. ఒక దర్శనం నన్ను ఇక్కడికి పంపించింది; ఏమిటో నాకు తెలియదు...నేను...నేను టేపులు అమ్ముకునేవాణ్ణి కాదు, మరియు నేను ఆ విషయాలను అంతగా నొక్కి చెప్పను. మేము వాటిని చేస్తాము, మరియు ప్రపంచవ్యాప్తంగా మాకు ఒక టేపు పరిచర్య ఉన్నది. అడవులలో మరియు ప్రపంచములోని మారుమూల ప్రాంతాలలో కూడా, వారు చెవుల్లో పెట్టుకునే ఏవో చిన్న పరికరాలను కలిగియున్నారు, మరియు దానిని టేపులో రికార్డు చేసుకోగలరు, మరియు వారు అక్కడ నిలబడి దానిని నేరుగా తమ భాషలోకి అనువదించగలరు. మరియు అది ప్రపంచమంతటకు వెళ్తుంది.

32 మరియు, నేను చెప్పినదైతే, అది *అయ్యా, ఎంత వేళయైనది?* అనేదైయున్నది. లేదా, *అయ్యా, సమయం ఇదేనా?* అనేదైయున్నది. ఏదో...నేను...మూడు వారాల క్రితం, శనివారం రాత్రి, సంఘములో చెప్పాను. నా జీవితమంతా దర్శనాలను చూస్తూ వచ్చినప్పటికీ, నా జీవితంలో ఇంతకుముందెన్నడూ ఇలాంటిదేదీ నేను చూడలేదు. మరియు అది ఏమిటో నాకు తెలియదు. నేను కేవలం ఇక్కడ ఉన్నాను, అయితే ఆయనే నన్ను ఇక్కడికి పంపించాడు. దాని అర్థం ఏమిటో నాకు తెలియదు. నేను...నేను ఇక్కడ ఉన్నానంతే.

33 మరి నేను నిజాయితీగా మరియు యథార్థంగా ఉండవలసియున్నాను, మరియు దేవునితో మనం ఎక్కడికైనా వెళ్ళగలిగే ఏకైక మార్గము అదేయైయున్నది, యథార్థంగా ఉండటం ద్వారానేయైయున్నది. ఎందుకంటే, మనుష్యులకు తెలుస్తుంది. మీరు యథార్థంగా ఉన్నారో లేదో, దేవునికి ఆదిలోనే తెలుసు. మరియు తర్వాత మనుష్యులకు తెలుస్తుంది. ఎందుకంటే, ఒకసారి, ప్రవచించడానికి ప్రయత్నిస్తున్న ఒక మనిషి ఉన్నాడు. మరియు దేవుడు చెప్పాడు...లేదా, నిజమైన ప్రవక్త అతనితో ఇట్లు చెప్పాడు, "మనము గుర్తుంచుకుందాము. మనకంటే ముందు ప్రవక్తలు ఉన్నారు. ఒక ప్రవక్త తన ప్రవచనం నెరవేరినప్పుడు మాత్రమే గుర్తించబడతాడు," అని అన్నాడు. కాబట్టి దాని గురించి మనం ఏదైనా చెప్పడానికి ముందు, ఆ విషయాన్ని దేవుడే చెప్పాడని మనకు తెలుసన్న నిశ్చయతను మనం కలిగియుండటం మంచిది. నిజాయితీగా మరియు యథార్థంగా ఉండండి.

34 ఇప్పుడు మనం ప్రార్థన కొరకు ఒక్క క్షణము మన తలలు వంచుకుందాము. ఇప్పుడు తదుపరి కొన్ని నిమిషాలు, మనము ప్రతీ చింతను ప్రక్కన పెట్టేద్దాం. నేను ఆశ్చర్యపోతున్నాను...ఈ రాత్రి ఇక్కడున్న ఈ ప్రియమైన చిన్న గుంపు ప్రజల మధ్య, కొన్ని రత్నాలు ఇక్కడ కూర్చొని ఉన్నాయని నాకు తెలుసు, వాటిని తీసుకోడానికి ఒక రోజు యేసు వస్తాడు, అవి ధూళిలోనుండి మేల్కొంటాయి.

35 మరియు ఇక్కడున్నవారిలో కొంతమంది తాము అక్కడ ఉంటారో, లేదో అని అంతగా నిశ్చయత లేనివారు ఉండవచ్చును. మీకు ఇతర సంగతులేవైనా

అవసరం ఉండవచ్చును. ఈ రాత్రి మీ జీవితంలో ఏదైనా అవసరం ఉంటే, మీరు మీ చెయ్యిని పైకెత్తి, "దేవా ఇప్పుడు నా భావమేమిటో నీకు తెలుసు. మరియు నన్ను ఆశీర్వదించుము. నేను—నేను అనారోగ్యంతో ఉన్నాను. నాకు స్వస్థత అవసరము. నేను—నేను దారి తప్పిపోయాను. నేను సహవాసములోనికి తిరిగి రావలసిన అవసరమున్నది. నేను—నేను తిరిగి రావాలని కోరుకుంటున్నాను. నేను—నేను తప్పు చేశాను. నేను తిరిగి వస్తున్నాను. తిరిగి వచ్చుటకు, ఈ రాత్రి, నీవు నాకు సహాయం చేయాలని నేను కోరుతున్నాను," అని చెప్పడం ద్వారా దేవునికి దానిని తెలియజేయండి. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించును గాక.

36 పరలోకపు తండ్రీ, ఇప్పుడు మేము రక్త మార్గము ద్వారా, నీ సింహాసనమును సమీపిస్తున్నాము, ఏలయనగా, అహరోను కరుణాపీఠము ఎదుటికి వెళ్ళినప్పుడు, అతడు, మొదట, తన చేతిలో రక్తమును తీసుకొని, ముందుకు వెళ్ళాడు, మరియు మేము, ఈ రాత్రి విశ్వాసము ద్వారా, ప్రభువైన యేసుయొక్క రక్తమును స్వీకరించి, మా స్వనీతిని ఆధారం చేసుకొనక, ఆయన నీతిని బట్టియే మేము రావడానికి హక్కు గలవారమని ఎరిగియుండి, దేవుని సింహాసనము వైపునకు ధైర్యముగా నడుస్తున్నాము. ఆ రక్తము మా శుద్ధీకరణను సూచిస్తున్నది. మరియు పరలోకపు తండ్రీ, నీవు మా విన్నపమును అనుగ్రహిస్తావని, నేను ప్రార్థిస్తున్నాను.

37 మొదటిగా, మేము మా తప్పులను, మరియు మా చిన్న పొరపాట్లను, మరియు మా రహస్య పాపములను, మరియు మా తెలియని పాపములను ఒప్పుకొనుచుండగా, మా మీద కనికరం చూపి, మా అతిక్రమములన్నిటిని బట్టి మమ్మల్ని క్షమించమని మేము నిన్ను వేడుకుంటాము. మరియు మేము సేవకులుగా, యాజకులైయుండగా, ప్రజల పాపములను కూడా మేము ఒప్పుకుంటున్నాము. ప్రభువా, మేమంతా కలిసి, నిలబడుతున్నాము. మేము ప్రజలను ప్రేమిస్తున్నాము. దేవుని కోపము, ప్రజల మీదకు రాకుండా అడ్డుకోడానికి, ఆ ఖాళీలో తననుతాను పడవేసుకున్న మోషేవలెనే మేము కూడా భావిస్తున్నాము. అది, ప్రజలను రక్షించడానికి క్రీస్తు తననుతాను ఆ ఖాళీలో పడవేసుకొనియుండగా, క్రీస్తుయొక్క నీతికి, ఎటువంటి ఒక ప్రదర్శనగా ఉన్నది కదా!

38 మరియు తండ్రీ, మేము ఆయన సేవకులముగా, ఆయనయొక్క ఆత్మను మాలో కలిగియుండగా, మరి ఈ రాత్రి ఇక్కడున్న ప్రతీ క్రైస్తవుడు కూడా, పాపి యెదుట నిలబడి: 'దేవా, వారిపై కనికరము చూపుము" అని అడుగుదురు గాక. అనారోగ్యంతో ఉన్నవారి కొరకు మరియు అవసరాల్లో ఉన్నవారి కొరకు మేము మొరపెడుతున్నాము, ఆ ప్రశస్తమైన చేతుల కొరకు మొరపెడుతున్నాము, వాటిలో కొన్ని వృద్ధులవి, కొన్ని యౌవనస్థులవి, కొన్ని మధ్య-వయస్కులవి, వారు తమ చేతులను పైకెత్తుచున్నారు. ప్రభువా, దాని గురించి నీకు అంతా తెలుసు. మహిమలోని నీ ఐశ్వర్యముల ప్రకారము నీవు సమాధానమిస్తావని మేము ప్రార్థిస్తున్నాము.

39 ప్రభువా, అనారోగ్యముతో లోపలికి వచ్చిన అనేకులు, ఈ రాత్రి బాగుచేయబడి, స్వస్థపరచబడి, ఇక్కడనుండి వెళ్ళుదురు గాక. వారు దానిని వివరించలేకపోయినా, వారు బాగయ్యారని వారు ఎరుగునట్లు, ఏదో ఒక కార్యము జరుగును గాక.

40 ప్రభువా, తప్పిపోయినవారు తిరిగివచ్చి తాము క్రీస్తును ఎక్కడ విడిచిపెట్టారో, అక్కడే వారు ఆయనను తిరిగి తీసుకున్నారని ఎరిగియుండి నీతిమంతులుగా తీర్చబడి వెళ్ళుదురు గాక. వారు వెళ్ళి, తమ తప్పులను సరిదిద్దుకొందురు గాక. ప్రభువా, అసలు రానివారు, స్వేచ్ఛగా ఉండటం, పంజరమునుండి విడిపించబడి, లోకపు సంగతులచేత మరియు ఈ జీవితములోని చింతలచేత ఇక ఎంతమాత్రము బంధించబడకుండా, క్రీస్తులో స్వతంత్రులుగా చేయబడిన స్థితిలో ఉన్నట్టి, ఆ ప్రశస్తమైన స్వేచ్ఛను కనుగొందురు గాక. తండ్రీ, దానిని అనుగ్రహించుము.

41 ఇప్పుడు మాకు అవసరమున్నదానంతటినీ ఆశీర్వదించుము, నీ వాక్యమును మరియు నీ దాసుడిని ఆశీర్వదించును, మరియు మేము నీకు స్తుతులు చెల్లిస్తాము. యేసు నామములో మేము దానిని అడుగుతున్నాము. ఆమేన్.

42 ఇప్పుడు, మనము లేఖనములో ఒక అంశమును చదవాలంటే, లేదా ఒక అంశము కొరకు ఒక లేఖనమును చదవాలనుకుంటే, మొదటి కొరింథీ 14వ అధ్యాయము, 8వ వచనము, ఈ విధంగా ఉంటుంది, మొదటి కొరింథీలో 14:8.

ఏలయనగా బూర స్పష్టముకాని ధ్వని ఇచ్చునప్పుడు, యుద్ధము కొరకు ఎవడు సిద్ధపడును?

43 మనం దానిమీద ఇప్పటినుండి రెండువారాల వరకు ప్రసంగించుకోగలిగేంత విషయం ఈ అంశములో ఉన్నది, మరైనను మనం దాని అంచులను కూడా తాకలేము. ప్రేరేపించబడిన వాక్యము విషయంలో ఏదో ఉంది. మీరు స్థిరముగా ఆ ఒక్క అంశము మీదనే ధ్యానిస్తుంటారు. మీరు దానితో బైబిలు అంతటినీ ముడివేయగలుగుతారు. అది నిజం.

44 ఒక రోజు ఒక సహోదరుడు నన్ను అడిగాడు, ఇట్లన్నాడు, "మీరు అదే పాఠ్యభాగాన్ని మళ్ళీ మళ్ళీ ఎలా తీసుకోగలుగుతారు?"

నేను ఇట్లన్నాను, "ఓ, మై! దానినుండి ఏ విషయానికి సంబంధించిన పాఠ్యసందర్భమునైనా మీరు తీసుకోవచ్చును."

45 నేను నేలమీద పడియున్న ఒక చిన్న మూడు-ఆకుల క్లోవర్ రెమ్మను తీసుకుని, దానిని పట్టుకొనియున్నాను. ఈ రాత్రి ఆ వ్యక్తి ఇక్కడ కూర్చొనియున్నాడు, టుసాన్ నుండి వచ్చాడు. మరి అప్పుడు మేము క్యాలిఫోర్నియాలోని, ప్యాసడీనాలో ఉన్నాము. మరియు నేను ఇట్లన్నాను, "నేను ఈ మూడు-ఆకుల క్లోవర్ రెమ్మను తీసుకుని మరియు దాని మీద ఇరవై-ఐదు సంవత్సరాలు ప్రసంగించగలను: దానిలో ఏ విధంగా, ఒక జీవము ఉంది అనేది; ఆ మూడు ఆకులు, ఏ విధంగా, ఒక్కటిలో ఉన్న త్రిత్వమువలె ఉన్నాయి అనేది చెప్పగలను. మరియు, ఓ, ఓ, మనము దాని గురించి చెప్పగలిగే అనేక సంగతులు ఉన్నాయి."

46 మరి ఒక లేఖనము విషయమేమిటి? అది దేవునియొక్క వాక్యమైయున్నది, అది నిత్యమైనది, అది——అది...దానికి ఎటువంటి అంతము లేదు, అది ఎన్నటెన్నటికి, అలాగే, కొనసాగుతూనే ఉంటుంది, అది మనకు ఒక ఆశ్రయ దుర్గమైయున్నది.

47 మరియు ఇప్పుడు ఈ రాత్రి నేను దీనిపై మాట్లాడగోరుతున్నాను: *బూర ఒక స్పష్టముకాని ధ్వనిని ఇచ్చుట.*

48 కేవలం కొద్ది క్షణాల క్రితం, నేను దాని గురించి ఆలోచిస్తుండగా, నేను ఆ---ఆ ఆదాయపు పన్ను వ్యవహారము గురించి ఆలోచిస్తున్నప్పుడు, "ఈనాడు స్పష్టమైనది ఏదీ లేదు. ప్రతీది ఎంతో అస్పష్టతను కలిగియున్నది," అని నేను అనుకున్నాను. మరియు స్పష్టతలేనిది ఏదైనా గాని దానిని నమ్మలేము. స్పష్టతలేని దేనినైనా గానీ నమ్మలేము. అది స్పష్టమైనది కానట్లైతే మీరు దానికి దూరంగా ఉండండి.

49 మీకు ఒక వ్యాపారం ఉందనుకోండి; మరి, ఇక్కడ వ్యాపారవేత్తలు ఉన్నారు, బహుశా వారు చాలామంది ఉన్నారు. ఖచ్చితత్వము లేని ఒక వ్యాపారమును మీరు నడుపుచున్నట్లైతే, మీరు దానిలో ఎక్కువగా వెచ్చించరు, ఎందుకంటే దానినుండి వచ్చే ఆ—ఆ లాభం కూడా ఖచ్చితత్వము లేనిదిగా ఉంటుంది, మరియు మీరు దానిలో ఎక్కువగా పెట్టుబడి పెట్టరు. లేదా, మీరు గనుక ఒక మంచి, తెలివైన వ్యాపారవేత్తయైతే, మీ దగ్గర పెట్టుబడి పెట్టడానికి కొంత డబ్బు ఉన్నట్లైతే, ఒక ఖచ్చితమైనదానిని, నమ్మదగినదానిని, మీరు ఆధారపడగలిగేదానిని కనుగొనేవరకు, మీరు వేచియుండి పరిశోధిస్తారు. ఎందుకంటే, మీరు దాచుకున్న ఆ కొద్దిపాటి డబ్బును పోగొట్టుకోవాలని మీరు అనుకోరు, ఎందుకంటే మీరు దానితోనే మీ జీవనాన్ని కొనసాగించాలి, ఆ పెట్టుబడి ప్రతిఫలం నుండి వచ్చే లాభంతోనే మీరు జీవనాన్ని కొనసాగించాలి. ఏంటీ, మీరు జీవించడానికి ఏదో ఒకదానిని పొందుకోవలసియున్నది.

50 మరియు మీరు దాచిపెట్టుకున్న ఈ కొంచెం డబ్బును, దానిని మీ జేబులో పెట్టుకొని మరియు అక్కడే వదిలేయకండి, ఎందుకంటే దొంగలు దానిని దొంగిలిస్తారు. చూశారా? అలా చేయకండి, అలా చేయకండి. మీ దగ్గర డబ్బు ఉంటే, దానిని ఏదో ఒక దానిలో పెట్టుబడి పెట్టండి. అయితే మీరు పెట్టుబడి పెడుతున్నది ఖచ్చితమైనదో కాదో మీకు నిశ్చయత ఉండాలి. మీకు నిశ్చయత లేకపోతే, ఇంకేంటీ, అసలు పెట్టుబడి పెట్టకండి.

51 కాబట్టి, ఈ రాత్రి వ్యాపార రంగం ఖచ్చితంగా కుదుపివేయబడుతున్న స్థితిలో ఉన్నది. నిజానికి, ప్రపంచంలో, దాదాపు ఏ వ్యాపారమైనా, కుదుపివేయబడుతున్న స్థితిలోనే ఉన్నది, ఎందుకంటే ప్రపంచమే కుదుపివేయబడుతున్న స్థితిలో ఉన్నది. మిమ్మల్ని మీరు అనుమతించుకోలేరు---

52 "ఇప్పుడు, ఎక్కడో ఒక చోట నా కొరకు ఒక చక్కని, చిన్న ఇల్లును కట్టుకోవడానికి, నేను ఇంత డబ్బును ఆదా చేసుకోబోతున్నాను అంటారు." అది, అది చాలా అస్థిరమైన విషయమే, అది అస్థిరమైందనే నేను మీతో చెప్తాను, ఎందుకంటే ఒక్క రాత్రిలోనే, ప్రభుత్వము దానంతటినీ స్వాధీనం చేసుకోగలదు.

53 ఓ, ఎన్నో విషయాలు మన ప్రజాస్వామ్యాన్ని ఎంతగానో కలుషితం చేశాయి, ఎంతగా అంటే అది ఎంతో అస్థిరంగా మారిపోయినది! ఒకప్పుడు మనం మన ప్రజాస్వామ్యంపై ఎంతో నమ్మకం ఉంచగలిగేవారము. మరియు, అదే, ఉత్తమమైన ప్రభుత్వ విధానమని నేను భావిస్తాను. కానీ, అయినప్పటికీ, మన ప్రజాస్వామ్యము అస్థిరంగా ఉన్నది. ఎందుకంటే, మనము, ఈ దేశము,

మన ప్రజలు, మనము ఒక రాజ్యాంగమును కలిగియున్నాము, మరియు ఈ రాజ్యాంగమే మన——మన అంతిమమైయున్నది. కానీ, అయినను, దానిలో కూడా, మన రాజ్యాంగము అస్థిరమైనదిగా ఉన్నది, ఎందుకంటే అది ఇదివరకే అనేకసార్లు ఉల్లంఘించబడినది. దివంగత మిస్టర్. రూజ్‌వెల్ట్ దానిని సర్వనాశనం చేశాడు. కాబట్టి, చూడండి, అది బ్రద్దలుచేయబడగలదని మీరు చూస్తున్నారు. దానిపై మీరు ఎంతో నమ్మకం పెట్టుకోలేరు.

54 రాజకీయాలు, ఓ, మై, ఎంత అస్థిరముగా ఉన్నాయో! ప్రజలు రాజకీయాల గురించి అదే పనిగా, పదేపదే, వాదించుకుంటూనే ఉంటారు. మరియు దాని గురించి, ఇరుగుపొరుగువారు, మరియు ఒక్కప్పుడు మంచి స్నేహితులుగా ఉన్నవారు సంబంధాలు తెంచేసుకుంటారు. ఎవరో ఒకరు అధ్యక్షుడిగా ఎన్నికవుతారు, లేదా ఎవరో ఒకరు షెరీఫ్ పదవికో, లేదా మరిదేనికో పోటీ చేస్తారు, మరియు మరొక వ్యక్తి రాజకీయపరంగా అవతలి పక్షమున ఉంటాడు, మరియు దాని గురించి, రాజకీయముల గురించి వారు విడిపోయేంతగా ఒకరితో ఒకరు గొడవపడతారు. మరియు నేను...నేను ఎవరి మనోభావాలను గాయపరచనని నేను ఆశపడుతున్నాను, కానీ ఇదంతా పూర్తిగా కుళ్ళిపోయిందని నేను అనుకుంటున్నాను. చూశారా? అవును, అయ్యా. కాబట్టి ఎలాగైనా ఏ ప్రయోజనంలేని ఒక విషయం గురించి మీరెందుకని గొడవపడి విడిపోతారు? అది నిజము. ఇది నిజంగా చాలా దరిద్రముగా ఉన్నది.

55 ఈ మధ్యనే ఒక రోజు ఒకరు నాతో ఇట్లన్నారు, అతడు ఇట్లన్నాడు, "నీవు ఈ ఎన్నికల్లో ఓటు వేయబోతున్నావా?"

నేను ఇట్లు చెప్పాను, "నేను ఎప్పుడో ఓటు వేశేశాను."

అతడు ఇట్లన్నాడు, "ఓ, ఈ ఎన్నికల్లోనే వేశావా?"

56 నేను ఇట్లు చెప్పాను, "నేను యేసుకు ఓటు వేశాను." నేనింకా ఇట్లన్నాను, "నేను నీకు చెప్తున్నాను. నా కోసం ఇద్దరు ఓట్లు వేశారు." నేను ఇట్లన్నాను, "దేవుడు నాకు ఓటు వేశాడు, మరియు సాతానుడు నాకు వ్యతిరేకంగా ఓటు వేశాడు. మరియు నేను దేవునికి ఓటు వేశాను, కాబట్టి నేను నా ఓటును సరిగ్గా వేశాను." చివరికి మీ పరిస్థితి ఏమవుతుంది అనేది, మీరు దేనికి ఓటు వేస్తారు అనేదాని మీద ఆధారపడియుంటుంది.

57 కాబట్టి, గమనించండి, ఈ మధ్యనే ఒకటి జరిగింది, కేవలం మీకు ఒక చిన్న ఉదాహరణను చూపించడానికి చెప్తున్నాను, మరియు పిదప మనం దానిని వదిలేస్తాము. పోయినసారి జరిగిన అధ్యక్షుని ఎన్నికల్లో, ఓటు వేయడానికి వారు అమర్చిన యంత్రాలు, ప్రజాస్వామ్య పార్టీవారిచేత అమర్చబడ్డాయని, మీరు మిస్టర్. నిక్సన్ కి ఓటు వేసిన ప్రతిసారి, అదే సమయములో, మిస్టర్. కెనెడీకి ఓటు పడేలా అమర్చబడ్డాయని, చికాగోలో మరియు ఇతర ప్రాంతాల్లో, అది ఖచ్చితంగా నిరూపించబడినది. కాబట్టి, మీకు ఒక్క అవకాశమైనా లేదు. మరియు దానిని నిరూపించారు!

58 మరియు ఈ మధ్యనే ఒక రాత్రి మానిటర్ అనే రేడియో ప్రసారమును మీరు వినే ఉంటారు, వారు దేశవ్యాప్తంగా, మిసిసిప్పి నుండి, తూర్పు ప్రాంతమంతా ఒక——ఒక సర్వే జరిగించినప్పుడు, ఫోన్-ద్వారా జరిగిన ఈ ఓటింగ్ లో, మిస్టర్.

నిక్సన్ నాలుగు రెట్లు ఎక్కువ ఓటింగుతో ఆధిక్యతలో ఉన్నాడు. అలాంటప్పుడు ప్రతిపక్షమున ఉన్న ఒక వ్యక్తి ఎలా గెలవగలుగుతాడు? ఒకవేళ మిస్టర్. కెనెడీ విషయములో అలా జరిగా సరే, విషయం అదే విధంగా ఉండేది. నేను ఏ పార్టీ పక్షమున లేను.

59 నా పార్టీ పరలోకములో ఉన్నది, మరియు ఈ రాత్రి నేను ఇక్కడ సరిగ్గా వారితోనే ఉన్నాను. మనం మన రాజు గురించి మాట్లాడుకుంటూ, పరలోక స్థలములలో కూర్చొనియున్నాము.

60 అయితే, మీరు గమనించండి, నేను మీకు ఏమి చెప్పడానికి ప్రయత్నిస్తున్నానంటే, ఈ భూసంబంధమైన విషయాలేవీ నిలకడగా లేవు. ఏ...వాటిపై ఎలాంటి నమ్మకమూ పెట్టుకోలేము. అవి ఖచ్చితత్వము లేనివి. మరియు ఖచ్చితత్వము లేని ఏ విషయమైనా ఉందంటే, నేను దానినుండి దూరంగా వెళ్ళిపోడానికే ఇష్టపడతాను. నేను ఆ ప్రతికూలమైన విషయమును ఇష్టపడను. ప్రతికూలమైన వైపులో చిక్కుకుపోవడం నాకు నచ్చదు. నాకు సానుకూలంగా ఉండటం, సానుకూలమైన వైపున ఉండటమే ఇష్టము.

61 ఇప్పుడు, కుటుంబ జీవితము ఖచ్చితత్వము లేనిదిగా మారిపోయింది. మీకు తెలుసా, ఈ మధ్యనే ఒక రోజు, ఏదో చోట ఒక పత్రికలో నేను ఒక విషయాన్ని చూశాను, ప్రపంచంలో వేరే ఏ దేశములో కంటెను అమెరికాలోనే విడాకుల శాతం ఎక్కువగా ఉందని దానిలో వ్రాయబడినది. మరి మనం ఒక మతపరమైన దేశముగా పరిగణించబడుతున్నాము. అవును, అది నిజమే కావచ్చును, మతపరమైనదే కావచ్చును, కానీ అది సరైన రకం కాదు. చూశారా? మతం అనేది కేవలం ఒక ముసుగు మాత్రమే. మనం మన ముసుగును దేనితో తయారు చేసుకుంటున్నామో చెప్పడం కష్టము. ఆదాము దానిని అంజూరపు ఆకులనుండి తయారు చేసుకోడానికి ప్రయత్నించాడు, కానీ అది పనిచేయలేదు. అతడు దేవుడిని కలుసుకోడానికి బయటకు రావాల్సివచ్చినప్పుడు అది చాలా అస్థిరముగా మారినది. కాబట్టి మతము దానికి అస్సలు సరిపోదు. అయితే మన విడాకుల శాతము, మిగతా దేశములన్నిటికంటే, మన దేశపు విడాకుల శాతము ఎక్కువ ఉండటం గురించి మీరు ఆలోచించగలరా? మన కుటుంబాల్లో అనైతికత విస్తరించడాన్ని మనం కనుగొంటున్నాము.

62 ఇది తెలుసుకోవడం నిజంగా ఆశ్చర్యకరంగా ఉంది, అదేమిటంటే, దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో అధిక శాతంమంది, మరియు అది...అది ఓహియోలో నిర్వహించబడిందని నేను అనుకుంటున్నాను, కైస్తవ్యము విషయమై ఒక సర్వే నిర్వహించబడినది, మరియు అసలు సంఘానికి వెళ్ళనివారు ఎంత శాతంమంది ఉన్నారో తెలుసుకోవడం దిగ్భ్రాంతిని కలిగించేటట్లు ఉన్నది. మరియు పిదప, సంఘానికి వెళ్ళేవారిలో దాదాపు ఎనభై శాతంమందికి, తాము ఎందుకు సంఘానికి వెళ్తున్నారో తెలియదు. వారు ఎందుకు వెళ్తున్నారో వారికే తెలియదు. వారు కేవలం సంఘానికి వెళ్తారంతే.

"మీరు ఎందుకు వెళ్తారు?"

63 "మంచిది, మేము చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు మా అమ్మ మమ్మల్ని తీసుకెళ్ళింది, మరియు మేము ఇక వెళ్తూనే ఉన్నాము." మరియు—మరియు

పిదప, ఇప్పుడు, వారిలో ఇంకొద్ది శాతంమంది కేవలం, ఓ, కేవలం తమ పొరుగువారిని కలిసి మరియు కాసేపు మాట్లాడుకోవడానికి వెళ్తున్నారని చెప్పారు. చూశారా?

64 ఏమిటీ, అది ఆందోళనకరముగా ఉన్నది! కుటుంబ జీవితము కనుమరుగైపోవడంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు, చూడండి, స్థిరంగా లేని కుటుంబ జీవితం ఏదైనా అంతే.

65 ఒక పురుషుణ్ణి వివాహము చేసుకోబోతున్న ఏ స్త్రీయైనా, మరి ఆ పురుషుని విషయంలో ఆమెకు ఖచ్చితత్వము లేకపోతే, ఆమె అతణ్ణి వదిలేయడం మంచిది. మరియు ఒక స్త్రీని వివాహము చేసుకోబోతున్న ఏ పురుషుడైనా, మరి ఆమె విషయంలో ఖచ్చితత్వము లేకపోతే, నీవు ఆమెను వదిలేయడం మంచిది. దేవుడు మీకు సమాధానం ఇచ్చేవరకు, దాని విషయమై, మీరు ప్రార్థిస్తూనే ఉండటం మంచిది. మరియు పిదప దేవుడు జతపరచినవారిని ఏ మనుష్యుడును వేరుపరచకూడదు. అయితే మనము——మనము, మొదటిగా, మనము దాని గురించి, ప్రార్థిస్తూనే ఉండాలి. అవును.

66 ఇప్పుడు, మనం విద్యాకార్యక్రమము ద్వారా ప్రపంచాన్ని మార్చడానికి ప్రయత్నించామని మనము కనుగొంటాము, మరియు మనం దానివలన నిజంగా చాలా గందరగోళాన్ని సృష్టించాము, నిశ్చయంగా. మీరు విద్య ద్వారా ప్రపంచాన్ని క్రీస్తు వైపునకు మార్చలేరు. విద్య అతణ్ణి దేవుని దగ్గరకు లాగడం కంటే, అతణ్ణి దేవుని నుండి మరింత దూరంగా లాక్కెళ్తుంది, ఎందుకంటే అతడు తాను ఇతరులకంటే ఎక్కువ తెలివైనవాడని మరియు ఎక్కువ విషయాలను ఎరిగియున్నవాడని అనుకోడానికి ప్రయత్నిస్తాడు. విద్య ఎంతో మంచిదైయున్నప్పటికినీ, క్రీస్తు తన సంఘానికి ప్రపంచానికి విద్యను అందించమని ఎన్నడూ ఆజ్ఞాపించలేదు. ఆయన వారిని విద్యావంతులను చేసి, సెమినరీలను నిర్మించమని ఎన్నడూ చెప్పలేదు. ఆయన వారిని ఎన్నడూ-... ఓ, అవి మంచివే. వెళ్ళి ఆసుపత్రులను నిర్మించమని ఆయన వారికి ఎన్నడూ చెప్పలేదు. అది మంచిదే.

67 కానీ సంఘముయొక్క పని సువార్తను ప్రకటించడమేయైయున్నది. "మీరు సర్వలోకమునకు వెళ్ళి, సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి." చూశారా? అయితే దానికి భిన్నమైనది ఏదైనా, అది అస్థిరమైనదిగా అవుతుంది, ఎందుకంటే అది దేవుని ప్రణాళికకు వెలుపల ఉన్నది.

68 దేశ జీవితము ఖచ్చితత్వము లేనిదిగా ఉన్నది. సరే, ఈ లోకమే ఖచ్చితత్వము లేనిదిగా ఉన్నది. ప్రపంచమంతా ఉద్రిక్తతతో కుప్పకూలిపోతున్న ఒక స్థితిలో మనము జీవిస్తున్నాము, ఆ విధంగా కనిపిస్తున్నది, సమస్తము కుదిపివేయబడుచున్నది. ప్రతి దేశము, ప్రతి మనిషి, ఒకరు మరొకరికి భయపడుతున్నారు. వారు శాంతి గురించి మాట్లాడుతారు.

69 ఒకప్పుడు వారు, "ఓ, మనం మొదటి ప్రపంచ యుద్ధమును ముగించినప్పుడు, మన కుర్రవాళ్ళందరూ అక్కడికి వెళ్ళాలి, దాంతో యుద్ధాలన్నీ ముగిసిపోతాయి," అని అన్నారు. అంతెందుకు, ఆ యుద్ధపు ఆయుధాల పొగ గాలిలోనుండి తొలగిపోకముందే వారు మరొక యుద్ధంలోకి దిగారు.

70 పిదప వారు దేశముల సమాఖ్యను ఏర్పాటుచేశారు, మరియు అది ప్రపంచపు శాంతి భద్రతలను కాపాడుతుందన్నారు, మరి అది విఫలమైపోయింది. ఇప్పుడు వారు ఐక్యరాజ్య సమితిని ఏర్పాటుచేశారు, మరి అది కూడా దానిలాగే ఉన్నది. అది విఫలమైపోయింది. దానివలన ఏ ప్రయోజనము లేదు.

71 ప్రతిదీ అస్థిరముగా ఉన్నది; జాతీయ జీవితము, రాజకీయ జీవితము, ఓటింగ్ యంత్రాలు అన్ని అస్థిరమైపోయినవి. ఓ, మై! అవి కేవలం---ఆ సమస్తము, ప్రతీది కుదిపివేయబడినది.

72 ఇప్పుడు నేను ఈ విషయాన్ని మనకు మరింత దగ్గరగా తీసుకురావాలనుకుంటున్నాను. చూశారా? సంఘ జీవితం కుదిపివేయబడి ఖచ్చితత్వము లేనిదిగా మారినది. ఇప్పుడు, పౌలు మాట్లాడుతున్నది దాని గురించేయైయున్నది. చూశారా? "బూర స్పష్టముకాని ధ్వనిని ఇచ్చినట్లైతే" అన్నప్పుడు అతని ఉద్దేశం అదేయైయున్నది. సంఘ జీవితం కుదిపివేయబడినది. ప్రజలకు దాదాపు అసలు ఏమి చేయాలో తెలియడంలేదు. ఏది సరైనదానిని కలిగియున్నదో కనుగొనడానికి ప్రయత్నిస్తూ, వారు ఒక సంఘం నుండి మరొక సంఘానికి తిరుగుతూ ఉంటారు; ఏది సరైనదో కనుగొనడానికి ప్రయత్నిస్తూ, సరియైన సిద్ధాంతము ఎక్కడున్నదో కనుగొనడానికి ప్రయత్నిస్తూ, వారు ఒకదగ్గర నుండి మరొక దగ్గరకు వెళ్తుంటారు. మరియు ఒకరు వస్తారు, మరియు వారు దానిని, దాదాపు తమ మతసిద్ధాంతమే సరియైనదన్నంతగా, వివరించగలుగుతారు. మరియు పిదప, మొదటి విషయమేమిటో మీకు తెలుసా, దానిలో వారు ఎంతో అవినీతిని కనుగొంటారు, ఎంతగా అంటే వారు మరొక సంఘానికి వెళ్ళి, వారి మతాచారమేమిటో, వారి సిద్ధాంతమేమిటో కనుగొనడానికి ప్రయత్నిస్తారు. ఓ, ఇవన్నీ ఉన్నాయి, అలాగైతే వీటన్నిటి ద్వారా, మనల్ని మనము వందల కొలది భిన్నమైన సంఘవ్యవస్థలుగా విచ్ఛినం చేసుకున్నామని, మనము కనుగొంటాము. ఇప్పుడు, దానికి వ్యతిరేకంగా ఏమీ లేదు. వాటి ద్వారా కేవలం, వారు చేసే ఇతర కార్యాలను, వారు చేయగలుగుతారు, మరియు దానినుండి, ఎక్కడో ఒకచోట ఎంతోకొంత మంచి జరుగవలసియున్నది.

73 అయితే, మీరు చూడండి, "నేను మెథడిస్టు సంఘాల సమాఖ్యకు చెందినవాణ్ణి, మరియు నేను దానికి చెందియున్నాను కాబట్టి నేను—నేను సరైన స్థితిలో ఉన్నాను," అని చెప్పే విషయంలో మీరు మీ నమ్మకాన్ని ఉంచలేరు. "నేను—నేను—నేను బాప్టిస్టు సంఘాల సమాఖ్యకు చెందియున్నాను, మరియు నేను బాగానే ఉన్నాను." మీరు దానిని చేయలేరు.

74 మీరు "పెంతెకొస్తు సంఘాల సమాఖ్యకు చెందినవారు" అని చెప్పినప్పుడు కూడా మీరు అలా చేయలేరు. మీరు నమ్మకముంచలేరు. అది ఆ విధంగా కాదు గనుక, మీరు నమ్మకముంచకూడదు. మన మొదటి పెంతెకొస్తు సంఘాల సమాఖ్య, ఆ జనరల్ కౌన్సిల్, ఏర్పాటైనప్పుడు, కొద్దికాలానికే వారు అక్కడ నుండి విడిపోయారని, మరియు ఇక్కడ నుండి విడిపోయారని, మరియు వివాదాలు, మరియు సిద్ధాంతములు కలిగాయని మనము కనుగొంటాము. మరియు ఇప్పుడు దానిని చూడండి, అంతటా అలాగే ఉన్నది. చూశారా? అది స్పష్టతను కలిగిలేదని అది చూపిస్తుంది. కేవలం ఒక సంఘసంస్థలో మాత్రమే నమ్మకం ఉంచేవారికి చెప్తున్నాను, అది—అది స్పష్టమైనది కాదు.

75 ఇప్పుడు, మీరు, "సహోదరుడా బ్రెన్హామ్, ఇక్కడ మీరు మమ్మల్ని ఇరుకున పెడుతున్నారు. మీరు చాలా భయంకరమైన చిత్రాన్ని వెల్లడిచేస్తున్నారు" అని అంటారు. మరి నేను దానిని కావాలనే చేశాను. నేను దానిని చేయాలని కోరాను.

76 నేను దీనిని చెప్పగలగాలనే ఒక ఉద్దేశము కొరకే, నేను దానిని చేశాను. స్పష్టమైనది ఏదైనా ఉన్నదా? ఉంది. స్పష్టమైనది ఒక్కటి ఉన్నది. ఓ, మీరు మీ నమ్మకాన్ని దానిలో ఉంచి, మరియు అది సరియైనదే అన్న నిశ్చయతను కలిగియుండగలిగేలా ఒక్క విషయం ఉన్నందుకు నేను ఎంతగానో సంతోషిస్తున్నాను. ఓ, మిగతావన్నీ కనుమరుగైపోయినప్పుడు కూడా, ఇది నిలబడుతుంది. మీరు పరిశుద్ధ మత్తయి 24:35 ను చదివితే, "ఆకాశమును భూమియు గతించును, కానీ నా మాటలు ఎంతమాత్రమును విఫలమవ్వవు," అని ఆయన చెప్పాడు. దేవుడు ఒక స్పష్టమైన పునాదిని కలిగియున్నాడు.

77 ఒకసారి దిగువున దక్షిణ ప్రాంతంలో, ఒక నల్లజాతి వృద్ధుడు ఇట్లన్నాడు. అతడు బైబిలును తన వెంట తీసుకెళ్ళేవాడు, కానీ అతనికి చదవడం వచ్చేది కాదు. మరియు వారు, "శ్యామ్, నీవు దేని కొరకు దానిని తీసుకెళ్తున్నావు?" అని అడిగారు.

78 అందుకతడు, "అది——అది పవిత్ర బైబిలు గ్రంథమైయున్నది" అని చెప్పాడు. "దాని మీద అది వ్రాయబడియున్నది," అని అన్నాడు. మరియు ఇట్లన్నాడు, "నేను దానిని, అట్టనుండి అట్టవరకు నమ్ముతాను, మరియు ఆ అట్టను కూడా నమ్ముతాను," ఇంకా అతడు ఇట్లన్నాడు, "ఎందుకంటే దాని మీద 'పరిశుద్ధ బైబిలు గ్రంథము' అని వ్రాయబడియున్నది."

79 మరియు అతనితో మాట్లాడుతున్న ఆ వ్యక్తి, "నీవు దానిలో ఉన్నదానంతటినీ నమ్మవు కదా?" అని అడిగాడు.

అందుకతడు, "అవును, అయ్యా. నేను నిశ్చయంగా నమ్ముతాను" అని చెప్పాడు.

80 అతడు ఇట్లన్నాడు, "ఇప్పుడు, మంచిది, బైబిలు చేయమని చెప్పిన దేనినైనా నీవు చేస్తావని నీ భావమా?"

అతడు ఇట్లన్నాడు, "అవును, అయ్యా."

81 ఇట్లన్నాడు, "అక్కడున్న ఆ రాతి గోడ గుండా దూకమని బైబిలు శ్యామ్ కి చెప్పినట్లైతే ఏంటి? నీవు ఏమి చేస్తావు?"

అతడు ఇట్లన్నాడు, "నేను దూకుతాను."

82 అందుకితడు ఇట్లన్నాడు, "మంచిది, ఇప్పుడు, అక్కడ అసలు ఒక రంధ్రమే లేనప్పుడు నీవు ఆ రాతి గోడ గుండా ఎలా దూకబోతున్నావు?"

83 అతడు ఇట్లన్నాడు, "శ్యామ్ ని దూకమని బైబిలు చెప్పినట్లైతే, శ్యామ్ అక్కడికి చేరుకునేసరికి అక్కడ ఒక రంధ్రము ఉంటుంది." కావున, అది, అది సరియైయున్నది. అక్కడ ఒక రంధ్రము ఉంటుంది.

84 మీరు చేయవలసిన ఒకే ఒక్క కార్యము ఏమిటంటే దేవుని వాక్యము మీద నిలబడటమే, మరియు మిగతాదాని కోసం దేవుడే మార్గమును కలుగజేస్తాడు. ఓ, ఆ గొప్ప పునాది!

85 ఆయన లూకా సువార్తలో, చెప్పాడని నేను నమ్ముతున్నాను, అది ఆయన పర్వతము మీద నుండి దిగివస్తున్నపుడని, నేను నమ్ముతున్నాను, ఆయన శిష్యులతో ఇట్లన్నాడు, "మనుష్యకుమారుడనైన నేను ఎవరినని జనులు చెప్పుకొనుచున్నారు?"

మరియు ఒకరు, "'యిర్మియావని,' మరియు 'ప్రవక్తలలో ఒకడు అని,' మరియు అటువంటి ఎవరో ఒకరివని చెప్పుకొనుచున్నారు" అని అన్నారు.

మరియు ఆయన ఇట్లన్నాడు, "కానీ నేను ఎవరినని మీరు చెప్తున్నారు?"

86 మరి అప్పుడే పేతురు ఆ గుర్తింపదగిన ప్రకటన చేశాడు, "నీవు సజీవుడగు, దేవుని కుమారుడవైన క్రీస్తువు."

87 అందుకాయన ఇట్లన్నాడు, "సీమోను, బర్ యోనా, నీవు ధన్యుడవు, ఏలయనగా రక్తమాంసములు దీనిని నీకు బయలుపరచలేదు. కానీ పరలోకమందున్న నా తండ్రియే దీనిని నీకు బయలుపరిచాడు. మరియు ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు."

88 అలాగైతే అది ఏమిటి? అది దేవుని వాక్యముయొక్క బయలుపరచబడిన సత్యము మీదనైయున్నది. ఏలయనగా, "ఆదియందు వాక్యముండెను, మరియు వాక్యము దేవునియొద్ద ఉండెను, మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను." మరి అది దేవునియొక్క నిర్ధారించబడిన వాక్యమని పేతురుకు బయలుపరచబడినది. ఆమేన్.

89 ఆ కారణముచేతనే ఆయన ఇట్లు చెప్పగలిగాడు, "నాలో పాపమున్నదని ఎవడు నేరస్థాపన చేయగలడు? నన్ను ఎవడు నిందించగలడు? నా గురించి వ్రాయబడిన ప్రతీ వాక్యమును, మరి నేను దానిని నెరవేర్చాను." ఆయనే ఆ వాక్యమైయున్నాడని, దేవుడు నిర్ధారించాడు. ఓ, అది అంతే. దేవుడే ప్రత్యక్షపరిచాడు, వాక్యము ఆలాగు చెప్తుంది, మరియు పిదప దేవుడు దానిని వాస్తవం చేసి, దానిని నెరవేర్చి, దానిని ప్రదర్శిస్తాడు.

90 చాలా సంవత్సరాల క్రితం, వారు సంఘముతో ఇట్లన్నారు, "పరిశుద్ధాత్మ బాప్తిస్మము అంటూ ఏదీ లేదు, అది కేవలం ప్రజలు తమనుతాము ఉద్రేకపరచుకుని కలిగించుకున్న ఒక భావోద్వేగం మాత్రమే," అయితే దానిని పొందుకున్నవారికి మాత్రం, అది సత్యమని తెలుసు. దేవుడు వాస్తవమని వారికి తెలుసు. మరియు నేటివరకు, దేశదేశాలలో కొనసాగుతున్న దేవునియొక్క పెంతెకొస్తు ఉద్యమం, ఆ మిగతావారందరూ తెచ్చినదానికంటే ఎక్కువమందిని క్రీస్తులోనికి తీసుకువచ్చిందని, ఋజువు చేయబడినది.

91 ఈమధ్యనే, మన *సండే విజిటర్*, అనే క్యాథలిక్ పత్రికలో, ఇట్లు చెప్పబడినది, అది పోయిన సంవత్సరమో, లేదా అటుపోయిన సంవత్సరమో అని నేను అనుకుంటున్నాను, ఏదో ఒకటి అయ్యున్నది, అదేమిటంటే, "క్యాథలిక్ సంఘము కేవలం ఐదు లక్షల మందిని మాత్రమే నమోదు చేసింది. మరి, పెంతెకొస్తువారేమో పదిహేను లక్షల మందిని నమోదు చేశారు." ఆమేన్.

92 అదేమిటి? అది ఒక ఎదుగుతున్న విషయమైయున్నది, దేవుని వాక్యము, దూరప్రాంతాలకు వ్యాపించడమైయున్నది. మనమెంత కృతజ్ఞులమై

ఉండవలసియున్నాము కదా! అది ఎంతగానో విస్తరించింది, ఎంతగా అంటే, ఇప్పటికే ఎపిస్కోపెలియన్లు, ప్రెస్బిటేరియన్లు, లూథరన్లు, మరియు అందరూ, దానిలో కొంత పొందుకోడానికి వస్తున్నారు. మీరు బిజినెస్‌మెన్‌వారి కూటములలో గమనించండి, వారు భిన్నమైనవాటి గురించి మాట్లాడటాన్ని మీరు వింటారు: ఎపిస్కోపెలియన్లు, లూథరన్లు, ప్రెస్బిటేరియన్లు. ఏమిటి, ఇకమీదట ఒక పెంతెకొస్తు వ్యక్తి ఏదైనా చేయడం గురించి మీరు చాలా అరుదుగా వింటారు. అది నిజము. మిగతా అందరి గురించే వినబడుతుంది. కారణం ఏమిటి? వారు తమ మతాచారములయొక్క బలహీనతలను చూశారు, మరియు వారు వాక్యము నొద్దకు తిరిగివచ్చారు. మరక్కడే అస్సలు కదల్చబడనటువంటి, ఒక పునాదిని మీరు కనుగొంటారు.

93 అక్కడ, పరిశుద్ధాత్మ మానవులలో తన జీవమును జీవిస్తూ, లోకమునకు తననుతాను ప్రత్యక్షపరచుకోడాన్ని మీరు కనుగొంటారు. మరది మనుష్యులను ఆయన కొరకు దప్పిగొనేలా చేస్తుంది: కదల్చబడనిదై, వివాదములేనిదై, దేవుని వాక్యము ప్రత్యక్షపరచబడి మరియు తననుతాను చూపించుకుంటుంది, వాక్యము దానికదే మానవ జీవితము గుండా జీవించబడుతుంది. ఎటువంటి ఒక అద్భుతమైన విషయము! దాని విషయంలో ఎలాంటి అస్పష్టత లేదు. దేవుడు ఒక వాగ్దానమును ఎక్కడ చేసాడన్నది మీరు చూడగలరు, మరియు ఇదిగో అది ఇక్కడ ప్రత్యక్షపరచబడినది. కొన్ని వందల సంవత్సరాల క్రితం దాని గురించి ప్రవక్తలు పలికారు, మరియు అది నెరవేరడాన్ని మనం ఇక్కడ చూస్తున్నాము.

94 విమర్శలన్నిటిగుండా, విభేదాలన్నిటిగుండా, మతాచారములన్నిటిగుండా, వారు దేవునియొక్క వాక్యమును అణచివేయడానికి ఎంతగా ప్రయత్నించారో! వారు విద్యను ప్రత్యామ్నయముగా పెట్టడానికి ఎంతగా ప్రయత్నించారో. వారు ఒక సంఘశాఖను ప్రత్యామ్నయముగా పెట్టడానికి ప్రయత్నించారు. వారు తమనుతాము గందరగోళపరచుకున్నారు. మరియు దానంతటిగుండా, అది ఎప్పుడూ ఉన్నంత ప్రకాశవంతముగానే దేవునియొక్క వాక్యము అంతే ప్రకాశవంతముగా నిలబడుతున్నది. అది ఏమిటి? అది స్పష్టమైనదైయున్నది. దేవుడు ఇట్లన్నాడు, "భూమ్యాకాశములు గతించును గాని, నా మాటలు ఎంతమాత్రము విఫలమవ్వవు." అటువంటప్పుడు, అది ఒక స్పష్టమైనదైయున్నది. మీరు లంగరు వేసుకోవాలనుకుంటే, ఆ వాక్యమును మీ హృదయములో లంగరు వేసుకోండి.

95 తాను పాపము చేయకుండునట్లు, దానిని తన హృదయములో దాచుకున్నాడని దావీదు చెప్పాడు. ఆయనయొక్క నియమాలను అతడు మంచపు కమ్మీల మీద వ్రాసుకున్నాడు, మరియు వాటిని అతని చేతులకు మరియు అంతటను కట్టుకున్నాడు, ఆయనయొక్క వాక్యమును ఎల్లప్పుడూ తన ఎదుట పెట్టుకున్నాడు. అదియే విధానమైయున్నది. మీ మనస్సును స్థిరముగా---

96 దేవుడు యెహోషువాతో ఇట్లు చెప్పాడు, "దానినుండి, కుడికైనను యెడమకైనను తొలగకుము. అప్పుడు నీవు నీ మార్గములను వర్ధిల్లజేసుకొందువు. అప్పుడు నీవు చక్కగా సఫలుడవు అవుతావు."

97 మరియు సంఘమంతా దాని మతాచారముల నుండి వేరై, మరియు దేవునియొక్క వాక్యముపై కలిసికట్టుగా ఐక్యమైనట్లైతే, అప్పుడు సంఘము చక్కగా

సఫలమౌతుంది. కమ్యూనిజమును అణిచివేసేది అదే అవుతుంది.

98 కమ్యూనిజమును తయారుచేసినది ఏమిటి...? "కమ్యూనిజము," అని మీరు అనుకుంటున్న, అదే విషయం, మరి వారు తమ ప్రచారాన్ని వ్యాప్తి చేస్తూ, లక్షల సంఖ్యల్లో, శరవేగంగా పెరుగుతున్నప్పుడు, మరి ప్రజలు దాని విషయమై భయపడుతున్నారు: ఆ కమ్యూనిజము అంతరిచిపోతుంది మరియు నశించిపోతుంది. అది ఆ విధంగా అవ్వవలసియున్నది. కమ్యూనిజము, వారు దీనిని చేయవచ్చును. వారు దానిని చేయవచ్చును. దేవుడు దానిని ఉపయోగించుకోబోతున్నాడని నేను నమ్ముతున్నాను, అయితే, అది నిజము, ఆయన నెబుకద్నెజరును ఉపయోగించుకున్నట్లే ఉపయోగించుకుంటాడు. ఆయన కమ్యూనినిజం ద్వారా, ఆ——ఆ——ఆ...గురుగులన్నిటినీ, తుఫానువలె పెరికివేస్తాడు. అయితే, అది...లేదు, ఇక దాని గురించి చాలు. అయితే, చూడండి. అయితే కమ్యూనిజం అనేదానికి, ఒక అంతము ఉంటుంది. కమ్యూనిజం దాని అంతమునకు వస్తుంది.

99 కానీ దేవునియొక్క వాక్యమునకు ఏ అంతము లేదు, ఎందుకంటే దానికి ఎటువంటి ఆరంభము లేదు. ఆమేన్. అది దేవునితో నిత్యమైనదైయున్నది. మరియు మీరు లంగరు వేయబడినట్లైతే, మరియు వాక్యము మీలో లంగరు వేయబడియుంటే, అప్పుడు వాక్యముతోపాటు మీరు కూడా నిత్యులైయున్నారు. ఆమేన్.

100 అది దాని అంతమునకు రావలసియున్నది. ఆ సంగతులన్నియు కుదిపివేయబడుతున్నవి. వారు ఒక స్తంభమును ఎంత పెద్దగా కడుతున్నప్పటికీ, అది క్రిందకు పడిపోవలసియున్నది. వాక్యమునకు చెందనివన్నీ, వాక్యమునకు వ్యతిరేకమైనవన్నీ, లేదా దానికి విరుద్ధమైనవన్నీ, తొలగిపోవలసిందే. అవి స్థలమును ఇవ్వాల్సిందే, ఎందుకంటే వాక్యము విజయోత్సవముతో ముందుకు వస్తుంది. దానిని ఆపగలిగేది ఏదియు లేదు. దేవుడు దానిని పలికేశాడంతే.

101 ఆయన దానిని పలికినప్పుడు, భూమ్యాకాశములు గతించిపోతాయి గానీ, అది ఎన్నడూ విఫలమవ్వదు. ఆ వాక్యమును మీ హృదయంలో దాచుకోండి, ఆ వాక్యమును తీసుకొని మరియు ఎంతగా దానిని ఎదగనివ్వవలసియున్నాము కదా. దానిని ఎల్లప్పుడూ, మీ మనస్సులో ఉంచుకోండి, ఎందుకంటే అది ఎన్నడూ విఫలమవ్వదు. దేవునియొక్క వాక్యము ఎన్నడూ విఫలమవ్వదు, ఎందుకంటే అది విఫలమవ్వదని ఆయన చెప్పాడు. కాబట్టి దానిపైనే మనం నిలిచియుండాలి.

102 ఇప్పుడు, ఒక సైనికునికి, ఒక ధ్వని విషయంలో ఒక సైనికునికి తర్ఫీదును ఇవ్వడం గురించి, లేఖనములలో, పౌలు చెప్పినట్లే అది ఉన్నది. ఇప్పుడు, ఒక సైనికుడు తనకు వినిపించే...బాకా లేదా బూర ధ్వనులను నేర్చుకోవలసియున్నాడు. బూర మ్రోగినప్పుడు, అది దాడిచేయమని మోగించబడుతున్నదో, లేదా వెనక్కి తగ్గమని మోగించబడుతున్నదో అతనికి తెలియదనుకోండి. అతనికి ఆ తేడా తెలియకపోతే, అప్పుడు మీరు ఎలాంటి ఒక గందరగోళపు సైన్యాన్ని కలిగియుంటారు కదా? అంతకంటే మెరుగైన శిక్షణ లేని సైనికుల గుంపు మీద శత్రువు నిశ్చయంగా విజయం సాధిస్తాడు. ఆమేన్.

103 ఈనాడు మన సంఘాలతో ఉన్న సమస్య అదే. మనము వారికి

మతాచారముల ప్రకారంగా శిక్షణ ఇచ్చి, ఒకదానిని మరొకదానికంటే భిన్నంగా గుర్తించేలా వారికి నేర్పించాము.

104 మనము ఐక్యముగా ఉండవలసియున్నాము. మనం ఒక బూరను గూర్చి తెలుసుకోవలసియున్నాము. "మరి ఆ బూర ఏమిటి?" అని వారంటారు. అది సువార్త బూరయైయున్నది, అది అదే. సజీవ దేవునియొక్క వాక్యమే బూరధ్వనియైయున్నది. దానితో దేనిని కలపకండి.

105 ఒకరు ఫ్రెంచ్ హార్న్‌ను వాయిస్తూ, మరొకరు సైనిక బాకాను ఊదేలా చేయకండి. అప్పుడు ఏమి చేయాలో ఎవరికీ తెలియదు. అది గందరగోళాన్ని కలుగజేస్తుంది.

106 మరియు పౌలు ఒక మనిషికి ధ్వనిని బట్టి తర్ఫీదును ఇవ్వడం గురించి మాట్లాడుతున్నాడు. మరియు సరిగ్గా ఆ ధ్వనిని బట్టి, అతనికి ఏమి చేయాలో తెలుస్తుంది, ఎందుకంటే బూర ఊదేవాడికి, సైన్యాధ్యక్షుడి నుండి ఆదేశాలు వస్తాయి. మరియు అతడు ఈ బూరను ఊదినప్పుడు, బూరయొక్క ధ్వనిని బట్టి, సరిగ్గా ఎక్కడ ముందుకు వెళ్ళాలి, మరియు ఎక్కడ వెనుకకు తగ్గాలి, మరియు కుడివైపుకు తిరగాలా లేదా ఎడమవైపుకు తిరగాలా, లేదా ఏమి చేయాలి అనేది ఆ సైన్యానికి ఖచ్చితంగా తెలుస్తుంది.

107 ఇప్పుడు, సైన్యం అంటే, యుద్ధమే, ఎల్లప్పుడూ యుద్ధముగానే ఉన్నది. మనం సంఘములో చేరింది, లేదా సంఘములోకి వచ్చింది, ఒక విహారయాత్రకు వచ్చినట్లుగా ఉండటానికి కాదు. మనము ఒక యుద్ధరంగములోకి వస్తున్నామని మనము గ్రహించవలసినయున్నాము.

108 ప్రజలు నా వీపును తట్టి, "సహోదరుడా బ్రెన్హామ్, నీవు చాలా అద్భుతమైన వ్యక్తివి," అని చెప్పాలని నేను ఎన్నడూ రాలేదు లేదు, అయ్యా. నేను అక్కడికి ఒక డాలును పట్టుకొని వస్తున్నాను. దానికైతే నాకు ఒక డాలు అవసరం లేదు. నేను ఒక శిరస్త్రాణముతో మరియు కవచముతో వస్తున్నాను. నేను యుద్ధము చేయడానికి వస్తున్నాను, భూమియొక్క ప్రతి అంగుళము కొరకు యుద్ధము చేయడానికి వస్తున్నాను.

109 దేవుడు యెహోషువాతో ఇట్లు చెప్పాడు, "నీ పాదములు మోపబడిన ప్రతి స్థలమును నేను నీకు ఇస్తున్నాను." కాబట్టి, పాదములు మోపడం అంటే స్వాస్థ్యము అని అర్థము.

110 మరియు సంఘము మతాచారములతో రాజీపడటం, మరియు వాక్యముతో రాజీపడటం, మరి నా ఉద్దేశమేమిటంటే, లోకముతో రాజీపడటం వంటి పరిస్థికి వచ్చినదంటే, అప్పుడు అది దాని స్థలాన్ని కోల్పోతున్నది. అది వెనుకకు తగ్గుతున్నది.

111 దేవుడు సంఘమునకు వాగ్దానము చేసిన, ఈ బైబిలుయొక్క ప్రతీ దైవికమైన వాగ్దానమును స్వతంత్రించుకోవడం కోసం, దేవుని యొక్క సర్వాంగ కవచమును ధరించుకొని, మరియు స్థిరముగా నిలబడే సైనికులు ఈ రాత్రి మనకు అవసరమైయున్నది. మనకు అవసరమైనది అదేయైయున్నది, సైనికులు అవసరమైయున్నారు; ఏదో ప్రదర్శన కోసం ఊరకే సైనిక దుస్తులు ధరించేవారు కాదు, అది ఎల్లప్పుడూ భిన్నంగా ఉంటుంది. ఒక మనిషి---

112 ఏ దేశమైనా, ప్రతీ దేశములోను మనకు గూఢచారులు ఉన్నారు. ఇక్కడ జర్మను గూఢచారులు ఉన్నారు. ఇక్కడ ఇంగ్లాండు గూఢచారులు ఉన్నారు. మనకు—మనకు అక్కడ ఇంగ్లాండులో గూఢచారులు ఉన్నారు. వారు ఏమి చేయడానికి ప్రయత్నిస్తున్నారు? ఇతర దేశస్తులు ఎటువంటి పదార్థమును, ఎటువంటి బాంబును కలిగియున్నారో కనుగొనడానికి, వారు ప్రయత్నిస్తున్నారు. F.B.I. దాదాపు ప్రతీ దేశములోను ఉన్నది. వారు కనుగొనడానికి, గమనిస్తున్నారు. ఆ విధంగానే వారు తమ ఉనికిని కాపాడుకుంటారు. ఇతరులు ఏ రకమైన బాంబును తయారుచేస్తున్నారో వారు గమనించి చూస్తారు. పిదప వారు తిరిగి వచ్చి దానిని ఇంకా మెరుగుపరుస్తారు, లేదా దానిని ఎదుర్కొనే విధంగా ఏదో ఒకటి తయారుచేస్తారు. దేశముల మధ్య, వారు ఒకరిపై ఒకరు నమ్మకముంచరు, మరదే దేశములు అస్థిరంగా ఉన్నాయని చూపిస్తుంది. అంతెందుకు, మనము గనుక వారి దారికి అడ్డుగా వెళ్తే, ఒక్క గంటలో, ఇంగ్లాండు మనల్ని పేల్చివేస్తుంది, లేదా మనమైనా వారిని పేల్చివేస్తాము. అక్కడ నాయకత్వంలో ఉన్న ఎవరో ఒకరు, ఒకటి లేదా రెండు పెగ్గులు త్రాగుతే, లేదా ఇంకా ఎక్కువగా త్రాగుతే చాలు, లేదా ఏదో ఒకదానితో విబేధం మొదలైతే చాలు, ఇక దాని పని అయిపోయినట్లే.

113 ఇక్కడ ఈ మధ్యనే, యుద్ధం జరుగుతున్న సమయంలో, "జపానులో తయారైనది," అని ఉన్న ఒక చిన్న వస్తువు ఉందంటే, వారు ఇట్లనేవారు. వారు దానిని నేలకేసి కొట్టి, మరియు దేశభక్తి ఉత్సాహంతో, అటు ఇటు తిరిగేవారు. మరి ఇప్పుడేమో ఈ దేశంలో మీరు కొనగలిగే ఏ ఇతర వస్తువు కంటెను దానికే ఎక్కువ ధర చెల్లిస్తారు. ఏమి జరిగింది? అక్కడ చనిపోయిన ఆ అబ్బాయిల ప్రాణాలకు అది ఋణం తీరుస్తుందా? ఖచ్చితంగా కాదు.

114 అది ఏమిటి? మీరు భౌతిక విషయాలలో ఎంతగా పోరాడినా నేను లెక్కచేయను, ఆ విషయాలన్నీ, అవి అసలు లెక్కలోకి రావు. అవి కుదిపివేయబడతాయి. అయితే మీరు పోరాడి మరియు మీయొద్ద నుండి ఎన్నడూ తీసివేయబడలేని స్థలములను సంపాదించుకునే ఒక పోరాటము ఉన్నది. మరదే దేవుని వాక్యమనే బూరయొక్క సువార్త ధ్వనియైయున్నది, మరియు అది ఆయన సంఘానికి ఇచ్చిన వరములను మరియు వాగ్దానములను కలిగియున్నది. ఖచ్చితంగా. ఇప్పుడు, ఈ బూర మ్రోగడాన్ని, మనము—మనము కనుగొంటాము.

115 ఇప్పుడు, ప్రతి దేశము తమ సైనికులను తమకు లభించగల అత్యుత్తమ రక్షణ ఆయుధాలతో సన్నద్ధం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఇప్పుడు, కొన్నిసార్లు ఈ కవచాలను మోయడం అంత సులభం కాదని, నాకు తెలుసు.

116 నాకు ఒక సహోదరుడు ఉన్నాడు, వారు అతణ్ణి, "రూకీ" అని పిలిచేవారు, అతడు ఇక్కడికి వెళ్తుంటాడు, మరియు సైన్యమువారు అతని వీపుపై మోయడానికి తొంభై-పౌండ్ల బరువున్న ఒక మూటను ఇస్తారు. మరి అది దాదాపు అతని స్వంత బరువుతో సమానంగా ఉన్నది. గుంట తవ్వడానికి, ఒక పారను; ఒక తుపాకీని, మరియు ఇంకా అనేక చేతి బాంబులను వారు అతనికి ఇస్తారు. మరియు, ఓ, అంత పెద్ద మూటను నేను ఎన్నడూ చూడలేదు! పాపం ఆ చిన్నవాడు కదలడానికి కూడా చాలా కష్టంగా ఉంటుంది. మరియు వారు అతణ్ణి రోడ్డు మీద ఐదు-మైళ్ళ దూరం నడిపించారు. అది అతణ్ణి దాదాపు

చంపేసినంత పని చేసింది. అతడు ఇట్లన్నాడు, "ఈ పనికిమాలినదంతా దేనికి? ఈ పెద్ద పాత శిరస్త్రాణముతో నాకు ఏమి అవసరం?" ఇప్పుడు, చూడండి. ఏదో ఒక సమయములో అది అతనికి అవసరం ఉంటుందని సైన్యపువారికి తెలుసు. "నేను ఇక్కడ రహదారిపై నడుస్తుండగా, ఒక పారతో నాకేం పని?" దానిని ఉపయోగించడాన్ని అలవాటు చేసుకోవడం మంచిది. నీకు అది అవసరపడవచ్చును.

117 మీకు...మీరు ఏదో ఒక సమయంలో దానిని ఉపయోగించాల్సివస్తుంది అని ప్రభుత్వము ఎరిగియుంటేనే తప్ప వారు ఊరికే దేనిని జారీచేయరు. దాని కోసం మీరు తర్ఫీదు పొందవలసియున్నది. వారికి దేశంపట్ల శ్రద్ధ ఉన్నది గనుక, మీకు రక్షణ కల్పించడానికి, వారు కనుగొనగలవాటిలో అత్యుత్తమమైనవాటిని వారు కనుగొంటారు. బుల్లెట్లకు దూరంగా, మీరు సాధ్యమైనంత ఉత్తమంగా భద్రపరచబడాలని, వారు మీపట్ల ఆసక్తిని కలిగియున్నారు. అది ఎల్లప్పుడూ ఆ విధంగానే ఉన్నది.

118 అది ఏదెను తోటలోనే ప్రారంభమైనది. మరియు దేవుడు తన సంఘమునకు తర్ఫీదునిస్తాడు. మరియు...

119 మీకు తెలుసు, మనం ఎల్లప్పుడూ మెరుగవుతూనే ఉండాలి. ఇప్పుడు, మొదటి ప్రపంచ యుద్ధములో మనం ఉపయోగించిన ఆ పాత విమానాలను తీసుకోండి; రెండవ ప్రపంచ యుద్ధం వచ్చినప్పుడు, వారు ఈ చక్కని పెద్ద సూపర్ విమానాలను ప్రవేశపెట్టినప్పుడు, ఇంకేంటి, గాలిలోని ఆ చిన్న చిన్న విమానాలు పూర్తిగా పనికిరాకుండా పోయాయి. ఏమిటి, అవి అసలు ఉపయోగానికి రాలేదు. మరియు ఇప్పుడు, ఈ చివరి యుద్ధములో వారు ఉపయోగించిన విమానాలు కూడా, ఇప్పుడు అవి పాతబడిపోయాయి. వారికి అవి ఇక ఎంతమాత్రము అవసరంలేదు. వారు జెట్ విమానాలను కలిగియున్నారు. మరియు, చూడండి, మీరు ఎల్లప్పుడూ మెరుగవ్వడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు, రక్షణ కొరకైనదాని విషయంలో మెరుగవ్వడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు.

120 అయితే ఏమిటో మీకు తెలుసా? దేవుడు మెరుగవ్వాల్సిన అవసరం లేదు. దేవుడు తన పిల్లలకు, తన సైనికులకు, వారికి ఇవ్వగల అత్యంత ఉత్తమమైనదానినే ఇచ్చాడు. ఆయన వారికి ఇచ్చినప్పుడు, ఆయన వారికి ఏమి ఇచ్చాడు? ఏదెను తోటలో ఆయన వారికి తన వాక్యాన్ని ఇచ్చాడు, మరియు మానవుడు దేవునియొక్క వాక్యము వెనుక తననుతాను భద్రపరచుకోవలసియున్నాడు, అప్పుడు ఏ దయ్యము కూడా అతడిని చేరలేదు. వాక్యములోనే నిలిచియుండండి.

121 ఇప్పుడు, శత్రువైన గూఢచారి, ఆ సాతానుడు, దానిలోకి ఎలా జొరబడవచ్చో కనుగొనడానికి ప్రయత్నించాడు. కాబట్టి వాడు——వాడు కేవలం ఊరికే వచ్చి ఆమెను మోసం చేయలేడని వాడికి అర్థమైంది, అందువల్ల వాడు చేయగలిగే ఒకే ఒక్క పని ఏమిటంటే ఆమెను హేతువాదములోకి తీసుకురావడమే. మరియు ఈ రోజు దేవుడు తన సంఘాన్ని బలపరచడానికి ఉపయోగించేది, ఆయనయొక్క వాక్యమునేయైయున్నది. మరియు సాతానుడు హేతుబుద్ధి శక్తితో మన దగ్గరకు వస్తాడు. లోపము అదేనని సాతానుడికి తెలుసు. ప్రజలు అత్యంత సులభంగా విఫలమయ్యే చోటు అదేయైయున్నది, అది హేతువాదము వద్దనేయైయున్నది.

122 మీరు ఇట్లుంటారు, "ఇప్పుడు, మీతో కొంచెం హేతువాదమును చేయనివ్వండి. ఇప్పుడు అది అవసరమా?"

123 దేవుడు అది అవసరమని చెప్పినట్లైతే, అది అవసరమే, మనం ఏడవాల్సివచ్చినా, బూహూమని బోరున విలపించాల్సివచ్చినా, ఇంకా వీటన్నిటినీ చేయాల్సివచ్చినా అంతే. పరిశుద్ధాత్మ బాప్తిస్మము అవసరమని దేవుడు చెప్పినట్లైతే, అది ఎంత భారంగా అనిపించినా, దాని కొరకు మీరు ఈ లోకంలో ఎన్ని కార్యాలను విడిచిపెట్టాల్సివచ్చినా నేను లెక్కచేయను, ఈ దినములలో ఏదో ఒక రోజు, ప్రాణాలతో ఉండటానికి, మీరు దానిని ఉపయోగించాల్సివస్తుంది. బ్రతికి ఉండటానికి ఏకైక మార్గము అదేయైయున్నది.

124 "ఇప్పుడు, ప్రపంచంలోనే అత్యుత్తమమైన వైద్యులు మనకుండగా, మనం దైవిక స్వస్థతను ఉపయోగించాలా?"

125 మీరు దానిని ఉపయోగించవలసి యుంటుందని దేవుడు ఎరిగియున్నాడు గనుకనే దేవుడు మీకు దైవిక స్వస్థతను ఇచ్చాడు. అందుకే ఆయన మీకు ఆత్మ వరములను ఇచ్చాడు.

126 మరియు సాతానుడు హవ్వ దగ్గరకు వచ్చిన వెంటనే, వాడు ఆమెతో తర్కించడం మొదలుపెట్టాడు. ఇప్పుడు, "ఖచ్చితంగా, ఖచ్చితంగా, దేవుడు దానిని చేయడు."

127 ఈ రోజుల్లో ప్రజలు, "అసలు నరకము అనేది ఏదీ లేదు," అని అంటారు. వారిలో చాలామంది మీతో దానిని చెప్తుంటారు. చూశారా? "ఓ, నిశ్చయంగా దేవుడు తన పిల్లలను కాల్చడు అంటారు."

128 ఖచ్చితంగా, ఆయన తన పిల్లలను కాల్చడు. కానీ దయ్యము, వాడి పిల్లలను కలుస్తాడు. నీవు ఎవరి బిడ్డవు? తదుపరి విషయం అదేయైయున్నది. నరకము అపవాది కొరకు మరియు వాడి పిల్లల కొరకు సృష్టించబడింది, దేవుని పిల్లల కొరకు కాదు. వారిలో ఏ ఒక్కరు కూడా అక్కడికి వెళ్ళడంలేదు. అది నిజమే. అయితే నీవు ఎవరి బిడ్డవు అనేదానిపై అది ఆధారపడియుంటుంది.

129 ఇప్పుడు, దేవుడు హవ్వకు మరియు ఆదాముకు తన వాక్యాన్ని ఇచ్చాడు, మరియు ఆయన దానిని ఎన్నడూ మార్చలేదు. ఆయన ఎల్లప్పుడూ---ఒక క్రైస్తవునికి, లేదా ఒక విశ్వాసికి, వాక్యమే అతనియొక్క రక్షణ కవచమైయున్నది.

130 భూమ్యాకాశములు గతించిపోతాయి. ప్రతి మతాచారము గతించిపోతుంది. ప్రతి సంఘశాఖ విఫలమవుతుంది. ప్రతీ దేశము మునిగిపోతుంది. కానీ దేవుని వాక్యము మాత్రం నిత్యమూ, నిలిచియుంటుంది. ఉదయ నక్షత్రము ఇక ఎంతమాత్రము ప్రకాశించని ఒక సమయము వస్తుంది. ఒక సమయం వస్తుంది, అప్పుడు సూర్యుడు ప్రకాశించడు, చంద్రుడు ప్రకాశించడు మరియు భూమి తన కక్షలో తిరుగదు.

131 కానీ దేవుని వాక్యము మాత్రం ఎప్పటికీ మారకుండా అలాగే నిలిచియుంటుంది. అవును. కదిలించబడలేనిది, మీరు దానిపై ఆధారపడగలిగేది అదేయైయున్నది. అది స్పష్టమైనది. దేవుడు ఏదైనా చెప్పినప్పుడు, అది జరగడం ఖచ్చితం.

132 ఆయన ఏదెను తోటలో, ఒక విమోచకుని గురించి చెప్తే, తాను మెస్సీయను పంపుతానని చెప్పినట్లైతే, అది నిశ్చయంగా జరుగుతుంది. వారు ఎదురు చూసినది నాలుగువేల సంవత్సరాలైనప్పటికీ, ఆయన అక్కడికి వచ్చాడు. ఆయన తప్పక రావలసివచ్చింది ఎందుకంటే అది దేవునియొక్క వాగ్దాన వాక్యమైయున్నది.

133 దేవుడు ఆయనను మరలా పంపిస్తానని వాగ్దానం చేశాడు. ఆయన తప్పకుండా ఇక్కడ ఉంటాడు. ఎంతమంది అవిశ్వాసులు ఎంతమంది సంశయవాదులు లేచినా, వారు ఏమి చేసినా, కమ్యూనిజం ఎంతగా వ్యాపించినా లెక్కలేదు, యేసుక్రీస్తు వస్తాడు, మరియు రక్తము–చేత కడుగబడిన ఒక సంఘాన్ని తీసుకుంటాడు, మరియు దానిని ఆకాశ–యాత్రలో పరలోకమునకు తీసుకెళ్తాడు. ఎందుకు? అది ఖచ్చితంగా జరుగుతుంది. దేవుని వాక్యము అలా చెప్పింది.

134 "నమ్ముట నీవలనైతే, సమస్తము సాధ్యమే." అది నిశ్చయము. దేవుడు ఆలాగున చెప్పాడు, మరియు అది కదల్చబడజాలదు, అది కుదిపివేయబడజాలదు. దేవుడు ఆలాగున చెప్పాడు, మీరు కేవలం దానితోనే నిలిచియుంటే చాలు, (ఇప్పుడు)...మరియు దానిలో విశ్వాసము కలిగియుండండి, దానిని నమ్మండి.

135 అది ఒక అస్పష్టమైన ధ్వని కాదు. దేవుడు ఒక అస్పష్టమైన ధ్వనిని ఇవ్వలేడు. మతాచారములు ఒక అస్పష్టమైన ధ్వనిని ఇవ్వగలుగుతాయి. సంఘశాఖలు ఒక అస్పష్టమైన ధ్వనిని బోధించగలుగుతాయి. కానీ దేవుడు ఒక అస్పష్టమైన ధ్వనిని ధ్వనించలేడు. మరియు ఈ వాక్యము దేవుడైయున్నాడు. మరియు దాని విషయములో ఎటువంటి అస్పష్టత లేదు. అది ప్రతి అణువు స్పష్టమైనదైయున్నది.

136 ఇప్పుడు, ఆ గొప్ప సంఘము వాక్యమనే కవచమును ధరించుకొనియున్నది. ఇప్పుడు, యేసు వచ్చినప్పుడు, ఆయన కూడా అదే కవచాన్ని ఉపయోగించాడా? ఆయన నిశ్చయంగా దానిని ఉపయోగించాడు.

137 సాతానుడు వాని బలమంతటితో, ఆయన దగ్గరకు వచ్చినప్పుడు, మరి వాడు ఇట్లన్నాడు, "నీవు దేవుని కుమారుడవైతే, ఫలానా, ఫలానా వాటిని చేయుము."

138 అందుకాయన, "ఈలాగు వ్రాయబడియున్నది..." అని అన్నాడు. తిరిగి నేరుగా వాక్యము నొద్దకే తీసుకెళ్ళాడు. సాతానుడు ఆయనను ఇంకొంచెం ఎక్కువ స్థాయిలో శోధించాడు. కానీ, యేసు, మళ్ళీ వాక్యముతోనే ఎదుర్కున్నాడు, "ఈలాగు వ్రాయబడియున్నది..."

139 మనకు ఒక ఉదాహరణగా చూపిస్తూ, ఆయన అక్కడే, ఆ వాక్యము మీదనే నిలబడియున్నాడు. మొదటి కొరింథీలో ఆయన చెప్పినట్లుగా ఉన్నది, మొదటి... పరిశుద్ధ యోహాను 14:13, "నేను మీకు ఒక ఉదాహరణను ఇచ్చాను." మరియు మనము ఖచ్చితంగా, పరిపూర్ణముగా దేవుని వాక్యమందు మన నమ్మకమును ఉంచాలి అనడానికి, అది ఒక ఉదాహరణైయున్నది. మిగతా ప్రతిదానిని అబద్ధముగా పరిగణించండి. [టేపులో ఖాలీ ఉన్నది—సంపా.]

140 ఆ ఒక్క సంగతి మాత్రం ఖచ్చితమైన విషయమైయున్నది. దేవుడు వాగ్దానము చేశాడు. దేవుడు ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోబోతున్నాడు. వారు, "ఇది జరగడం ఎలా సాధ్యపడుతుంది? ఎత్తబడే కృపతో, ఆయన ఒక గుంపు ప్రజలను ఎలా పోగుచేసి, పైకి తీసుకెళ్ళగలడు?" అని అంటారు. ఆయన దానిని ఎలా చేస్తాడో

నాకు తెలియదు. ఆయన దానిని ఎలా చేస్తాడని అడగడం నా పని కాదు. కేవలం దాని కోసం సిద్ధంగా ఉండటమే నా పని. ఆయన దానిని వాగ్దానం చేశాడు. అది జరుగబోతున్నది. వాక్యము ద్వారా తనయొక్క సంఘానికి కంచెవేశాడు.

141 మరియు మొదటి విషయము హేతువైయున్నది. ఇప్పుడు వారు ఇట్లంటారు, "ఇప్పుడు అది ఎంతో సహేతుకముగా లేదా, నేను ఈ సంఘానికి చెందినవాడినైతే, అది ఆ సంఘమంత మంచిదే కాదా?"

142 మీరు చెందగలిగే ఒకే ఒక్క సంఘము ఉన్నది. మీరు ఎన్నడూ దానిలో చేరరు. మీరు లాడ్జీలో చేరవచ్చును, మెథడిస్ట్ లాడ్జీలో, ప్రెస్బిటేరియన్ లాడ్జీలో, బ్యాప్టిస్ట్ లాడ్జీలో, పెంతెకొస్తు లాడ్జీలో చేరవచ్చును. కానీ మీరు యేసుక్రీస్తుయొక్క సంఘములో జన్మించారు. కాబట్టి, అది సంఘమైయున్నది.

143 అవి ప్రజలు కూడివచ్చే, లాడ్జీలైయున్నవి, ఈ కొమ్మ మీద కాకులు కూర్చున్నట్లు, మరియు ఈ కొమ్మ మీద పావురములు కూర్చున్నట్లు, మరియు—మరియు మొదలైనవి కూర్చున్నట్లు ఉన్నది. అది మీరు ఒకే ఆహారాన్ని పంచుకుంటున్నప్పుడు, మీరు కలిగియుండే సహవాసమైయున్నది.

144 కానీ యేసుక్రీస్తుయొక్క సంఘం విషయానికి వస్తే, ఒకే ఒక్క మార్గం ఉంది. అది జన్మయైయున్నది. జన్మ!

145 అది ఎలాగుందంటే, నేను అనేకసార్లు చెప్పినట్లుగా ఒక వ్యక్తి, ఒక నల్లని పక్షి ఒక కొమ్మ మీద కూర్చొని, దాని రెక్కల్లో నెమలి ఈకలను పెట్టుకొని, మరియు, "మీరు చూడండి, నేను లీవిగా నడుస్తున్న ఒక నెమలినైయున్నాను" అని చెప్పున్నట్లు ఉన్నది. చూశారా? అది దానంతటదే దానిలో ఆ ఈకలను దూర్చుకుంది. అది గనుక నిజమైన నెమలి అయ్యుంటే, దాని స్వభావమే అలాంటి ఈకలను ఉత్పత్తి చేసేది."

146 జీవముగల దేవుని సంఘము నిజంగా జీవముగల దేవుని సంఘమేయైతే, అది జీవముగల దేవుని వాక్యాన్ని వెల్లడిచేస్తుంది. మీరు ఎక్కడ కూడా నెమలి ఈకలను దూర్చుకోవాల్సిన అవసరముండదు. మరియు అక్కడున్న ప్రతీ ఈక ఒక నెమలికి జతచేయబడియుంటుంది. మీరు దానిని నమ్మవచ్చును. మరియు దేవుని సంఘములోకి జతచేయబడిన ప్రతి ఈక దేవుని వాక్యమేయైయుంటుంది. ఆయన వాక్యము తప్ప మరిదేనిని జొప్పించడు. ఆమేన్. ఎందుకంటే, ఆత్మయొక్క స్వభావం వాక్యాన్ని మాత్రమే వెల్లడిచేస్తుంది. ఆమేన్. నేను ఇప్పుడు భక్తిపార్వశం చెందుతున్నాను. నిజము.

147 నువ్వు చేయడానికి ప్రయత్నించేదేదీ కాదు, నువ్వు తయారుచేసేదేదీ కాదు. నువ్వు తయారుచేయలేవు-...నువ్వు రక్షణను తయారుచేయలేవు. నువ్వు వరములను తయారుచేయలేవు. నువ్వు వరములను ఫలించవలసియున్నావు. ఖచ్చితంగా. చూశారా? ఒక—ఒక గొర్రె, ఉన్నిని తయారుచేయదు. అది ఒక గొర్రె కాబట్టి దానికి ఉన్ని ఉంటుంది. అది కేవలం ఉన్నిని ఉత్పత్తిచేస్తుంది. ఒక—ఒక—ఒక చెర్రీ చెట్టు చెర్రీ పండ్లను తయారుచేయదు. అది కేవలం చెర్రీ పండ్లను ఫలిస్తుంది, ఎందుకంటే దానిలోని జీవము ఆ విధంగా ఉన్నది.

148 మరియు జీవముగల దేవుని సంఘము, తమనుతాము దేనిలాగానో కనబడేలా చేసుకోవడానికి దీనిని జొప్పించదు. దేవుని కృపనుబట్టి, వారు

ఏమిటో ఇదివరకే వారు అదియైయున్నారు. మరియు దేవుని వాక్యము వారితో జతచేయబడియున్నది, మరియు వారు వాక్యముతో జతచేయబడియున్నారు. మరియు శరీరధారియైన దేవుడైనట్టి, ఆ పరిపూర్ణుడైన యేసుక్రీస్తులో ఉత్పత్తిచేయబడిన ఆ క్రియలు, ప్రతీ తిరిగి-జన్మించిన విశ్వాసిలోనుండి తమనుతాము వ్యక్తపరచుకుంటాయి. ఆయన ఆలాగున చెప్పాడు. ఆమేన్. ఇంకేమియు లేదు. ఇప్పుడు, అది ఒక స్పష్టమైన సంగతియైయున్నది.

149 ఇప్పుడు, ఒక మనిషికి, ఒక బూరయొక్క అసలైన ధ్వని ఎన్నడూ తెలియకపోతే, అది అతనికి కొంచెం——కొంచెం అయోమయంగా ఉంటుంది. ఇప్పుడు, బూర ధ్వనికి ఎన్నడూ తర్ఫీదు పొందక, దానిని ఎన్నడూ వినని ఒక వ్యక్తి, సరి, అతడు తాను ఇంతకుముందు వినిన శబ్దానికి భిన్నంగా ఏదైనా వినినప్పుడు అతనికి కొంచెం అయోమయం కావచ్చును. అతడు ఎల్లప్పుడూ, "సంఘంలో చేరండి. మీ సభ్యత్వ లేఖను ఇక్కడికి తీసుకెళ్ళండి మరియు అక్కడికి తీసుకెళ్ళండి" అని మాత్రమే విన్నాడు. అది మంచిదే కావచ్చును. అతనికి తెలిసినదంతా అదేయైయున్నది.

150 కానీ మీరు, పరిశుద్ధాత్మ బాప్తిస్మము గురించి, దేవుని శక్తి గురించి మరియు ఆయన చేసే కార్యముల గురించి; మరియు అది ఏ విధంగా, స్త్రీ పురుషులను, ఇరువురిని, పాపజీవితము నుండి తమనుతాము శుద్ధిచేసుకునేలా చేస్తుంది అనేదాని గురించి; దైవికముగా, నిజాయితీగా నడిచేటట్లు ఎలా చేస్తుంది అనేదాని గురించి మాట్లాడటం మొదలుపెట్టినప్పుడు ఎలాగుంటుంది కదా. మరియు అది చేసే కార్యములు, మరియు బాప్తిస్మమును, భాషలలో మాట్లాడుటను, రోగులను స్వస్థపరచుటను, దయ్యములను వెళ్ళగొట్టుటను, ప్రవచించుటను, వరములను, ఓ, దర్శనాలను, సంఘములో సమస్తమును తీసుకువస్తుంది. హల్లెలూయా! అది నిజము. అది మ్రోగినప్పుడు, అప్పుడు అటువంటి ఒక బూర ధ్వనిని ఎన్నడూ వినని వారికి అది కొంచెం అయోమయంగా ఉంటుంది.

151 "మంచిది," మీరు ఇట్లంటారు, "మా సంఘం దానిని బోధించదు." అలాగైతే, అది సువార్త బూరను మ్రోగించడంలేదు. మహిమ! నిజము.

152 కానీ తర్ఫీదు పొందిన ఆ సైనికులు, హల్లెలూయా, వారు ఆ బూర ధ్వనిని వినినప్పుడు, క్రమములో ఎలా నిలబడాలో వారికి తెలుసు. ముందుకు సాగు, క్రైస్తవ సైనికుడా! మహిమ! ఓ, అది స్పష్టమైనది!

"అది స్పష్టమైనదని మీకెలా తెలుసు?"

అది వాక్యము మీద ఉన్నది.

"మంచిది," మీరు ఇట్లంటారు, "మా సంఘము దానిని బోధించదు."

153 కానీ బూర దానిని మ్రోగిస్తున్నది. నేను ఒక సంఘపు మతవిశ్వాస ప్రకటనకు తర్ఫీదు పొందియుండాలని కోరుకోవడం లేదు, ఎందుకంటే అది కుదిపివేయబడి కూలిపోతుంది. కానీ మీరు వాక్యమునకు తర్ఫీదు పొందినట్లైతే, భూమ్యాకాశములు గతించును గాని, ఈ వాక్యము ఎన్నడూ గతించదు. ప్రతీ మతాచారము, మిగతా ప్రతీది, కూలిపోతాయి. కానీ ఈ వాక్యము ఎన్నడూ విఫలమవ్వదు. ఆమేన్. ధ్వని అదేయైయున్నది. నేను వినగోరుతున్న ధ్వని అదేయైయున్నది. అవును, అయ్యా.

"ఓ," మీరు ఇట్లంటారు, "నాకు ఎలా తెలుస్తుంది?"

154 యేసు ఇట్లన్నాడు, "నా గొఱ్ఱెలు నా ధ్వనిని వినును. అవి నా బూరను ఎరిగియున్నవి." పరిశుద్ధ యోహాను, 14వ అధ్యాయము 12వ వచనములో, ఆయన ఇట్లు చెప్పాడు, "నాయందు విశ్వాసముంచువాడు, నేను చేయు క్రియలు అతడును చేయును." ఇప్పుడు, ఆయన దానిని చెప్పాడు.

ఒక వ్యక్తి గనుక, "అవును కానీ" అని చెప్పినట్లైతే ఏమవుతుంది?

155 "యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు," అని హెబ్రీ 13:8 చెప్పినది.

"ఓ," వారు, "అది ఒక ఫలానా విధానములోయైయున్నది" అని అంటారు.

156 ఇప్పుడు, ఒక నిజమైన గొర్రె ఇట్లంటుంది, "అ-ఓ. ఓ, దానిలో, ఏదో కీచు శబ్దం వచ్చింది. వినడానికి అది సరిగ్గా లేదు. ఓ, అది ఒక ఫ్రెంచ్ బాకా కావచ్చును. అది ఒక బూర కాదు, ఎందుకంటే బైబిలు ఎటువంటి అస్పష్టమైన ధ్వనిని ఇవ్వదు."

157 అది ఇట్లు చెప్తున్నది, "మీరు పరిశుద్ధాత్మను పొందెదరు." "మీరు బహుశా పొందవచ్చును," కాదు. "మీరు, ప్రతియొక్కరు పొందెదరు." ఎంతవరకు? "మీ పిల్లలకు, మీ పిల్లల పిల్లలకు, మరియు దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు పిలిచిన వారికందరికిని చెందును." ప్రతి జాతిలోను మరియు ప్రతి తరములోను ఆయన బూరను మ్రోగిస్తాడు, మరియు వారు ఆయన స్వరమును వింటారు. జీవమునకు నిర్ణయించబడినవారు, వారు దానిని నమ్ముతారు. ఆమేన్. మ్రోగుతున్నది సువార్త బూర అని వారికి తెలుసు గనుక వారు దానిని నమ్ముతారు. అది అస్పష్టమైనది కాదు. ఏ విధంగా నిలబడాలో ప్రతీ సైనికుడికి తెలుసు.

158 ఇప్పుడు, పేతురు, యోహాను, యాకోబు, మరియు ఆదిమ సంఘము, ఈ మార్గములో ముందుకు సాగిపోడాన్ని మీరు చూశారు, ఎందుకంటే ఆ బూర, యేసు, ఇట్లు చెప్పాడు, "మీరు సర్వలోకమునకు వెళ్ళి, సువార్తను ప్రకటించుడి." మార్కు 16, చూడండి, "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును." పేతురు, యాకోబు, యోహాను, మరియు ఆ మిగతావారందరు ఆ వరుసలోకి వచ్చి, దాని వైపునకు కవాతు చేయడాన్ని మనం చూస్తాము.

159 మరియు మనము దాని నుండి దూరంగా, వేరే ఏదో వైపుకు తిరుగుతున్నామా? ఒకరు ముందుకు వెళ్తుంటే, మరొకరు వెనక్కి వెళ్తున్నారా? "సరి, అది మరొకదాని కొరకైయున్నది. అది, ఆ——ఆ ధ్వని, మరొకదాని కొరకైయున్నది," అని ఒకరు అంటున్నారు. ఓ, కాదు. అది అలా అవ్వజాలదు.

160 క్రైస్తవ సైన్యమంతా ఆ బూరను వింటుంది. అదే బూర అని దేవుడు చెప్పాడు. ఆయన దాన్ని మార్చలేడు. మ్రోగుతుందని ఆయన చెప్పిన ధ్వని అదేయైయున్నది. "దీని ద్వారా అందరు తెలుసుకొందురు," మరియు సంఘము వెళ్ళిపోతుంది.

161 ఆయనయొక్క ప్రత్యక్ష రాకడను వారిలో కొంతమంది నమ్మరు. ఆయన వస్తాడని బైబిలు చెప్పినది, కాబట్టి మనము ఆయనయొక్క రాకడ కొరకు ఎదురుచూస్తున్నాము. ఈ రాత్రి ఆయన ఇక్కడికి రాకపోతే, ఉదయమున మనము ఎదురుచూస్తూ ఉంటాము. ఆయన గనుక ఉదయం రాకపోతే, రేపు రాత్రి కూడా మనం ఆయన కొరకు ఎదురుచూస్తూ ఉంటాము. మరియు మనము

ఎదురుచూస్తూనే ఉంటాము. మనము నిద్రించినట్లైతే, మన——మన...మనము వృథాగా ప్రయాసపడలేదు. "ఏలయనగా దేవుని బూర అనగా ఆ కడవరి బూర మ్రోగుతుంది, మరియు క్రీస్తునందున్న మృతులు లేచెదరు. మరియు సజీవులమై నిలిచియున్న మనము వారితో కూడా ఏకముగా, ఆకాశములో ప్రభువును ఎదుర్కొనుటకు కొనిపోబడుదుము, మరియు అక్కడ సదాకాలము ఉందుము." మరదే బూరధ్వనియై యున్నది. నేను బ్రతికియున్నానా లేదా మరణించానా అన్నది, ఎటువంటి వ్యత్యాస్సమును కలిగించదు. నేను ఆ ధ్వనిని వింటాను. నేను లేస్తాను. దేవునికి మహిమ! లెమ్ము. ఓ, అవును. అవును.

162 యేసు ఇట్లు చెప్పాడు, "నా గొర్రెలు నా స్వరమును వినును." ఆయన ప్రత్యక్షపరచబడిన వాక్యమైయున్నాడు. ఎప్పుడైతే...ఆయన గొర్రెలు ఆ విధంగానే ఆయనను తెలుసుకుంటాయి.

163 ఇప్పుడు ఆ దినమున ఉన్న ఆ పరిసయ్యులను మరియు వారిని గమనించండి. "ఓ," వారు ఇట్లన్నారు, "ఈ మనుష్యుడు బయెల్జెబూబు." బావి దగ్గర ఉన్న ఆ స్త్రీకి, ఆమె చేసిన పాపముల గురించి, ఆమెకున్న భర్తల గురించి, ఆయన చెప్పినప్పుడు, ఫిలిప్పు నతనయేలును పిలిచినప్పుడు, అతడు బయట అంజూరపు చెట్టు క్రింద, ప్రార్థిస్తూ ఎక్కడ ఉన్నాడో ఆయన నతనయేలుకు చెప్పినప్పుడు, ఇంకేంటి, ఆ రోజుల్లోని ఆ బోధకులు ఇట్లన్నారు, "ఈ మనుష్యుడు బయెల్జెబూబు. ఇతడు ఒక దయ్యము. ఇతడొక సోదెచెప్పువాడు."

164 కానీ పేతురు, యాకోబు, యోహాను, మరియు ఆ మిగతావారి విషయంలో అది ఆ విధంగా లేదు. వారు దానిని గుర్తించారు. ఎందుకని? మెస్సీయా వచ్చినప్పుడు, మోషేయొక్క ప్రేరేపించబడిన స్వరము ప్రకారంగా, ఆయన ఒక ప్రవక్తగా ఉంటాడని, దేవుడు చెప్పాడని వారు ఎరిగియున్నారు. మరియు ఆయన చెప్పిన ఆ సంగతులు ప్రత్యక్షపరచబడి మరియు పరిపూర్ణముగా నెరవేరడాన్ని వారు చూసినప్పుడు, అది గొర్రెల ఆహారమని వారు గుర్తించారు. మరదే బూర అని వారు గుర్తించారు. మరియు వారు దానిని వెంబడించడం మొదలుపెట్టారు. "నా గొర్రెలు దానిని ఎరుగును," ఎందుకంటే దేవునియొక్క వాక్యము ప్రత్యక్షపరచబడటాన్ని వారు చూశారు.

165 ఇప్పుడు, ఈనాటి ప్రజలు, అసలు పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనే విషయం ఒకటి ఉందని వారు నమ్మనే నమ్మరు. ఇక్కడైనా లేదా పరిశుద్ధాత్మ ఉన్న వేరే ఏ చోటుకైనా వారిని తీసుకెళ్ళండి, మరియు దేవునియొక్క వాగ్దానము సరిగ్గా నెరవేర్చబడటాన్ని వారు చూస్తారు, ఏంటి, "నా గొర్రెలు నా స్వరమును వినును." ఆ బూరయొక్క ధ్వనిని వారు గుర్తిస్తారు ఎందుకంటే అది బైబిలు గ్రంథమైయున్నది. "యేసుక్రీసు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు." ఆయన ఇంకనూ హెబ్రీ 13:8, అయ్యున్నాడు, ఖచ్చితంగా.

166 నేను లెక్కచేయను, ఇప్పుడు, సంఘపు ఊదెడుకొమ్ములు ఎన్ని మ్రోగుతున్నా అది ఎటువంటి వ్యత్యాసమును కలిగించదు. మనకు సంఘపు ఊదెడుకొమ్ములు చాలా ఉన్నాయి, మీకు తెలుసు కదా, "ఓ, అద్భుతాలు జరిగే దినములు గతించిపోయినవి. అసలు దైవిక స్వస్థత అన్నటువంటిదేదీ లేదు," అని చెప్తూ, అంతటా ఊదుతూ ప్రతీది చేస్తున్నాయి.

167 ఓ, నిజమైన గొర్రెలు అటువంటివాటి కొరకు ఆలకించవు. అయితే అవి ఆ బూరధ్వని కొరకు, ఆ నిశ్చయమైనదాని కొరకు ఆలకిస్తాయి.

168 ఆ సంఘపు బాకా ఏ శబ్దమునైనా చేయవచ్చును. మీరు...ఈనాడు అది వేటిని కలిగియున్నదో చూడండి, సంఘపు బాకాలను కలిగియున్నది. ఒకటి ఈ వైపుకు పరుగెత్తుచున్నది, మరియు మరొకటి ఆ వైపుకు పరుగెత్తుచున్నది. మరియు దయ్యము వెనక్కి కూర్చొని, ఇట్లుంటున్నాడు, "అబ్బాయ్, వారు తమలోతామే పోట్లాడుకుంటున్నారు. అంతే. నేను కనీసం నా చెయ్యిని కూడా కదపాల్సిన పనిలేదు."

169 కానీ, సహోదరుడా, వారందరినీ ఒక్కసారి యుద్ధానికి సన్నద్ధులై, తిరిగి సైన్యాధ్యక్షుడి ఆదేశాల క్రిందికి రానివ్వండి. ఓ, మై! అప్పుడు బాకాలను వినకుండా, బూరధ్వనిని వింటూ, "ముందుకు సాగిపోయే, క్రైస్తవ సైనికులు," సరిగ్గా కొనసాగడాన్ని మీరు చూడగలుగుతారు.

170 ఒక్క నిమిషం, మనం ఆగుదాము, మరియు వెనుకకు వెళ్ళి మరియు ఇప్పుడు కొన్నిటిని చూద్దాము. మనము ముగించబోతున్నాము, ఎందుకంటే నేను మిమ్మల్ని ఇక్కడ ఎక్కువసేపు ఉంచగోరడంలేదు. అయితే మనం వెనక్కి వెళ్ళి మరియు ఈ ధ్వనిని విన్న కొందరిని చూద్దాము. మనము...మరియు వారు స్పష్టతతో ఉన్నారు. ఇప్పుడు, మిగతా ప్రతీది అస్పష్టమైనదని నేను మీకు చూపించాను. ఒక్క క్షణం మనము ఒక పాతకాలపు పాత్రను తీసుకుందాము.

171 మనము ప్రవక్తయైన యోబును తీసుకుందాము. ఇప్పుడు, ఆ మనుష్యుడు ఒక పరీక్షగుండా వెళ్ళాడు, కానీ దేవుడు ఒక దహనబలిని కోరాడని అతనికి తెలుసు. దేవుడు కోరినది అదేయైయున్నది, మరియు ఆయన కోరినదంతా అదేయైయున్నది. మరియు అతని కుటుంబానికి ఎంతటి విపత్తు సంభవించినా...దేవుడు ఎల్లప్పుడూ...

172 ఒక వ్యక్తి విషయంలో ఏదైనా తప్పుగా జరగడాన్ని మీరు చూసినప్పుడు, దాని అర్థం అతడు దేవునిచేత శిక్షించబడుతున్నాడని కాదు. అది అతడు దేవుని చిత్తానికి వెలుపల ఉండటం కూడా కాకపోవచ్చును. అతడు బూరధ్వనిని వింటున్నాడా లేదా అన్నది అతడు తన హృదయంలో ఎరిగియుంటాడు.

173 దేవుడు ఈ దహనబలిని కోరియున్నాడు, మరియు యోబు సరిగ్గా దానిమీదనే నిలబడ్డాడు. అంతే. వారు, "యోబు, నీవు ఒక రహస్య పాపివి. నీవు ఏదో తప్పుడు కార్యమును చేస్తున్నావు" అని అన్నారు. కానీ అతనికి మాత్రం అంతకంటే బాగుగా తెలుసు. అతడు సరిగ్గా అక్కడే నిలిచియున్నాడు, ఎందుకంటే అతడు బూరధ్వనిని విన్నాడు, మరియు అతడు దానితో సరిగ్గా అక్కడే నిలబడ్డాడు.

174 మరియు, తుదకు, ఇక అంతిమ సమయంలో, అతడు...అపవాది అతని మీదకు వదలబడ్డాడు, మరియు అతని కుటుంబమును తీసుకున్నాడు, మరియు అతని పిల్లల్ని తీసుకున్నాడు, అతని ఒంటెలను తీసుకున్నాడు, మరియు అతని ఆస్తి అంతటిని తీసుకున్నాడు, మరియు అతని స్వంత ఆరోగ్యాన్ని కూడా పూర్తిగా దెబ్బతీశాడు. అతడు బూడిద కుప్పమీద కూర్చున్నాడు. అంతా అయిపోయినట్లు అగుపించినది. మరి అయినను అతడు ఇట్లు చెప్పాడు, "నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును. అంత్యదినములలో ఆయన భూమిమీద నిలబడును.

ఈ శరీరమును చర్మపు పురుగులు నాశనము చేసినను, అయినను నా శరీరములో నేను దేవుని చూసెదను." దాని విషయంలో ఎటువంటి అస్పష్టత లేదు, ఉందా? "నేను——నేను——నేను——ఏదో ఒక విధంగా ఆయన జీవిస్తున్నాడని నేను అనుకుంటున్నాను," కాదు. అతడు ఇట్లన్నాడు, "ఆయన జీవిస్తున్నాడని నేను ఎరిగియున్నాను, మరియు అంత్యదినములలో ఆయన భూమిమీద నిలబడును. ఈ శరీరమును చర్మపు పురుగులు నాశనము చేసినను, మరి అయినను నా శరీరములో నేను దేవుడిని చూసెదను." ఓ, మై! అది జరిగినది. అతడు ఎంతో నిశ్చయత కలిగియున్నాడు.

175 ఒక దినమున, బయట పాలములో నడుస్తున్న అబ్రాహాము, దేవుడు ఈ విధంగా చెప్పడాన్ని విన్నాడు, "అబ్రహామా, నేను---" వ్రాయబడిన వాక్యమునకు ముందే ఆయన అబ్రాహామును కలుసుకున్నాడు, మరియు ఆయన ఇట్లు చెప్పాడు, "అబ్రాహామా, నీ భార్యయైన శారా ద్వారా, నేను నీకు ఒక కుమారుడిని అనుగ్రహించబోతున్నాను." మరియు ఆ సమయములో ఆమెకు అరవై-ఐదు సంవత్సరాలు, మరియు అబ్రాహాముకు డెబ్బై-ఐదు సంవత్సరాలు ఉన్నాయి. మరియు వారు దాని కొరకు సిద్ధము చేసుకున్నారు, మరియు అతడు సాక్ష్యమివ్వడానికి సిగ్గుపడలేదు. అతడు ఆ కుమారుడిని పొందుకోబోతున్నాడని అతడు ఎరిగియున్నాడు.

176 మరియు బైబిలు ఇట్లు చెప్పినది, "అతడు అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమును సందేహించలేదు గానీ, అతడు పూర్తిగా ఒప్పించబడ్డాడు." ఆమేన్. పూర్తిగా ఒప్పించబడ్డాడు, అతడు అంతిమమును కలిసాడని దాని అర్థము. ఆమేన్. అంతే. మార్గమియొక్క ముగింపు ఆ అంతిమమేయైయున్నది. అదే చివరి కార్యమైయున్నది. దానిలోనిదంతా అదే——అదేయైయున్నది.

అతడు ఇట్లన్నాడు, "దేవుడు వాగ్దానము చేసినదానిని, దేవుడు నెరవేర్చుటకు సమర్థుడని, నేను పూర్తిగా ఒప్పించబడ్డాను."

177 ఈ రాత్రి, మీరు ఒప్పించబడ్డారా, ఇది పరిశుద్ధాత్మయే అని మీరు పూర్తిగా ఒప్పించబడ్డారా? మార్గము ఇదేనని, మీరు పూర్తిగా ఒప్పించబడ్డారా? ఆయన స్వస్థపరచువాడని, మీరు పూర్తిగా ఒప్పించబడ్డారా? ఆయన మరలా వస్తున్నాడని మీరు పూర్తిగా ఒప్పించబడ్డారా? ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని మీరు పూర్తిగా ఒప్పించబడ్డారా? ఆమేన్. పూర్తిగా ఒప్పించబడుట! అవును.

178 మనం ఇంకొకరిని తీసుకుందాం, అక్కడ పర్వతము మీద నిలబడియున్న ఏలీయా. అతడు యెజెబెలుతో ఆమెయొక్క రంగులు పూసుకున్న ముఖంతో వాదించాడు, మరియు దాని విషయంలో అతడు ఒక విధంగా విసిగిపోతున్నాడు. మొదటి మహిళను స్త్రీలందరూ అనుసరించేదాని గురించి, బహుశా నీళ్ళకుండలా ఉబ్బినట్లుండే జుట్టు కత్తిరింపులు మరియు ఆ రోజుల్లో వారేమి కలిగియున్నారో వాటి గురించి విసిగిపోయాడు. అతడు దాని గురించి ఎంతగా పోరాడినాడంటే అది——అది దాదాపు అతడిని కృంగదీసే స్థితికి వచ్చింది.

179 నేరుగా, దేవుడు అతనితో ఇట్లు చెప్పాడు, "అక్కడికి వెళ్ళు. నీకు తెలుసు కదా, ఇక్కడ చుట్టుప్రక్కల, వారంలో ప్రతీ రెండు లేదా మూడు రోజులకు వర్షం

పడుతుంది. కానీ నీవు ఆహాబు ఎదుట నిలబడి, మరియు, '**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.** నేను దానిని పలికేవరకు ఆకాశము నుండి మంచైనను వర్షమైనను కురువదు' అని అతనితో చెప్పుము." ఓ, మై!

130 "ఇప్పుడు, ఆహాబు, బహుశా, అది ఈ విధంగా జరుగవచ్చేమో," అని అతడు చెప్పలేదు. ఓ, లేదండి. అతడు పూర్తిగా ఒప్పించబడ్డాడు, ఎటువంటి అస్పష్టత లేదు. "నేను దానిని పలికేవరకు, మంచు కురవదు, వర్షము కురువదు." ఆమేన్. మహిమ! ఓ, ఎందుకని? అతడు బూరధ్వనిని విన్నాడు. అది స్పష్టమైనదిగా ఉన్నది. అతడు తన దేవుడిని ఎరిగియున్నాడు. ఏదో జరుగుతుందని అతడు ఎరిగియున్నాడు, దేవుడు ఆ మాటను పలికినప్పుడు, ఆకాశమును భూమియు గతించిపోయినా సరే అది—అది జరిగి తీరుతుంది, అది తప్పకుండా జరగాల్సిందే. అతడు పూర్తిగా ఒప్పించబడ్డాడు.

131 ఇప్పుడు, ఆయన ఇట్లు చెప్పాడు, "ఏలీయా, నీవు లేచి దేశంలోనే అత్యంత ఎండిపోయిన ప్రదేశమైనట్టిఆ చోటుకు, ఎక్కడైతే ఎటువంటి ఊటలు లేవో అట్టి ఆ పర్వతము మీదకు వెళ్ళాలని నేను కోరుతున్నాను. అయితే అక్కడ నేను నీ కొరకు ఒకటి సిద్ధం చేశాను."

132 అతడు పూర్తిగా ఒప్పించబడ్డాడు. అతడు ఆ కొండ పైకి ఎక్కి ఆ కెరీతు వాగు ప్రక్కన కూర్చున్నాడు. "మరియు ఇప్పుడు నేను ఇక్కడ ఏమి చేయబోతున్నాను?"

"నిన్ను పోషించాలని నేను ఇదివరకే కాకోలములకు ఆజ్ఞాపించాను."

133 "ఇప్పుడు, ఆ కాకులు ఎలా...ఇప్పుడు, ప్రభువా, ఒక్క నిమిషం ఆగు" అని అన్నాడా? లేదు, లేదు. బూర మ్రోగినది. అది చాలు. "అది ఎలా జరుగబోతుంది?" నాకు తెలియదు. నేను పట్టించుకోను. చూశారా? దాని గురించి చింతించడం నా పని కాదు. అది దేవుని పనియైయున్నది. ఆయన కాకోలములకు ఆజ్ఞాపించాడని ఆయన చెప్పాడు."

184 "సరే, ప్రభువా, నీవు దయచేసి నాకు దానిని వివరిస్తావా, మరియు అవి అసలు ఎక్కడికి...ఆ కాకులు హెబ్రీ భాష మాట్లాడటం నేర్చుకోవడానికి, అసలు ఏ బడికి వెళ్ళాయో నాకు చెప్తావా? ఎటువంటి...అవి గ్యాస్ పాయ్యిల మీద వండుతాయా, లేదా వాటి దగ్గర కట్టెల పాయ్యి ఉందా, లేదా అవి దానిని ఎలా చేస్తాయి? మరియు అవి...అవి ఏ రకమైన జంతువును చంపుతాయి? అవి కేవలం చిన్న పక్షులు కదా. నాకు ఒక గొడ్డు మాంసపు శ్యాండ్‌విచ్ ను తీసుకురావడానికి, నా కోసం గొడ్డు మాంసాన్ని అవి ఎలా చంపబోతున్నాయి?" చూశారా? చూశారా? ఆ ప్రశ్నలు అడుగబడలేదు.

185 దేవుడు, దేవుని బూర, ఆయనయొక్క స్వరము మ్రోగి ఇట్లు చెప్పింది, "నేను చేశేశాను!" ("ఏలీయా, నేను దానిని చేయవచ్చును," కాదు.) "నేను దానిని చేశేశాను." ("నేను దానిని చేస్తాను" కాదు.) "నేను ఇదివరకే దానిని చేశాను." ఆమేన్.

186 ఈ రాత్రి, ఆయనే మన దేవుడైయున్నాడు. "ఆయన చేస్తాడు," కాదు. ఆయన ఇదివరకే దానిని చేశేశాడు. ఆమేన్. ఆయన ఇదివరకే దానిని చేశేశాడు. ఆమేన్. "ఆయన చేస్తాడు; ఆయన చేయవచ్చును; బహుశా ఆయన చేస్తాడు," కాదు. ఆయన ఇదివరకే దానిని చేశేశాడు. "నేను కాకోలములకు ఆజ్ఞాపించాను."

187 ఆయన తన ఆత్మను మనుష్యులందరికీ అనుగ్రహించాడు. ఆయన తన ఆశీర్వాదాలను అనుగ్రహించాడు. ఆయన ఉన్నత స్థలానికి ఆరోహణమై, మనుష్యులకు వరములను ఇచ్చాడు. ఎవరో ఒకరు దానిని పొందుకోబోతున్నారు. కొందరు దానిని తిరస్కరిస్తారు. అది ఎలా వస్తుంది అనేది నా పని కాదు. అది అక్కడికి వస్తే చాలు. అది ఆ విధంగా జరుగుతుందని దేవుడు చెప్పాడు, మరియు అది ఆ విధంగా జరిగినది. పెంతెకొస్తు దినమున, పేతురు ఇట్లు చెప్పాడు, "మీరు పశ్చాత్తాప పడి, పాపక్షమాపణ నిమిత్తము, మీలో ప్రతివాడును యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ, అను వరమును పొందుదురు." అది ఎలా రాబోవుచున్నది? నాకు తెలియదు. "ఆ——ఆ వాగ్దానము మీ పిల్లలకును, దూరస్థులందరికిని, ప్రభువైన మన దేవుడు పిలుచువారందరికిని చెందును." ఇప్పుడు, వివరణతో మీరు దానినుండి నన్ను లాగివేయలేరు. బూర ఇదివరకే మ్రోగినది, మరియు నేను దానిని నమ్ముతున్నాను. నేను దానికి లోబడ్డాను, మరియు దానిని పొందుకున్నాను. ఆమేన్. ఇప్పుడు ఒక్కసారి వాదనతో నన్ను దానినుండి బయటకు తీయడానికి ప్రయత్నించండి. ఆమేన్. ఓ, నేను పరిపూర్ణుడను కాను. లేదు.

188 ఆ రాత్రి వలె ఉన్నది, ఆ వృద్ధురాలైన నల్లజాతి సహోదరి, ఆమె ఇట్లన్నది, "పెద్దా, నేను ఒక సాక్ష్యమును ఇవ్వవచ్చా?"

"ఇవచ్చు, మేడమ్."

189 ఆమె ఇట్లన్నది, "నేను ఈ ఒక్క విషయమును చెప్పగోరుతున్నాను." ఆమె ఇట్లన్నది, "నేను ఏమైయుండగోరుతున్నానో నేను——నేను——నేను ఆ విధంగా లేను." ఇంకా ఆమె ఇట్లు చెప్పింది, "నేను ఏమైయుండవలసియున్నానో నేను ఆ విధంగా లేను. కానీ, ఒక్క విషయం మాత్రం నాకు తెలుసు, నేను ఇదివరకు ఏమైయున్నానో నేను ఆ విధంగా లేను."

190 కాబట్టి, ఇప్పుడు దాని గురించి మనకు అలా అనిపిస్తున్నది. నేను ఇదివరకు ఏమైయున్నానో నేను ఆ విధంగా లేను, ఎందుకంటే ఈ రాత్రి దేవుని కృపచేత, నేను రక్షించబడ్డాను, మరియు ఆజ్ఞ మీద, పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకున్నాను. అది అక్కడ పెంతెకొస్తు దినమున కుమ్మరించబడినది, వాగ్దానము ఇవ్వబడినది, మరియు నేను దానిని నమ్మినాను. ఇందులో ఏమాత్రం అస్పష్టత లేదు. నేను ఆ ధ్వనిని విన్నాను. నేను దానికి విధేయుడనైయ్యాను, మరియు అది అదేనన్న నిశ్చయతను నేను కలిగియున్నాను. నిశ్చయంగా. అది అదేనని నాకు తెలుసు. నిశ్చయంగా.

191 సుమెయోను, దాదాపు ఎనభై సంవత్సరాల వయస్సుగల ఒక వృద్ధ ఋషియైయున్నాడు, భూమి మీద ఒక ప్రవక్త ఉండి కొన్ని వందల సంవత్సరాలు అవుతున్నది, అయితే అతడు అక్కడ గొప్ప పేరు ప్రతిష్ఠలు కలిగియున్నాడు. ఒక రోజు పరిశుద్ధాత్మ అతనితో మాట్లాడినాడు, ఇట్లు చెప్పాడు, "సుమెయోనా, నీకు తెలుసా, నీవు ప్రభువుయొక్క రక్షణను చూసేవరకు నీవు మరణించబోవడంలేదు." మహిమ!"

192 అందుకు ఆ ప్రధానయాజకుడు బహుశా, తన గడ్డాన్ని నిమురుకుంటూ, "సుమెయోను, నీవు నీ గడ్డాన్ని మరో వైపుకు దువ్వుకోవాలి," అని అన్నాడు.

అందుకతడు, "అది ఎంతమాత్రము వ్యత్యాసమును కలిగించదు" అని అన్నాడు.

"నీవు చెప్పేది సరియేనని నీకెలా తెలుసు?"

"పరిశుద్ధాత్మ నాకు ఆలాగున చెప్పాడు. నేను మరణించను."

193 "ఏమిటి, సుమెయోను, ఏమిటి నీవు...అంతెందుకు, నీవు సరిగ్గా ఇప్పుడే చనిపోవచ్చు అన్నట్లుగా ఉన్నావు."

194 "ఓ, నీవు ఏమి చెప్తావన్నది నేను లెక్కచేయను. కానీ నేను ఆయనయొక్క రక్షణను చూసేవరకు నేను మరణించనని దేవుడు నాతో చెప్పాడు. ఎటువంటి అస్పష్టత లేదు. నేను చనిపోను. నేను ఆయనను చూసేవరకు నేను మరణమును చూడను." ఆమేన్. అంతే.

"సుమెయోను, నీవు దానిని ఎలా చేయబోతున్నావు?"

"నేను, అది నా పని కాదు."

"సుమెయోను, ఆయన ఎక్కడ ఉన్నాడు?"

"నాకు తెలియదు."

"నీవు ఆయనను చూడబోతున్నావని నీకెలా తెలుసు?"

195 "దేవుడు ఆలాగున చెప్పాడు. అంతే. అది వాక్యమైయున్నది. నేను ఆయనను చూసేవరకు మరణాన్ని చూడను." ఓ, మై!

196 "ఓ, పాపం ముసలాయన. నిజమే, అతని మతి సరిగా లేదు, మీకు తెలుసు కదా. కాబట్టి అతణ్ణి అలాగే వదిలేయండి."

197 కానీ ఎలాగైనా, అతడు ఆయనను చూశాడు. అవును, అయ్యా. దేవుని వాక్యాన్ని తీసుకునే ప్రజల కోసం దేవుడు ఒక మార్గాన్ని ఏర్పాటుచేస్తాడు.

198 యేసు, ఆయన ఇక్కడ భూమిమీద ఉన్నప్పుడు, మరి ఆయన అక్కడ లాజరుయొక్క సమాధి దగ్గర నిలబడియున్నాడు.

199 లేదా, దానికంటే ముందు, ఆయనకు యాభై ఏళ్ళైనా లేకుండానే, మరి ఆయన అబ్రాహామును చూశాడని ఎలా చెప్పాడు అనేదాని గురించి, ఆ—ఆ ప్రజలతో ఆయనకు వాదోపాదములు జరుగుతున్నాయి. ఆయన ఎంత నిశ్చయంగా ఉన్నాడో మీరు గమనించారా? ఆయన ఇట్లు చెప్పాడు, "అబ్రాహాము పుట్టకమునుపే, **నేను ఉన్నాను. నేను ఉన్నాను.**" "నేను ఉండేవాడిని," లేదా, "నేను ఉంటాను," కాదు, కానీ, "**నేను ఉన్నాను**. నేను నిశ్చయంగా చెప్తున్నాను."

200 పిదప, ఆయన, లాజరు సమాధి వద్ద, ఆయన అక్కడికి వెళ్ళకముందు, ఆయన, మార్తతో ఇట్లు చెప్పాడు, ఆయన, "నేనే పునరుత్థానమును, జీవమును" అని అన్నాడు. "నేను అయ్యుండవలసియున్నది," లేదా, "నేను అవుతాను," కాదు గాని, "నేనే." ఆమేన్!

201 "నీవు ఇక్కడ ఉండినయెడల, నా సహోదరుడు మరణించియుండేవాడు కాదు. అయితే ఇప్పుడైనను, ప్రభువా, నీవు దేవుడిని ఏమి అడిగినను, దేవుడు దానిని నీకు అనుగ్రహిస్తాడు."

ఆయన ఇట్లు చెప్పాడు, "నీ సహోదరుడు తిరిగి లేస్తాడు."

202 “ఓ, అతడు అంత్యదినములలో, సాధారణ పునరుత్థానమందు లేస్తాడు. అతడు ఒక మంచి పిల్లవాడు. అవును, అతడు లేస్తాడని నేను నమ్ముతున్నాను.”

203 అయితే యేసు తననుతాను నిటారుగా నిలుపుకొని, ఇట్లన్నాడు, “కానీ పునరుత్థానమును జీవమును నేనే.” “నేను అవుతాను; నేను అయ్యుండవలసియున్నాను,” లేదా అటువంటివి, కాదు. **“నేనే.”** దానిలో ఎటువంటి, ఎటువంటి అస్థిరత్వము, కుదిపివేయబడటము లేదు. అందులో ఎటువంటి అస్పష్టత లేదు. అది నిశ్చయమైనది.

204 “పునరుత్థానమును మరియు జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు, అతడు చనిపోయినను, బ్రతుకును. బ్రతికియుండి నాయందు విశ్వాసముంచువాడు ఎన్నటికీ చనిపోడు.” “వారు చనిపోకపోవచ్చు. బహుశా వారు చనిపోరు,” కాదు—కాదండి. “వారు చనిపోరు. దాని విషయంలో ఎలాంటి—ఎలాంటి అస్పష్టత లేదు. వారు చనిపోరు.”

205 “నా మాటలు విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు, మరియు వాడు తీర్పులోనికి రాక, మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు.”

206 “వారు తీర్పులోనికి రాకూడదా”? వారు తీర్పులోనికి రారు. ఆమేన్. ఆయన నా తీర్పును భరించాడు. దానిలో నా ప్రమేయమేమి లేదు. ఆమేన్. విషయం అదేయైయున్నది. “మరణము నుండి జీవములోనికి దాటియున్నాము.” ఓ!

207 ఇప్పుడు ఆమె దానిని నమ్మినదని ఆమె చెప్పినది. ఇప్పుడు, “మంచిది, నీకు తెలుసు కదా, నీవు దానిని నమ్మావు, మరియు నేను వాక్యమైయున్నానని నీవు ఎరిగియున్నావు, మరియు—మరియు నేను—నేను...రానైయున్న వాడను నేనే అని నీకు తెలుసు. నీవు దానిని ఒప్పుకున్నావు. నీవు దానిని నమ్మియున్నావు. మనం ఏమి చేయాలో నేను నీకు చెప్తాను. మనం వెళ్ళి పెద్దలను సమకూర్చుదాము, మరియు అక్కడికి వెళ్ళి దాని విషయమై మనం ఏమైనా చేయగలమేమో చూద్దాము,” అని యేసు ఎన్నడూ అనలేదు. లేదు, లేదు. ఆయన ఇట్లన్నాడు, “నేను...” “అక్కడికి వెళ్ళి మరియు నేను అతడిని లేపగలనేమో చూస్తాను,” కాదు. “నేను వెళ్ళి అతణ్ణి లేపుతాను.” ఆమేన్. “నేను—నేను ప్రయత్నిస్తాను,” కాదు. “నేను లేపుతాను.” ఎటువంటి అస్పష్టత లేదు. “నేను లేపుతాను. నేను లేపుతాను,” అని ఆయన చెప్పినప్పుడు, అది ఎటువంటి అస్పష్టమైన ధ్వని కాదు.

208 మరియు, “నేను లేపుతాను” అని చెప్పిన ఆయనే, మీకు ఒక వాగ్దానమును చేశాడు. హల్లెలూయా! ఓ, మై! ఆమేన్.

“నేను వెళ్ళి అతణ్ణి లేపుతాను.”

209 మరలా ఆయన ఇట్లన్నాడు, “ఈ ఆలయాన్ని పడగొట్టండి, మరియు దాని విషయమై నేను ఏమి చేయగలనో చూస్తానా”? “మీరు ఈ ఆలయమును పడగొట్టండి, మరియు మూడు దినములలో నేను దానిని తిరిగి లేపుతాను.” ఎటువంటి అస్పష్టత లేదు. “ఇప్పుడు నేను ప్రయత్నిస్తాను. మీరందరూ చుట్టూ నిలబడి మరియు నేను దానిని చేయగలనో లేదో చూడవచ్చు అన్నాడా”? ఆహా,

లేదండీ. "నేను దానిని లేపుతాను." ఎటువంటి అస్పష్టత లేదు. "నేను దానిని లేపుతాను. మీరు——మీరు దానిని పడగొట్టండి; నేను దానిని లేపుతాను." ఓ, మై!

210 ఎందుకని? లేఖనములో, దావీదు ఎవరి గురించి పలికాడో, ఆ వ్యక్తి తానే అని ఆయన ఎరిగియున్నాడు. "నేను అతని ఆత్మను పాతాళములో విడిచిపెట్టను, నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనీయను." మరి ఆ లేఖనానుసారమైన వాగ్దానములో ఆయన జతచేయబడ్డాడని ఆయనకు తెలుసు, మరి అందుకనే ఆయన నిశ్చయతతో ఉన్నాడు.

211 ఇప్పుడు, మనము అంతటి నిశ్చయతను కలిగియుండలేమా? మనము ఇతర విషయాలలో, ఆయనను మాదిరిగా తీసుకుంటాము కదా. దేవుని వాక్యము దానిని చెప్పినంతవరకు, దాని విషయంలో ఆయన నిశ్చయత కలిగియున్నంతగా మనము కూడా అంతే నిశ్చయతను కలిగియుండలేమా?

212 "పునరుత్థానము జీవమును నేనే." "నేను దానిని తిరిగి మరలా లేపుతాను." ఆమేన్. ఎందుకని? వాక్యము దాని గురించి పలికినదని ఆయన ఎరిగియున్నాడు, మరియు ఆయన తిరిగి లేస్తాడన్న నిశ్చయతతో ఉన్నాడు.

213 ఒకవేళ యోహాను 5:24లో, ఉన్న ఆ వ్యక్తిని నేనే అయినట్లైతే, "నా మాటలు విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు, మరియు అంత్యదినములలో నేను అతడిని లేపుదును. అతడు తీర్పులోనికి రాక; మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు." అది—— అది మనమేయైయున్నాము. మరి మనం దేని గురించి భయపడుతున్నాము? విషయం ఏమిటి?

214 మీరు ఏ బ్రాండ్ దుస్తులను ధరిస్తున్నారన్నది ఏమి వ్యత్యాసమును కలిగిస్తుంది? మిమ్మల్ని మీరు *ఇది* అని, *అది* అని, లేదా ఇంకొకటని చెప్పుకుంటారు. మనము దేవుని కృపవలన, దేవునియొక్క పిల్లలమైయున్నాము. దేవుని కృపవలన, మనము పరిశుద్ధాత్మతో నింపబడ్డాము. ఇతడు *అది* లేదా *అది* అయితే, అతడు ఒక ప్రెస్బిటేరియన్, మెథడిస్టు, బ్యాప్టిస్టు అయితే అది ఏమి వ్యత్యాసమును కలగజేస్తుంది? అతడు గనుక పరిశుద్ధాత్మతో నింపబడితే, అతడు తనయందు పునరుత్థానపు జీవమును కలిగియున్నాడు. ఆమేన్. అవునండి. ఇప్పుడు, పెంతెకొస్తు దినమున---

215 లూకా 24:49 లో, యేసు వారితో ఇట్లన్నాడు, "ఇదిగో, నేను ఒక వాగ్దానమును పంపుతున్నాను." "నేను దానిని పంపవచ్చును. దాని విషయమై నేను ఏమి చేయగలనో చూస్తాను," కాదు. "నా తండ్రియొక్క వాగ్దానమును నేను మీ మీదికి పంపుదును. అయితే యెరూషలేము పట్టణమునకు వెళ్ళి మరియు మీరు శక్తితో నింపబడేవరకు అక్కడే వేచియుండండి."

216 ఇప్పుడు, వారు గనుక, ఓ, ఉదాహరణకి, ఆరు రోజులు వేచియుండి, "మనము దేనికొరకు వేచియుంటున్నాము? మనము దానిని విశ్వాసము ద్వారా అంగీకరించ వలసియున్నామని నేను నమ్ముతున్నాను. మీరు అలా అనుకోవడంలేదా?" అని చెప్పియుంటే ఏమిటి?

217 తొమ్మిదవ రోజున, యాకోబు గనుక, "సీమోను, ఒక్క నిమిషం ఇక్కడికి రా. నీకు తెలుసా, మొన్న నాకు ఒక విచిత్రమైన అనుభూతి కలిగింది" అని

చెప్పియుంటే ఏమైయుండేది? చూశారా? "మరియు నేను ఏమి నమ్ముతున్నానో మీకు తెలుసా? మనం ఇక్కడ వేచియుండాలని ఆయన కోరడంలేదు అని నేను—నేను—నేను నమ్ముతున్నాను. మనము—మనము ఇదివరకే దానిని కలిగియున్నామని నేను నమ్ముతున్నాను. మీరు అలా అనుకోవడంలేదా? మనం మన పనిని కొనసాగించుదాము. మనం మన పరిచర్యలో కొనసాగుదాము" అని చెప్పినట్లైతే ఏమిటి? ఓ, అది ఎన్నడూ జరిగియుండేది కాదు.

218 ఎందుకు? ప్రవక్త చెప్పినదానిని వారు ఎరిగియున్నారు. ఇప్పుడు వినండి. "ఆజ్ఞవెంబడి ఆజ్ఞ, సూత్రమువెంబడి సూత్రము, వెంబడి సూత్రము; కొంత ఇచ్చట మరియు కొంత అచ్చట," అని ప్రవక్త చెప్పాడు. "మేలైనదానిని చేపట్టుడి." "ఏలయనగా నత్తివారి పెదవుల చేతను మరియు అన్యభాషలతోను ఈ జనులతో నేను మాటలాడుదును. మరియు ఇదియే విశ్రాంతి, సబ్బాతుయైయున్నది." అది వచ్చినప్పుడు ఏదో జరుగవలసియున్నదని వారికి తెలుసు.

219 "అంత్యదినమున నేను నా ఆత్మను కుమ్మరిస్తాను." యోవేలు 2:28, "అంత్య దినములలో, అని దేవుడు చెప్పుచున్నాడు, సర్వశరీరుల మీద నేను నా ఆత్మను కుమ్మరింతును, మరియు మీ కుమారులు మరియు మీ కుమార్తెలు ప్రవచింతురు. ఆ దినమున, నా దాసుల మీదను నా దాసురాండ్ర మీదను నా ఆత్మను కుమ్మరింతును. పైన ఆకాశమందు మరియు—మరియు క్రింద భూమి మీదను సూచక క్రియలను, అగ్ని, ధూమ స్తంభములను కనుపరచెదను."

220 ఆ పరిశుద్ధాత్మ రాకతో పాటు ఏదో ఒక అనుభవం తప్పకుండా ఉండవలసియున్నదని వారికి తెలుసు. వారు ఒక అస్పష్టమైన ధ్వనిని తీసుకోవడంలేదు. అయితే ఏదో కదలాడుటను వారు అనుభూతి చెందినప్పుడు, మరియు దానితో పాటు బైబిలు సాక్షాధారమును కూడా కార్యరూపణలో చూసినప్పుడు, వారికి ఎలాంటి అస్పష్టత లేదు. వారు నేరుగా ఆ వీధులలోకి పరుగెత్తారు. నన్ను మన్నించండి. ఓ, మై! అది పరిశుద్ధాత్మయేనని వారు స్పష్టతను కలిగియున్నారు.

221 వారు ఎంత స్పష్టతను కలిగియున్నారో మీకు తెలుసా? ఎంతగా అంటే, పేతురు, ఆ చిన్న విద్యలేనివాడు, ఒక మొద్దు మీదకు లేదా ఒక పెట్టె మీదకు, లేదా దేని మీదకో ఎగిరి నిలబడి, ఇట్లన్నాడు, "యూదయ వాసులారా," ఒక చిన్న కోడిపుంజు లాగా తన ఛాతిని ముందుకు పెట్టి నిలబడియున్నాడు. అతడు ఇట్లన్నాడు, "యూదయ నివాసులారా, యెరూషలేము కాపురస్థులారా! కొద్దిసేపటి క్రితం నేను మీకు భయపడ్డాను; కానీ ఇప్పుడు, నేను భయపడటంలేదు. ఇది మీకు తెలియబడును గాక, నా మాటలను వినండి. మీరు అనుకుంటున్నట్లుగా వీరు మత్తులు కాదు. అయితే ఇది అదే అయ్యున్నది." "ఇది అదేనని మేము ఆశిస్తున్నామా"? "ఇది అదేనని మేము నమ్ముతున్నామా"? అతడు ఇట్లన్నాడు, "యోవేలు ప్రవక్త ద్వారా పలుకబడిన సంగతి ఇదే అయ్యున్నది." హల్లెలూయా! దాని విషయమై ఎటువంటి అస్పష్టత లేదు. "యోవేలు ప్రవక్త ద్వారా పలుకబడిన సంగతి ఇదే అయ్యున్నది." ఓ, మై!

222 మార్కు 16లో, యేసు ఇట్లు చెప్పాడు, తన సంఘమునకు ఆజ్ఞ ఇచ్చాడు, "మీరు సర్వలోకమునకు వెళ్ళి, సువార్తను ప్రకటించుడి." "ఈ సూచకక్రియలు బహుశా వెంబడించవలసియున్నవి; బహుశా, అప్పుడప్పుడు,

అవి వెంబడించవచ్చును" అన్నాడా? "ఈ సూచకక్రియలు నమ్మినవారితో కూడా వెళ్ళును. నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడించును. నా నామమున వారు దయ్యములను వెళ్ళగొట్టుదురు. వారు క్రొత్త భాషలు మాటలాడుదురు. వారు పాములను ఎత్తి పట్టుకున్నను లేదా మరణకరమైనదేది త్రాగినను, అది వారికి హాని చేయదు. వారు రోగులమీద చేతులుంచినయెడల, వారు స్వస్థత నొందుదురు." "బహుశా," కాదు. "అవి వెంబడించును. నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడించును."

223 సహోదరుడా, సహోదరీ, తదుపరి కొన్ని నిమిషాలు, దీనిని చెప్పడంతో, నన్ను ముగించనివ్వండి. నేను దానిని నమ్ముతున్నాను. మిగతా ప్రతీది, దానికి వ్యతిరేకంగా ఉన్నదేదైనా, అది సరియైనది కాదని నేను నమ్ముతున్నాను. దానికి వ్యతిరేకంగా ఉన్న ప్రతిదీ కూలిపోతుందని, నేను నమ్ముతున్నాను. నేను దీనిని నమ్ముతున్నాను, ఎన్ని కమ్యూనిజాలు లేచినా నేను లెక్కచేయను, లేదా ఈ ఇజాలు, ఆ ఇజము, సంఘపు ఇజము, రోమనిజము, మరియు ఇతరమైనవన్నీ, అమెరికనిజములు మరియు మిగతావన్నీ కూలిపోతాయి.

224 కానీ ఆ వాక్యము నిత్యము నిలిచియుంటుంది, ఎందుకంటే అది ఒక వాక్యమైయున్నది. మరియు అది ఒక వాక్యముగా ఉండకముందు, అది ఒక ఆలోచనగా ఉండవలసియున్నది. మరియు ఒక వాక్యము అనేది వ్యక్తపరచబడిన ఆలోచనైయున్నది. మరియు దేవుడు, నిత్యత్వములో, అది ఆయన మనస్సులో కలిగినది. ఆయన తన ఆలోచనలను వ్యక్తపరిచాడు. అది ఒక వాక్యమైనది, మరియు ఆ వాక్యము ప్రత్యక్షపరచబడవలసి యున్నది.

225 ఆ కారణంచేతనే, ఆయన ఒక మెస్సీయా గురించి మాట్లాడినప్పుడు, తప్పకుండా ఒక మెస్సీయా రావలసి వచ్చింది. అంత్యదినములలో, మచ్చైనా ముడతైనా లేని ఒక సంఘము ఉంటుందని ఆయన పలికాడు; అక్కడ ఒక సంఘము ఉంటుంది. హల్లెలూయా! ఆయన దానిని పలికాడు. నేను ఆయన వాక్యమును తీసుకుంటున్నాను. నేను దానిని నమ్ముతున్నాను.

226 నమ్మే ప్రతి విశ్వాసికి ఆయన పరిశుద్ధాత్మను వాగ్దానం చేశాడని నేను నమ్ముతున్నాను. పెంతెకొస్తు దినమున, పేతురు ఆ ప్రసిద్ధమైన ప్రసంగమును చేసి, మరియు వారందరితో పశ్చాత్తాపపడి బాప్తిస్మం పొందమని, ఈ సూచనలు జరుగుతాయని, మరియు దీనిని చెప్పినప్పుడు నేను దానిని నమ్ముతున్నాను. "ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువారందరును రక్షింపబడుదురు." అది సత్యమని నేను నమ్ముతున్నాను; దానిపై నిలబడ్డాను. అది ప్రత్యక్షపరచబడుటను నేను చూశాను.

227 నేను దానికోసం పోరాడుతున్నానని నాకు తెలుసు. మరియు నేను ఒక అడుగు ముందుకు వేయడానికి ప్రయత్నిస్తున్నానని నాకు తెలుసు. నేను ఒక అడుగు వేయడానికిముందు, ప్రతి చిక్కును, పచ్చని ముళ్ళతీగెను, మిగతా ప్రతిదానిని, దారికి అడ్డు తొలగించడానికి, వాటిని నరకవలసియున్నాను. కానీ మీరు అడుగువేసిన ప్రతిసారి, మీరు ముందుకు వెళ్తున్నారు. ఆమేన్. కేవలం కత్తిని తీసుకొని దాన్ని నరికివేయండి.

228 మీలో చాలామందికి పాల్ రాడర్ గుర్తుంటాడు, చాలా ప్రశస్తమైన

స్నేహితుడు. అప్పుడు నేను ఒక చిన్న కుర్ర బోధకుడనైయున్నాను, చిన్న అబ్బాయినైయున్నాను. నేను ఫోర్ట్ వేన్‌కు వెళ్ళి, రెడిగర్ ఆలయములో, అతని ప్రసంగమును వినేవాడిని. చాలా భారీ ఖాయముగల వ్యక్తియైయున్నాడు! అతడు వెనక్కి వెళ్ళి, తన ప్యాంటును పైకి లాక్కొని, చేయి పైకెత్తి మరియు ఎలుగుబంటి లాగా కేక వేసేవాడు, మరియు అతడు ప్రసంగ వేదిక మీదుగా దూకేస్తాడేమో అని నేను అనుకునేవాణ్ణి. అతడు...మరియు అతడు, అవును, ఆదికాండములో ఒక వచనముతో ప్రారంభించి, ప్రకటన గ్రంథములో ముగించేవాడు, అక్కడనుండి ఇక్కడివరకు అంతా మాట్లాడేవాడు. పాల్ నిజంగా చాలా అసాధారణమైన వ్యక్తియైయున్నాడు.

229 ఒక రోజు మాట్లాడుతూ, అతడు ఇట్లన్నాడు, "నేను ఒకప్పుడు ఓరిగాన్‌లో కట్టెలు కొట్టేవాడిగా పనిచేసేవాణ్ణి," అతడు అక్కడనుండి వచ్చాడు. ఇట్లన్నాడు, "ఒక రోజు, మీకు తెలుసా," అతడు ఇట్లన్నాడు, "నేను——నేను ఆవల ఎక్కడో, సువార్త రంగములలో ఉన్నాను." అది ఎక్కడన్నది ఇప్పుడు నేను మర్చిపోయాను. మరియు అతడు మిషనరీ పనిని చేస్తూ ఉన్నాడు.

230 అతడు దేవునియందు నమ్మికయుంచాడు, దైవిక స్వస్థతను నమ్మియున్నాడు. మరియు పాల్ ఇట్లన్నాడు, సరిగ్గా ఇప్పుడు ఈ రోజు ప్రపంచ సంఘం నిలిచియున్న ఈ స్థలములోనే, అతడు ఇట్లన్నాడు, "నేను ఇక్కడ మీతో చేసినదానిని చేయడానికి బదులు, నేను గనుక నా కృపా వర్తమానమును ఆ ఉత్సాహభరితమైన పెంతెకొస్తులకు ప్రకటించియుంటే బాగుండేది, ఇట్లన్నాడు, "మరియు వేలకొలది వేలకొలది డాలర్ల అప్పులపాలయ్యే స్థితికి తేబడి, నాకు నేను ఆందోళన కలుగజేసుకున్నాను. నేను ఎంతగా ఆందోళన కలుగజేసుకున్నానంటే నాకు క్యాన్సర్ వచ్చింది, మరియు ఇప్పుడు మరణిస్తున్నాను. నేను నా కృపా వర్తమానమును ఆ ఉత్సాహభరితమైన పెంతెకొస్తు ప్రజలకు చెప్పియుంటే, దాని నిమిత్తము దేవుడు నన్ను ఎంతో సమృద్ధిగా ఆశీర్వదించేవాడు." నిజము.

231 అతడు దిగువున ఆ——ఆ అడవుల్లో ఉన్నాడని అతడు చెప్పాడు, మరియు అతనికి బ్లాక్‌వాటర్ జ్వరమో లేదా అలాంటిదేదో వచ్చింది. అది చాలా భయంకరంగా ఉంది. అతడు ఆ లోపల ఎక్కడో అడవుల్లో ఉన్నాడు, మరియు అతడు దైవిక స్వస్థతను దృఢముగా నమ్మేవాడు. మరియు అతడు క్రమంగా ఇంకా ఇంకా అనారోగ్యం పాలయ్యాడని అతడు చెప్పాడు. అతడు, స్థిరంగా ప్రార్థిస్తూనే ఉన్నాడు. మరియు కొంతమంది మిషనరీలు తాము ఒక పడవను తీసుకెళ్ళి ఒక వైద్యుడిని తీసుకురాబోతున్నామని చెప్పారు. అంతెందుకు, ఒక వైద్యుడిని తీసుకురావడానికి వారికి అనేక రోజులు పడుతుంది. కాబట్టి అతడు, "నేను——నేను...అలా చేయకండి. దానిని వదిలేయండి" అని చెప్పాడు. ఇంకా ఇట్లన్నాడు, "దేవుడు నన్ను స్వస్థపరచకపోతే, నేను గృహముకు వెళ్తున్నాను."

232 కాబట్టి అతని భార్య అతనితో పాటు గదిలోనే ఉందని అతడు చెప్పాడు. చీకటి క్రమంగా మరింత ఎక్కువవుతూ వచ్చింది. మరియు అతడు తన భార్యను పిలిచాడని చెప్పాడు, ఇట్లన్నాడు, "ప్రియా, నా చెయ్యి పట్టుకో." ఇట్లన్నాడు, "నా కోసం ప్రార్థిస్తూనే ఉండు. ఇప్పుడు చీకటి మయమవుతుంది." ఇంకా ఇట్లన్నాడు, "నా చుట్టూ నీడలు కమ్ముకుంటున్నాయని నేను——నేను నమ్ముతున్నాను." అతడు

ఇట్లన్నాడు, “పట్టుకో...కేవలం నా చెయ్యి పట్టుకుని, నేను వెళ్తుండగా ప్రార్థిస్తూ ఉండు.” అతడు దేవుడిని కలుసుకోడానికి, తననుతాను సిద్ధం చేసుకున్నాడు.

233 అతడు ఒక విధంగా స్పృహ తప్పిన స్థితిలోకి వెళ్ళాడు. మరియు అతడు తిరిగి మళ్ళీ ఇక్కడ ఓరిగాన్ లో ఉన్నట్లు, ఒక యౌవనస్థుడిగా, కలప చెట్లను నరుకుతూ ఉన్నట్లు అతనికి కల వచ్చిందని అతడు చెప్పాడు. మరియు ఆ క్యాంపు యజమాని, “పాల్, ఆ కొండ మీద ఒక ఫలానా వైపుకు వెళ్ళి, ఒక ఫలానా చెట్టును, ఫలానా పరిమాణంలో నరుక్కొని తీసుకురా” అని చెప్పాడు.

234 అతడు తన యవ్వన బలముగల కాళ్ళతో ఆ కొండను ఎక్కి, ఆ చెట్టును నరికి పడగొట్టి, దాని కొమ్మలను శుభ్రంగా తొలగించి, తర్వాత గొడ్డలిని దానిలో దించాడని అతడు చెప్పాడు. ఆ మెత్తని దేవదారు మొద్దు ఎలాగుందో, ఆ దేవదారులోనికి తన పదునైన, పెద్ద, రెండు-వైపులా పదునుగల గొడ్డలి ఎంత చక్కగా దిగిపోయిందో అతడు చెప్పాడు. మరియు అతడు దానిని పట్టుకుని, “మంచిది, నేను దీనిని కొండ క్రిందకు మోసుకెళ్తాను,” అని అనుకున్నాడని చెప్పాడు.

235 అతడు, మంచి, బలమైన పురుషుడైయున్నాడు, ఇట్లన్నాడు, “నేను నా మోకాళ్ళను దగ్గర పెట్టి, మరియు నా వీపుతో ఎలా ఎత్తాలో నేర్చుకునేవాణ్ణి, అది మనిషిలోని అత్యంత బలమైన భాగమైయున్నది.” అతని కండరాలు అతని వీపులో మరియు భుజాలలో, అలాగే కాళ్ళ వెనుక భాగంలో ఉన్నాయి. “నేను ఒక పెద్ద మొద్దును ఎత్తేవాణ్ణి,” అని అన్నాడు, దాన్ని అతని భుజంపై వేసుకుని, అలా నడుచుకుంటూ వెళ్ళిపోయేవాడట. కానీ ఇట్లన్నాడు, “అది కేవలం ఒక సాధారణమైన మొద్దుయైయున్నది, కానీ,” ఇట్లన్నాడు, “నేను అసలు...” [సహోదరుడు బ్రెన్హామ్ గారు మైకుకు తగిలారు—సంపా.] (నన్ను మన్నించండి.) ఇట్లన్నాడు, “నేను ఆ మొద్దును అసలు కదిలించలేకపోయాను.” (నన్ను మన్నించండి.)

236 అతడు ఇట్లన్నాడు, “నేను ఆ మొద్దును అసలు కదిలించలేకపోయాను.” అతడు ఇట్లన్నాడు, “నేను చాలా, చాలా శ్రమపడ్డాను మరియు దానిని పైకెత్తడానికి ప్రయత్నించాను, కానీ నేను దానిని అసలు చేయలేకపోయాను.” అతడింకా ఇట్లన్నాడు, “నేను నా శక్తి మొత్తం అయిపోయేంతగా ప్రయత్నించాను.” అతడు ఇట్లు చెప్పాడు, “నేను ఆ మొద్దును అస్సలు కదిలించలేకపోయాను.” మరియు ఇట్లన్నాడు, “చివరికి, నేనెంత బలహీనంగా అయిపోయానంటే, నేను ఆ చెట్టుకు ఆనుకుని కూర్చుని నా చెమటను తుడుచుకుంటూ ఉన్నాను. నేను పూర్తిగా అలసిపోయాను.”

237 మరియు ఇట్లన్నాడు, “కొంతసేపటి తర్వాత, నా యజమానుని స్వరము నాకు వినిపించింది.” కానీ ఇట్లన్నాడు, “అది నేను ఎన్నడూ వినినంత మధురమైన స్వరమైయున్నది.” మరియు ఇట్లు చెప్పాడు, “నేను వెనక్కి తిరిగినప్పుడు, ఆ స్వరము నాతో, ‘పాల్’ అని అన్నది. అందుకు నేను, “చెప్పండి, బాస్, ఏమిటి?’ అని అన్నాను. ఆయన, ‘నీవు దాని గురించి ఎందుకు తన్నుకులాడుతున్నావు?’ అని అడిగాడు.” అప్పుడితడు ఇట్లన్నాడు, “సరి, దానిని క్యాంపుకి తీసుకురమ్మని నీవు నాకు ఆజ్ఞాపించావు, మరియు నా శక్తంతటినీ కోల్పోయేంతగా, నేను దానిని ప్రయత్నించాను. బాస్, నేను—నేను దానిని అసలు చేయలేను.’ అందుకాయన,

'పాల్, సరిగ్గా అక్కడ ప్రవహిస్తున్న ఆ నీటి కాలువ నీకు కనిపించడంలేదా?' అని అడిగాడు. అందుకితడు 'కనిపిస్తుంది,' అని సమాధానమిచ్చాడు. అప్పుడాయన, "ఆ కాలువ నేరుగా క్యాంపు వద్దకు ప్రవహిస్తుంది. నీవెందుకని దానిని నీటిలో పడేసి, దానిపైకి దూకి మరియు దాని మీద స్వారీ చేస్తూ క్యాంపుకు వెళ్ళకూడదు?' అని అన్నాడు. 'నాకు అసలు ఆ ఆలోచనే రాలేదు,' అని అన్నాడు."

238 కాబట్టి అతడు దానిని ఆ నీటిలోకి దొర్లించి, దాని పైకి ఎక్కి, "ఓ, మై!" అని అన్నాడు. అతడు ఆ నీటిని చల్లడం మొదలుపెట్టాడు, మరియు ఎగురుతూ, మరియు తన గొంతు చించుకుని అరుస్తూ, అతడు ఆ అలల మీదుగా, మరియు ఆ నీళ్ళ మీదుగా, దానంతటి మీదుగా, ఈ మొద్దుపై స్వారీ చేస్తూ వెళ్తుండగా, "నేను దాని మీద స్వారీ చేస్తున్నాను! దాని మీద స్వారీ చేస్తున్నాను!" అని కేకలు వేస్తూ, అక్కడికి వెళ్ళాడు.

239 జరిగిన మొదటి విషయం ఏమిటని, అతడు చెప్పాడంటే, అతడు స్పృహలోకి వచ్చాడు, అతడు అతని గది మధ్యలో నేలపై ఉన్నాడు, మరియు అతని భార్య అతనితో పాటు కేకలు వేస్తూ ఉన్నది. అతడు, "నేను దానిపై స్వారీ చేస్తున్నాను! నేను దానిపై స్వారీ చేస్తున్నాను! నేను దానిపై స్వారీ చేస్తున్నాను!" అని కేకలు వేస్తూ ఉన్నాడు. సహోదరులారా!

> దేశములు బ్రద్దలగుచున్నవి, ఇశ్రాయేలు మేల్కొనుచున్నది,
> బైబిలు ముందుగానే చెప్పిన సూచనలు నెరవేరుచున్నవి;
> కష్టాలతో నిండిన, అన్యజనుల దినములు లెక్కించబడినవి;
> "ఓ, చెదరిపోయినవారలారా, మీ స్వదేశానికి తిరిగి రండి."

240 దేవుని వాక్యముయొక్క ఈ వర్తమానము సత్యమైయున్నది. బ్రతుకైనా చావైనా, నేను దానిపై స్వారీ చేస్తున్నాను. నేను...నేను దానితో తన్నుకులాడటంలేదు. నేను దాని గురించి గొడవపడటానికి ప్రయత్నించడంలేదు. నేను కేవలం దానిని తీసుకున్నాను, మరియు నేను దానిపై స్వారీ చేస్తున్నాను. విమర్శకులను లేవనీయండి. నేను ప్రతి అల మీదుగా స్వారీ చేస్తాను. ఈ దినములలో ఏదో ఒక రోజు, దేవుని వాక్యముపై స్వారీ చేస్తూ, నేను క్యాంపులోకి వస్తున్నాను. ఆమేన్. నేను అక్కడికి చేరుకుంటానన్న నిశ్చయత నాకున్నది.

మనం ప్రార్థించుకుందాం.

241 మీరెందుకని మీ పాపభారముతో తన్నుకులాడుతూ ఉండాలి? మీరెక్కడ నిలబడియున్నారో ఎరుగక, సంఘము నుండి సంఘముకు, ఒక చోటు నుండి మరొక చోటుకు తిరుగుతూ, మీరెందుకని మీరున్న స్థితిలో ఉండాలి? ఈ రాత్రి, మీరెందుకని దానిని సిలువ మీద పడవేసి, మరియు వాక్యము మీద స్వారీ చేయకూడదు? ఈ రాత్రి మీరెందుకని కేవలం దేవుని వాగ్దానమును తీసుకొని మరియు ఆ గందరగోళము నుండి బయటకు స్వారీ చేసి, విశాలంగా ఉన్న, ఆ పెద్ద నీలి సంద్రము వంటిదానిలోకి వెళ్ళకూడదు? దానితో తన్నుకులాడకండి. దాని గురించి చింతించకండి. కేవలం దానిని నమ్మండి, దానిని స్వీకరించండి అది కదల్చబడలేని రాజ్యమైయున్నది. దాని మీద స్వారీ చేయండి.

242 ఈ రాత్రి మీరు అనారోగ్యంతో ఉన్నట్లైతే, దేవుని వాగ్దానమును తీసుకోండి, "నీ వ్యాధులన్నిటినీ స్వస్థపరచు ప్రభువును నేనే."

243 “బ్రెన్హామ్ సహోదరుడా, నేను ఎలా బాగవ్వబోతున్నాను? నాకు గుండె సమస్య ఉందని, నాకు క్యాన్సర్ ఉందని, నాకు ఇది ఉందని, అది ఉందని వైద్యుడు చెప్పాడు,” అది ఏదైతే అది, “నేను చెవిటివాడను, మూగవాడను, నేను గ్రుడ్డివాడను,” ఏదైనా కావచ్చును. అది ఏమి వ్యత్యాసమును కలుగజేస్తుంది? కేవలం దేవుని వాగ్దానమును స్వీకరించి దాని మీద స్వారీ చేయండి.

244 మనం ఒక పెద్ద కర్రను తీసుకుని, దానిని ఇక్కడ పాతి, దాని పైభాగంలో ఇలా రాద్దాము, “ఈ రాత్రి విశ్వాస సహితమైన ప్రార్థన ప్రార్థించబడినది; నేను దాని మీద స్వారీ చేయబోతున్నాను. ‘విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును, మరియు దేవుడు అతడిని లేపును. అతడు పాపము చేసినవాడైతే, అతడు క్షమించబడును,’ అని బైబిలు చెప్పినది. నేను దాని మీద స్వారీ చేస్తున్నాను. నేను దానిని నమ్ముతున్నాను.”

245 నీవు తప్పు చేసియుంటే, ఈ రాత్రి నీవు మార్గము తప్పియుంటే, “తన పాపములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు. కానీ తన పాపములను ఒప్పుకొనువాడు కనికరము పొందును.” మరి దానిని ఎందుకని ఒప్పుకోకూడదు?

“సరే, సహోదరుడా బ్రెన్హామ్, నేను ఏమి చేయాలి?”

246 దానిని ఒప్పుకో, పిదప దాని మీద స్వారీ చేయ్. దేవుడు ఆలాగున చెప్పాడు. అది వెంటనే నీ పాపము నుండి నిన్ను దూరం చేస్తుంది.

247 ఈ రాత్రి ఇక్కడున్నవారిలో, మీ అంతరాత్మయొక్క రక్షణ కొరకు దేవునియందు మీ నిజమైన నమ్మకమును ఎన్నడూ ఉంచని ఒక వ్యక్తి ఎవరైనా ఇక్కడ ఉన్నారా, మరియు మనము ముగిస్తుండగా మీరు ప్రార్థనలో జ్ఞాపకము చేసుకోబడాలని కోరుతున్నారా? మీరు కేవలం మీ చెయ్యి పైకెత్తి, ఇట్లు చెప్తారా, “సహోదరుడా బ్రెన్హామ్, నా కొరకు ప్రార్థించుము. నా చింతలన్నిటినీ ఆయన మీద వేయాలని కోరుతున్నాను.” దేవుడు నిన్ను దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. “నేను వేయగోరుతున్నాను...” అమ్మా, దేవుడు నిన్ను దీవించును గాక. “నేను నా చింతలన్నిటినీ ఆయన మీద వేయగోరుతున్నాను.” సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. ఆ వెనుక, అయ్యా దేవుడు నిన్ను దీవించును గాక. యవ్వన స్త్రీ, దేవుడు నిన్ను దీవించును గాక. మంచిది. అది సరియైయున్నది. దేవుడు నిన్ను దీవించును గాక. “నేను నా చింతలన్నిటినీ ఆయన మీద వేసి మరియు ఇప్పుడు కేవలం ఆయనయొక్క వాగ్దానము మీద స్వారీ చేయగోరుతున్నాను. ‘నా యొద్దకు వచ్చువానిని, నేనెంతమాత్రము త్రోసివేయను,’ అని ఆయన వాగ్దానం చేశాడని నేను నమ్ముతున్నాను.”

248 “నేను ఎలా అనుభూతి చెందుతున్నానన్నది కాదు, ‘సహోదరుడా బ్రెన్హామ్, నిన్న రాత్రి నా కోసం ప్రార్థన చేయబడినది; కానీ నాకు ఏమాత్రం మెరుగ్గా అనిపించడం లేదు.’” దానితో ఎటువంటి సంబంధము లేదు. నేను నా అనుభూతుల మీద స్వారీ చేయడంలేదు. నేను ఆయనయొక్క వాక్యము మీద స్వారీ చేస్తున్నాను. అది ఆయనయొక్క వాగ్దానమైయున్నది.

249 “సహోదరుడా బ్రెన్హామ్, నేను నాలుగు లేదా ఐదు సార్లు, బలిపీఠమునొద్దకు వెళ్ళాను, పరిశుద్ధాత్మను పొందుకోడానికి ప్రయత్నించాను. నేను దానిని ఎన్నడూ పొందుకోలేదు.”

250 అది అసలు విషయమే కాదు. సరిగ్గా ఆ మొద్దుపైనే ఉండండి, అది మిమ్మల్ని నేరుగా ఆ క్యాంపు నొద్దకు తీసుకొనివస్తుంది, జేష్ఠుల క్యాంపులోకి, పరిశుద్ధుల క్యాంపులోకి తీసుకువస్తుంది. మీరు అక్కడికి చేరుకుంటారు. కేవలం మీ మొద్దుపైనే ఉండండి, మరియు మీకు సాధ్యమైనంత గట్టిగా, దేవుని స్తుతులను కేకలు వేయండి. దానిని చేసే విధానము అదేయైయున్నది.

251 మనం మన తలలు వంచియుండగా, మీరు నిజంగా దాని మీద స్వారీ చేయగోరుతున్నారా? అలాగైతే, మీ హృదయమును కదిలిస్తున్న ఆ చిన్న విషయాన్ని బట్టి, మీరు ఇక్కడికి వచ్చి మరియు బలిపీఠము ఎదుట నిలబడగోరుతున్నారా మరియు మీ మీద చేతులుంచి ప్రార్థించడానికి మాకు అనుమతిస్తారా? మీరు వచ్చినట్లైతే మేము సంతోషిస్తాము.

252 ఈ రాత్రి మీ హృదయమును ఆవరించి, మరియు, "నీకు తెలుసా, నీవు తప్పెయున్నావు. ఇప్పుడు నీ చేతిని పైకెత్తు" అని చెప్పే ఆ చిన్న విషయమును మనము తీసుకుందాము. మంచిది.

253 మీరు ఆ మొద్దు మీద అడుగు పెట్టారు, ఆయనయొక్క వాగ్దానమనే ఆ మొద్దు మీద; ఆ చెట్టు మీద, నరకబడిన ఆ సిలువ మీద అడుగు పెట్టారు. ఇప్పుడు మీ చేతులతో ఈ సిలువను హత్తుకోండి. నేరుగా ఇక్కడికి వచ్చి మరియు ఇట్లు చెప్పండి, "ఇప్పుడు నేను దాని మీద స్వారీ చేయబోతున్నాను. సరిగ్గా ఇప్పుడే నేను దానిని నమ్మబోతున్నాను. నేను దానిని అంగీకరించబోతున్నాను. నేను దానిని నమ్ముతున్నాను. నేను ఎన్నడూ మారను. ఆ మాట ధృవీకరించబడేంతవరకు, నేను సరిగ్గా ఆ వాక్యముతోనే నిలిచియుండబోతున్నాను. మరియు పిదప అది ధృవీకరించబడిన తర్వాత, నేను వెంటనే ఇంకొకదానిని అందుకొని దాని మీదకు ఎక్కి, మరియు దాని మీద స్వారీ చేయడం మొదలుపెడతాను." చూశారా?

254 మరియు వాక్యము వెంబడి వాక్యము, అడుగు వెంబడి అడుగు, దేవుడు మీకు వాగ్దానము చేసిన ప్రతిదానిని మీరు స్వాధీనం చేసుకుంటారు. ఏలయనగా దాని మీద స్వారీ చేసేవానికి, "సమస్తము సాధ్యమే." ఆయనయొక్క వాగ్దానము మీద స్వారీ చేయండి, ఎందుకంటే అది మిమ్మల్ని నిశ్చయంగా శిబిరమునకు తీసుకువస్తుంది. అది మిమ్మల్ని దేవుని సన్నిధికి తీసుకువస్తుంది.

255 మనము మన తలలు వంచియుండగా ఇప్పుడు మీరు వస్తారా? మరియు ఒక్క క్షణం ప్రార్థన కొరకు, బలిపీఠమునొద్ద నిలబడగోరేవారు ఎవరైనా ఉంటే రమ్మని అడుగుతున్నాము.

256 "ప్రభువా, నేను దాని మీద స్వారీ చేస్తున్నాను. ప్రభువా, నేను నమ్ముతున్నాను. నా సందేహములన్నీ ఆ ఊటలో పాతిపెట్టబడినవి. ప్రభువా, నేను వస్తున్నాను. నేను దానిని నమ్ముతున్నాను. ఈ రాత్రి నేను నేరుగా వాక్యము మీద అడుగు పెడుతున్నాను, మరియు నా హృదయమంతటితో నేను దానిని నమ్మబోతున్నాను. నేను నిన్ను నీ వాక్యము వద్ద తీసుకుంటున్నాను."

257 తాను నిజంగానే నిర్ణయం తీసుకుందని దేవునికి సాక్ష్యమివ్వడానికి; ఒక ప్రశస్తమైన స్త్రీ ఇక్కడ బలిపీఠము దగ్గర నిలబడియున్నది. మీ తలలు వంచి, మీ చేతులను పైకెత్తి, మరియు ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోబడాలని కోరినవారు, మీరు రారా? మీరు కేవలం ఇక్కడికి నడిచి వస్తారా? దేవుడు నిన్ను దీవించును గాక.

కేవలం పైకి రండి. అంతే. నేరుగా పైకి వచ్చి మరియు ఇక్కడ నిలబడండి. ఇట్లు చెప్పండి, "నేను దాని మీద స్వారీ చేయబోతున్నాను. దేవా, నీవు వాగ్దానం చేశావు, ఏదో నా హృదయాన్ని తట్టింది, కాబట్టి దాని మీద స్వారీ చేయడానికి సరిగ్గా ఇప్పుడే నేను వస్తున్నాను. మరియు అది నన్ను నేరుగా శిబిరానికి చేర్చేంతవరకు నేను సరిగ్గా దాని మీదే ఉండబోతున్నాను. నేను నేరుగా సర్వోన్నతుని పరిశుద్ధుల శిబిరమునకు వస్తున్నాను." దేవుడు నిన్ను దీవించును గాక. అది మంచిది. సరిగ్గా ఇప్పుడు వచ్చేయండి, దాని మీద స్వారీ చేయగోరుతున్న మీకు చెప్తున్నాను. సరిగ్గా మీరు ఉన్నట్టుగానే రండి, "ఎటువంటి మనవి లేకుండా, సరిగ్గా నేను ఉన్నట్లుగానే వస్తున్నాను."

258 గుర్తుంచుకోండి. మీరు ఇట్లంటారు, "అది ఒక వృక్షమా?" అవును. ఒకసారి, ఒక వృక్షము నరికివేయబడినది, మరియు కల్వరి మీద అది మరలా స్థాపించబడినది. వాక్యమైయున్న దేవుని వాగ్దానములు, ఆ వృక్షముపై వ్రేలాడుతుండగా, ఈ రాత్రి కేవలం ఆ వృక్షము మీదకు ఎక్కండి.

259 నేను దాని మీద స్వారీ చేస్తున్నాను. నా హృదయమంతటితో, నేను దానిని నమ్మబోతున్నాను. ఇక్కడికి వచ్చి నా సహోదరులతో కరచాలనం చేయాలని నేను కోరుతున్నాను.

260 మీరు ధైర్యముగా నిర్ణయం తీసుకున్నందుకు, దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించును గాక. మనం ప్రార్థిస్తుండగా, మీరు ఒక క్షణం, ఇక్కడే నిలబడాలని నేను కోరుతున్నాను. నా సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. నా ప్రశస్తమైన సహోదరి, దేవుడు నిన్ను దీవించును గాక. ప్రభువైన యేసు...? ... నా సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. సహోదరీ, దేవుడు నిన్ను దీవించును గాక. "నన్ను నడిపించుము." నదిని దాటించి మిమ్మల్ని అద్దరికి చేర్చును గాక.

261 గుర్తుంచుకోండి, క్రీస్తుయొక్క సేవకుడిగా, వాక్యాన్ని ప్రకటించడానికి నేను బాధ్యుడనైయున్నాను. నా సాక్ష్యమునకు నేను బాధ్యుడను. మరియు ఈ రాత్రి నేను ఇక్కడ నిలబడి...

262 మరియు యాభై-ఐదు సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తిగా, లేదా యాభై-మూడు సంవత్సరాల వయస్సు, ఏప్రిల్‌లో యాభై-నాలుగు వస్తాయి, మరి నేను ఇక్కడ నిలబడి మరియు, ఈ చివరి దర్శనము ప్రకారంగా కూడా, బహుశా ఇవి భూమి మీద నా చివరి కొన్ని రోజులైయుండవచ్చని ఎరిగియున్నాను. నేను—నేను కొన్ని రోజుల్లో మిమ్మల్ని విడిచి వెళ్ళిపోవచ్చును. దాని అర్థమేమిటో నాకు తెలియదు. కేవలం ఆ టేపును విని మీ స్వంత అభిప్రాయానికి రండి. దాని అర్థమేమిటో నాకు తెలియదు. నేను ఇక్కడ నిలబడి, మరియు బహుశా నేను ప్రకటించే నా చివరి వర్తమానములు సరిగ్గా ఇక్కడ ఫీనిక్సులో ప్రసంగిస్తున్న ఈ వర్తమానాలే కావచ్చని, దాదాపుగా నమ్ముతున్న స్థితిలో ఉండి, మరియు ఆవలిన నా గమ్యము ఎదురుచూస్తున్నదని, మరియు నా మాటలను బట్టి నేను తీర్పు తీర్చబడతానని ఎరిగియుండి, నేను తప్పైనది ఏదైనా చెప్తానా?

263 నా సహోదరులారా, నా సహోదరీలారా, మీకు దీనిని చెప్పనివ్వండి. మీరు కూడికలకు వచ్చారు. వివేచన మరియు ఆ సంగతులు ఏమిటో, మీకు తెలుసు.

ప్రభువు నామములో నేను మీకు చెప్పినది ఏదైనా, ఎప్పుడైనా నెరవేరకుండా పోయినదా? నేను ఎవరినైనా అడుగుతాను. లేదు, అయ్యా. ప్రపంచవ్యాప్తంగా, మరియు వేల కొలది దర్శనములలో, ఒక్కటి కూడా నెరవేరకుండా పోలేదు. మరియు ఈ రాత్రి నేను మీకు సత్యమునే చెప్తున్నాను, యేసుక్రీస్తు యొక్క రక్తం ప్రతీ మచ్చను తుడిచివేయడానికి సంపూర్ణంగా సరిపోతుంది, మరియు అది తప్పక తుడిచివేస్తుంది.

రక్తముతో నింపబడిన ఒక ఊట ఉన్నది, (మరియు ఇప్పుడు
మీరు దాని వద్దనే నిలబడియున్నారు.)
అది ఇమ్మానుయేలు రక్తనాళముల నుండి తీయబడింది,
(భూమి మీద మిగిలియున్న ఒకే ఒక్క నిశ్చయమైన సంగతి
అదేయైయున్నది.)
ఆ ప్రవాహములో పాపులు మునిగినప్పుడు,
తమ అపరాధపు మచ్చలన్నిటినీ పోగొట్టుకుంటారు.

264 ఇప్పుడు నేను ఈ సేవకులను, మరియు సహోదరులను అడుగబోతున్నాను, మీరు ఈ ప్రజల మధ్యకు వచ్చినట్లైతే బాగుంటుంది. ఎవరైనా---ఈ ప్రజలతో కలిసి ప్రార్థించడానికి రమ్మని, మీరు సేవకులను పిలిచే విధానం ఇదేనా? అలాగైతే, ఇక్కడున్న సేవకులందరూ, ఆత్మలు రక్షింపబడటం చూడటానికి, ఆసక్తి కలిగినవారు, ఇక్కడికి వచ్చి ఒక ప్రార్థనా సమూహముగా నిలబడండి, ఈ చోట మనల్ని మనము ఏకముగా కట్టుకోని, మిగతా అన్నిటినుండి దూరమై, మనల్ని మనము వేరుచేసుకోగలము. వీరు, ఈ రాత్రి, యేసుక్రీస్తు యొక్క రక్తము ద్వారా తమ గమ్యాన్ని ముద్రించుకుంటున్న స్త్రీ పురుషులైయున్నారు, ఆయన వాక్యాన్ని ఉన్నదున్నట్లుగా నమ్ముతూ, ఆయనయొక్క వాక్యం మీద, నేరుగా ఆయన సన్నిధిలోకి స్వాలీ చేస్తూ, "ప్రభువా, ఇదిగో నేను ఇక్కడున్నాను. నేను సమర్పించడానికి స్వయంగా నేనే తప్ప నా దగ్గర మరేమీ లేదు, మరియు నన్ను తీసుకొనుము," అని చెప్తున్నారు. మీరు కోరినట్లైతే, మీరు వచ్చి వారితో పాటు నిలబడతారా? రావాలనుకునే ఎవరైనా, వచ్చి నిలబడండి. నా సహోదరులారా, దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించును గాక. అది ఎంతో మంచిది. ధైర్యము గలవారిని, ఆత్మల కొరకు ఆసక్తి గలవారిని చూడటం నాకు ఇష్టం. నా సహోదరులారా, అది ఎంతో మంచిదని, నేను అనుకుంటున్నాను. వచ్చి చుట్టూ నిలబడండి. మంచిది. చుట్టూ నిలబడండి. ఇప్పుడు మనం కేవలం---

265 ఇప్పుడు పియానో వాయించే వ్యక్తి, ఆమె గనుక సంగీత స్థలమునకు వచ్చినట్లైతే మనము ఈ గీతమును పాడుదాము, ఇప్పుడు మాధుర్యముగా, చక్కగా, భక్తిపూర్వకముగా పాడుదాము.

266 మనము ఏదో ఒక పురాణ సంబంధమైనదాని వద్దకు రావడంలేదు. మనం కేవలం ఏదో ఒక——ఒక——ఒక కల్పిత-కథ వద్దకు రావడంలేదు. కానీ మనము దేవుని సన్నిధిలోకి వస్తున్నాము, "ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడెదరో, అక్కడ వారి మధ్య నేను ఉన్నాను," అని వాగ్దానం చేసినట్టి, సర్వశక్తిమంతుడైన యెహోవా సన్నిధిలోకి వస్తున్నామ. మీరు మీ స్నేహితునితో మాట్లాడేట్లే ఆయనతో మాట్లాడండి, "ప్రభువా, నన్ను క్షమించు. నేను పాపం చేశాను," అని చెప్పండి. మరియు మనము పాడబోతున్నాము.

రక్తముతో నింపబడిన ఒక ఊట ఉన్నది,
అది ఇమ్మానుయేలు రక్తనాళముల నుండి తీయబడినది,
ఆ ప్రవాహములో పాపులు మునిగినప్పుడు,
తమ అపరాధపు మచ్చలన్నిటినీ పోగొట్టుకుంటారు,

మరణమవుతున్న ఆ దొంగ తన దినములో
ఆ ఊటను చూడటానికి సంతోషించాడు;
అతడు ఎంత పాపాత్ముడో, నేను అంతే పాపాత్ముడనైనా,
అక్కడే నా పాపములన్నిటిని కడుగుకుంటాను.

నీ గాయముల నుండి ప్రవహిస్తున్న ఆ రక్తధారను
విశ్వాసము ద్వారా నేను చూసినప్పటినుండి,
విమోచనా ప్రేమయే నా గానమైనది,
మరియు నేను మరణించేవరకు అదే నా
గానమైయుంటుంది.

267 ఇప్పుడు ఎంతో అల్పులుగా ఉండండి. మీరు అసలు ఏమీ కాదు. మనలో ఎవ్వరూ ఏమీ కాదు. మరియు ఇప్పుడు యథార్థంగా, మీ హృదయమంతటితో సమీపించండి, భవనమంతటా, ప్రతీ చోటా, అందరూ మీ హృదయాలను మరియు మీ శిరస్సులను వంచండి.

268 మా పరలోకపు తండ్రీ, నీ మాటలు ఎంతో సత్యమైనవని నాకు తెలుసు. అవి విఫలమవ్వలేవు. అవి దేవుని వాక్యమైయున్నవి. అవియే దేవుడైయున్నాడు. మరియు "నా యొద్దకు వచ్చువారిని, నేనెంతమాత్రమును బయటకు త్రోసివేయను," అని నీవు చెప్పావు. మరి ఈ పురుషులు మరియు స్త్రీలు, ఆత్మచేత ఒప్పించబడటం ద్వారా, వారు సరి కాదని ఎరిగినవారై, ఈ రాత్రి, వారు నేరుగా ఇక్కడికి వచ్చారు, ప్రభువా, వారు తప్పెయున్నారని ఒప్పుకోడానికి వారు వచ్చారు, ఊటయొద్దకు రమ్మని వారిని బలవంతపెట్టిన ఏదో అంతరంగ కదలిక ద్వారా ప్రేరేపించబడ్డారని ఎరిగియుండి వారు వచ్చారు. మరియు ఇదిగో, శిరస్సులను మరియు హృదయాలను వంచి, దేవునిచేత వాగ్దానము చేయబడినట్టి, ఉచితముగా పారుతున్న, ఆ జీవజలములను త్రాగడానికి, వారు ఇక్కడ నిలబడియున్నారు. తండ్రీ, వారిని నీ రాజ్యములోనికి, స్వీకరించుము. వారు నీవారైయున్నారు.

269 "మొదట నా తండ్రి ఆకర్షిస్తేనే గానీ, ఎవడును నా యొద్దకు రాలేడు. మరియు తండ్రి నాకు అనుగ్రహించినవారందరూ నా యొద్దకు వస్తారు," అని నీవు చెప్పావు. మరియు దేవుడు ఒక ప్రేమ కానుకగా, వీరిని క్రీస్తుకు ఇచ్చాడని అది చూపిస్తున్నది. మరియు ప్రభువా, ఇదిగో వారిక్కడ నిలబడియున్నారు. "ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహరింపలేడు." మరియు దేవా, వారు ఇక్కడ నిలబడియుండగా, ఈ రాత్రి నీవు వారిని భద్రపరుస్తావని, నేను ప్రార్థిస్తున్నాను, మరియు వారు ఇక్కడ బలిపీఠము వద్ద ఉండగా వారికి పరిశుద్ధాత్మ బాప్తిస్మమును అనుగ్రహించుము.

270 క్రీస్తుయొక్క గొప్ప శక్తి ఇప్పుడు వారి జీవితములను ఎంతగానో నింపివేయును గాక! వారు తమ ఒప్పుకోలును చేశారు. వారు ముందుకు వచ్చారు. "మనుష్యుల ఎదుట నన్ను ఒప్పుకొనువాడెవడో, నా తండ్రి ఎదుటను

మరియు పరిశుద్ధమైన దూతల ఎదుటను నేను వానిని ఒప్పుకొందును," అని నీవు చెప్పావు. ఆ కార్యము జరిగించబడినదని మేము ఎరిగియున్నాము.

271 ఇప్పుడు, ప్రభువా, పరిశుద్ధాత్మ అనే వాగ్దాన రాజ్యములోకి, వారిని ముద్రించుము. ప్రభువా, దానిని అనుగ్రహించుము. వారి మీద నీ ఆత్మను కుమ్మరించుము, మరియు సజీవ దేవుని ఆత్మతో వారిని నింపుము, తద్వారా వారు, వారి జీవిత దినములన్నిట దేవుని రాజ్యమునకు సజీవ సాక్షులుగా ఉండుటకైయున్నది.

272 ఇప్పుడు జనసమూహమంతా లేచి నిలబడండి. ఇప్పుడు అందరూ ప్రార్థనలో ఉండండి. మనము వీరి కొరకు ప్రార్థించబోతున్నాము---

273 ఇప్పుడు, మీ హృదయముపై పాపము ఉన్నదని భావిస్తూ, ఈ రాత్రి ఇక్కడ పైకి వచ్చిన మీలో ప్రతీ ఒక్కరు, ఇప్పుడు మీరు దానిని నమ్మడం తప్ప మీరు చేయగలిగేది ఏదీ లేదు. పరిశుద్ధ---మీరు దీనిని విశ్వాసము ద్వారా స్వీకరిస్తారు. మీరు స్వీకరించేది, విశ్వాసము ద్వారాయైయున్నది. యేసు ఇట్లు చెప్పాడు, "మొదట తండ్రి వానిని ఆకర్షిస్తేనే గానీ ఎవడును నా యొద్దకు రాలేడు. మరియు నా యొద్దకు వచ్చువారిని," ఆయన వారిని స్వీకరిస్తాడు. ఆయన మరిదేనిని చేయలేడు, ఎందుకంటే ఆయన దానిని వాగ్దానము చేశాడు. చూశారా? ఇప్పుడు ఒక భావోద్రేకము మీద ఆధారపడకండి. ఆయనయొక్క వాక్యము మీదనే ఆధారపడండి. చూశారా? వాక్యము ఆలాగున చెప్పినది.

274 "నా మాటలు విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచు ప్రతివాడు, నిత్యజీవమును కలిగియున్నాడు," ప్రస్తుతకాలము, "మరియు తీర్పులోనికి రాక, మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు." పరిశుద్ధాత్మ అంటే శక్తితో నింపబడి మరియు సేవ కొరకు శక్తిని పొందుకునే అనుభవమైయున్నది. కానీ ఒప్పుకోలు మరియు క్రీస్తును స్వీకరించడము అంటే విశ్వాసము కలిగియుండి మరియు మీ ఒప్పుకోలును చేయడమైయున్నది, మరియు దేవుడు మీ పాపముల విషయమై మిమ్మల్ని క్షమించాడని స్వతంత్రముగా ఉండటమైయున్నది.

275 మరియు ఆయన వాక్యము ఆధారంగా, "మొదట నా తండ్రి వానిని ఆకర్షిస్తేనే గానీ ఎవడును నా యొద్దకు రాలేడు," అని ఆయన చెప్పాడు. చూశారా? ఇప్పుడు, మొదటిగా, దేవుడే మిమ్మల్ని ఆకర్షించాడు. "మరియు నా యొద్దకు వచ్చువారిని, నేను ఎంతమాత్రమును బయటకు త్రోసివేయను." చూశారా? చూశారా? మీరు——మీరు దానిని స్వీకరించారు. ఒకటే విషయము ఏమిటంటే, మీరు---

276 ఆయన——ఆయన మీ కొరకు మరణించాడు. పంతొమ్మిది వందల సంవత్సరాల క్రితమే మీ పాపములు క్షమించబడ్డాయి. మీరు ఇప్పుడు కేవలం ఆయన మీ కొరకు చేసినదానిని స్వీకరించడానికి మాత్రమే వస్తున్నారు. చూశారా? మరియు ఆయన మీ పాపముల కొరకు మరణించాడని మీరు నమ్ముతున్నారా? మీరు ఆయనను మీ ప్రాయశ్చిత్తముగా స్వీకరిస్తారా? మరో మాటలో చెప్పాలంటే, ఆయన మీ పాపములను తీసుకొనియుండగా, మీరు ఆయనను స్వీకరిస్తారు.

277 మీ పాపములను తీసుకున్నందుకు మీరు సంతోషించి ఆయనకు కృతజ్ఞతలు చెల్లిస్తారా? ఆయన దానిని చేశాడని మీరు నమ్ముతున్నారా? అలాగైతే మీ

చెయ్యిని పైకెత్తి, ఇట్లు చెప్పండి, "ఆయన నా పాపమును తీసుకున్నాడని నేను నమ్ముతున్నాను" ఆమేన్, "ఆయన నా పాపమును తీసుకున్నాడు." మంచిది.

278 ఇప్పుడు, ఇప్పుడు మీరు పరిశుద్ధాత్మ బాప్తిస్మము కొరకు సిద్ధంగా ఉన్నావారైయున్నారు.

279 మీరు క్రైస్తవ బాప్తిస్మమును పొందకపోతే, ఇక్కడున్న వీరిలో ఒకరు, మీరు క్రైస్తవ బాప్తిస్మము పొందేలా చూసుకుంటారు.

280 అయితే ఇప్పుడు, "పేతురు ఇంకనూ ఈ మాటలు పలుకుచుండగా," అది వారు బాప్తిస్మము తీసుకోడానికి ముందైయున్నది, "పేతురు ఈ మాటలు పలుకుచుండగా, వారి మీద పరిశుద్ధాత్మ కుమ్మరించబడెను." ఎందుకు? వారంతా ఎదురుచూపుతో ఉన్నారు. ఇప్పుడు మీరు ఎదురుచూపుతో ఉన్నారు. దేవుని రాజ్యములోనికి మిమ్మల్ని ముద్రించేది ఏదో, మీకు వాస్తవమైనదిగా ఉండేది ఏదో ఇప్పుడు మీకు కావలసియున్నది. మీరు-...మీరు, మీలో ప్రతి ఒక్కరూ పరిశుద్ధాత్మను పొందుకోవాలని కోరుకోవడంలేదా? మీరు అది కావాలని కోరడంలేదా? ఖచ్చితంగా, మీరు కోరుతున్నారు. అది మిమ్మల్ని నిలబెట్టే శక్తియైయున్నది. చూశారా?

వారు మేడ గదిలో కూడుకున్నారు,
ఆయన నామములో ప్రార్థిస్తూ ఉన్నారు, ఆ...
పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందారు,
మరియు సేవ కొరకు శక్తి వచ్చినది.

281 చూశారా? ఓ, ఇప్పుడు మీకు కావలసినది అదేయైయున్నది. మరియు సరిగ్గా ఇప్పుడే, మీరు దానిని పొందుకోవచ్చును. అది మీ కొరకేయైయున్నది, సరిగ్గా ఇప్పుడే పొందుకోవచ్చును.

282 ఇప్పుడు, సహోదరులారా, ముందుకు రండి. ఇప్పుడు మనము, ప్రతి ఒక్కరము వచ్చి, ఈ సహోదరుల మీద మన చేతులను ఉంచి, మరియు వారు పరిశుద్ధాత్మను పొందుకోవాలని ప్రార్థించుదాము. సహోదరులారా, నేరుగా ముందుకు రండి. నేరుగా ముందుకు రండి."

283 ఇప్పుడు, సంఘ సమూహమంతా, మీ చేతులను పైకెత్తండి, ఇప్పుడు ప్రతియొక్కరు పైకెత్తండి! ముందుకు రండి.

284 మా పరలోకపు తండ్రీ, ప్రభువైన యేసుక్రీస్తు నామములో, ఇక్కడున్న ప్రతీ హృదయమును పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో నింపుము.

285 పరిశుద్ధాత్మను పొందుకోండి. పరిశుద్ధాత్మను పొందుకోండి, ఇక్కడ నిలబడి, దేవుని సన్నిధి మరియు శక్తి తమ జీవితాలను పూర్తిగా నింపివేయాలని ఎదురుచూస్తున్న ఈ ప్రజలందరూ పొందుకోండి.

63-0114 బూర ఒక స్పష్టముకాని ధ్వనిని ఇచ్చుట
క్రిస్టియన్ అసెంబ్లీ
ఫీనిక్స్, ఆరిజోనా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org